Vol. I
No. 5

14th February, 1979.
(Wednesday)
25 Magh, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions ... 345

Short Notice Questions and Answers ... 368

Written Answers to Questions (Starred) ... 370

Business of the House :

re : (1) Matter under Rule 329 regarding Students Agitation in Tirupathi and other places ... 371

re : (2) Matter under Rule 329 regarding raid on the House of Sri Rama Sarma, Ex-M.L.A., by the Tahsildar, Devarakonda ... 378

Papers Laid on the Table ... 382

Government Bill-

The Andhra Pradesh Excise (Amendment) Bill, 1979 ... 388

Discussion on Motion on Address by the Governor ... 389

Matter under Rule 329

re : Students Agitation in Tirupathi and other Places ... 423

Discussion on Motion on Address by the Governor ... 436

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Fifth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 14th February 1979.

The House met at Half-Past-Eight of the Clock·

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Retrenchment of Employees of Kalpalatha Super Bazar, Hyderabad

49—

*2290 L. Q.-Sri N. Narasimha Reddy (Mushirabad): —Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that the Management of the Kalpalatha Super Bazar, Hyderabad has ordered retrenchment of hundreds of employees;

(b) if so, the number of employees retrenched;

(c) the reasons for this retrenchment; and

(d) whether responsibility for loss incurred by the Super Bazar has been fixed?

సహకార శాఖమంత్రి (శ్రీ యన్. అమరనాథ రెడ్డి):—

(ఎ) (బి) (సి): 26-11-1978 నుండి కల్పలత సూపరుబజారు మూసి వేయడం వల్ల 8-2-79 నుండి ఉద్యోగులను సర్వీసు నుండి తొలిగించడం జరిగింది. తొలగింపుకు ముందు చట్టరీత్య వారికి చెల్లించవలసిన మొత్తాలు కూడా చెల్లించ బడ్డాయి.

(డి) నష్టానికి బాధ్యులైన వారిని నిర్ణయించడానికి చట్టరీత్య వారిపై తగు చర్యలు తీసుకొనడానికి యాజమాన్యం ఉపక్రమించింది

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—చర్య తీసుకోవలసిన వారి గురించి సరే, కాని మిగిలిన ఏ తప్పులు చేయని ఉద్యోగులను తదితర ఉద్యోగాలలో నియామకం చేయడం కోసం ఏమయినా ప్రయత్నము చేస్తారా ?

---

*An asterisk before the name indicates confirmation by the Members.

శ్రీ యన్ అమరనాథరెడ్డి :—ఆ ఉద్యోగులు నన్ను కలిసారు. తరువాత కేబినెట్ ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. వారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్ను ఏమయినా చేయవచ్చునా అని దానికోసం ఒక ఆఫీసరును నియమించడం జరిగింది వారికి ఆ కార్యక్రమం అప్పగించాము. ఈ విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) — ఇప్పుడు ఈ సూపర్ బజారులు ఎక్కడచూసినా నష్టాలతో నడుస్తూ మొత్తము సగ్వ్రాతా మూతపడే పరిస్థితి వచ్చింది. ఇంత నష్టము అసలు ఎందుకు వచ్చింది, ఎంత నష్టమువచ్చింది, దాని మీద విచారణ ఎప్పుడు ప్రారంభించారు, ఎప్పుడు పూర్తిచేస్తారు? ఏ రకమైన చర్య తీసుకుంటారు?

శ్రీ యన్. అమరనాథరెడ్డి .— ఇది ఒక పెద్ద గాథ.

శ్రీ యం వెంకయ్యనాయుడు (ఉదయగిరి) — ఇది పెద్ద విషాద గాథ. సూపర్ బజారు పాపర్ బజారు చేశారు.

శ్రీ యన్. అమరనాథరెడ్డి :— ఇది ఎన్నేళ్ళనుంచో ఉంది

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — ఆఖరుకు మీ చేతిమీదుగా మూత పడుతోంది.

శ్రీ యన్. అమరనాథరెడ్డి: — ఇది 1966 లో సుమారు 51 ప్రాంచీలతో ముందు స్థాపించబడింది సుమారు రూ. 80 లక్షలు కేవలం గవర్నమెంటు షేర్ కేపిటల్ దీనికి ఇవ్వడం జరిగింది 90 శాతం షేర్ కాపిటల్ గవర్నమెంటుదే దీనిపైన సుమారు రూ 90 లక్షలకు గవర్నమెంటు గ్యారంటీ ఇప్పటికీ ఉంది. టర్నోవర్ రూ. 33,16,00 000 ఇక నష్టము రూ. 1,09,00,000. సూపర్ బజారులో లిక్విడేటర్ను అప్పాయింటు చేసేంతవరకు నష్టాలు వచ్చాయని తెలియ చేస్తున్నాను. ముందు 760 మంది ఉద్యోగస్తులు ఉంటే లిక్విడేషన్ సమయానికి 279 మంది మిగిలారు అంతకు మునుపు 888 మందిని మిస్ప్రొపియేషన్, షార్టేజెస్ మొదలైనవాటి వల్ల డిస్మిస్ చేయడం జరిగింది. తరువాత 83 మంది ఉద్యోగస్తులు వారంతట వారే రాజీనామా చేసి వెళ్ళిపోయారు ఇక 279 మంది

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) —మంత్రిగారు చాలా సగర్వముగా సమాధానము చెపుతున్నారు.

శ్రీ యన్. అమరనాథరెడ్డి :— ఉన్నది ఉన్నట్లుగా చెపుతున్నాను. 279 మంది ఉద్యోగస్తులు లిక్విడేషన్ అయిన తరువాత పదవులను కోల్పోయారు. ఈ విరమణ బెనిఫిట్సు—గ్రాట్యుయిటీ, కాంపెన్సేషన్, నోటీసు పే, లీవ్ సాలరీ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టు క్రింద బోనస్తో సుమారు రూ. 6,68,180 చెల్లించి వారిని పంపించడం జరిగింది అంతే కాకుండా మరల సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్ను పెట్టే ఆలోచన ఉన్నది నాతోను, సహాచర మంత్రులతోను కలిసినప్పుడు వారికి ఇంటర్వ్యూస్ వచ్చినప్పుడు టెలిఫోన్

చేస్తున్నాము. మూకుమ్మడిగా ఏ విధమైన కార్యక్రమాలు చేస్తే ఉపయోగ పడతాయి అన్న ఆలోచన చేస్తున్నాము.

(శ్రీ యన్ నరసింహారెడ్డి (ముషీరాబాద్) — ఈ సూపర్ బజారు మామూలు బజారు నిజముగా ఈ సూపర్ బజారును ఈ గతికి తెచ్చినది ప్రభుత్వమే అని మీ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే అక్కడ యూనియన్ ఉంది సూపర్ బజారులో సంవత్సరానికి ఒక మేనేజింగు డైరెక్టరు మారి డబ్బులు కాజేస్తున్నా ఏ విధమైన చర్య ప్రభుత్వము తీసుకోలేదు ఇప్పుడు ఉద్యోగులకు ఫ్రీ ఎగ్జెంప్షన్ ఇచ్చి మున్సిపాలిటీలలోను, ఆర్. టి సి. లోను, ఎక్కడైతే జీతాళీలు ఉన్నాయో అక్కడ ఉద్యోగాలు ఇచ్చేలా చూడాలని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

(శ్రీ యన్. అమరనాథరెడ్డి — ఓవర్ ఏజ్డ్ అయిన వేకర్స్, స్వీపర్సుకు ఏ విధంగా ఎంప్లాయిమెంటు క్రియేట్ చేయాలి, వారికి ఇచ్చిన డబ్బుతో సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్సు ఎలాగ చెట్టించాలి అని చెప్పే కార్యక్రమాన్ని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది

(శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి .—ఇందులో కొంతడబ్బుమిస్ ఎప్రొప్రియేట్ అయి ఉంటుంది. మిస్ యూజు అయిఉంటుంది. అటువంటి మొత్తం ఎంత వారిమీద తీసుకోబోతున్న చర్యఏమిటి? సూపర్ బజార్ అనేది డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ గవర్నమెంటు చేకపుచేసి తద్వారా ప్రజలకు సౌకర్యం కల్పించాలనే ప్రయత్నం ఆ ప్రయత్నంలో ప్రభుత్వం విఫలం అయినట్టేనా? దానిలో నక్సీడ్ కావడంకోసం పునరాలోచనలు ఉన్నాయా? ఉంటే ఏమిటి? ఈ మెస్ నుంచి ఎలా బైటపడతామని అనుకుంటున్నారు?

(శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి — ఇంతకుముందు ఎన్నోసార్లు సూపర్ 8.40. a.m. బజార్స్ ఎందుకు విఫలం అవుతున్నాయో, తీసుకోవలసిన చర్యలు చెప్పడం జరిగింది. ఆ సూపర్ బజార్‌లో అవసరమైన వస్తువులు కొనడం ఎక్కువధరలకు కొనడం నరసింహారెడ్డిగారు చెప్పినట్లు సంవత్సరానికి ఒక మేనేజింగు డైరక్టర్‌ను మార్చడం వెంటనే డెఫిసిట్సు, యింతకుముందు 339 మంది ఎంప్లాయీస్‌ను డిస్‌మిస్ చేశారు, వారివల్ల పార్టేజు. మిస్ ఎప్రొప్రియేషను 50 లక్షలరూపాయలు వచ్చినది. తరువాత వారికి నోటీసులు సర్వ్ చేయడం, 32 లక్షల రూపాయలకు 273 మంది పైన రిజిస్టర్ నోటీస్ సర్వ్‌చేయడమైనది. సర్‌చార్జు 77 మందిపైన, 8 లక్షల రూపాయలకు ఆర్బిట్రేషన్ కేసులు చేయడం అయింది. క్రిమినల్ కేసెస్ లాన్‌చ్‌డ్ విత్ పోలీస్. రెండున్నర లక్షల రూపాయలకు 47 మంది పైన క్రిమినల్ కేసెస్ పెండింగ్ ఇన్ కోర్టస్ సివిల్ సూట్సు ఫైలుచేయడం యివంతా కార్యక్రమాలు ఉన్నాయి, నిన్నకూడ క్రొత్తగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారిమీద అవసరంవుంటే స్పెషల్ స్టాఫ్‌ను పెట్టి ఎవరైతే నిజంగా బాధ్యతలో వారి మీద చట్టం ప్రకారం చర్యతీసుకోడానికి ప్రభుత్వం కార్యక్రమంచేస్తుంది.

(శ్రీ పూలసుబ్బయ్య (మార్కాపూర్) .—ప్రజాద్రవ్య దుర్వినియోగానికి ప్రభుత్వ అసమర్థతకు చక్కటి నిదర్శనం. వందలమంది రిక్రూటు అయ్యారు.

ట్లరూపాయలు మిస్ఎప్రోప్రియేట్ కాబడిరది అసలు ఆడిట్ చెక్ చేయలేదా ? వస్తే ఏ ఏ సంవత్సరాలలో ఆడిట్ చెక్ చేశారు ? ఏ ఏ ఆఫీసర్స్పైన ఎలాంటి చర్య తీసుకుంటూ వచ్చింది ? దాని ఫలితంగా ఏమిజరిగిందో చెపుతారా ?

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి.-ఆడిట్ చెక్గురించి వేరే ప్రశ్నవున్నది అది వస్తుంది.

Mr. Speaker:—We club both the questions.

Closing of Kalpalatha Super Bazar, Hyderabad

50—

*5369 Q -Sri Kasu Venkata Krishna Reddy (Narsaraopet):-Will the Minister for Co-operation be pleased to state;

(a) whether it is a fact that the Kalpalatha Super Bazar at Hyderabad has been closed; and

(b) if so, the reasons therefor?

(శ్రీ యన్. అమరనాథ రెడ్డి:—

(ఎ) అవునండీ.

(బి) 1964, అంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 52వ విభాగం క్రింద కల్పలత సూపరు బజారు కార్యకలాపాలు గురించి తనిఖ చేశారు. దానికి మెదటి నుండి భారీ నష్టం వాటిల్లినట్లు తెలిసింది ఇంకా నిధులు పెట్టుబడిపెట్టినప్పటికీ, దానిని మెరుగుపరచడం సాధ్యపడదని నిర్ణయించబడింది. కాబట్టి, దానిని మూసివేయటానికి నిర్ణయం తైకొనబడిది.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఇప్పుడు వారికి నష్టాలు వచ్చినాయి. ఇక తీసుకోడానికి వీలు లేదని చెప్పారు. నష్టాలు వచ్చినప్పుడు తనిఖ చేసినప్పుడల్లా ఏ ఏ ఆఫీసర్స్ బాధ్యులుగా భావించారు. వారిపైన తీసుకొన్నచర్య ఏమిటి? నష్టాలు రాకుండా ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి ? అది చెప్పాలి. మేము విఫలం అయినామని చెపితే అది వేరు.

(శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :—ప్రభుత్వం విఫలం కాలేదు. ఒక కోటి 9 లక్షల రూపాయలు నష్టం వచ్చిన తరువాత దానిని రివైటలైజ్ చేయడం చాల కష్ట సాధ్యమైన పని. ప్రభుత్వం బ్యాంక్స్ గ్యారంటీ వున్నది. ఇంతకుమునుపు ఎంక్వయిరీలు చేయడం జరిగింది. ఆ ఎంక్వయిరీలో కూడా రీవైటలైజ్ చేయడం జరిగింది. ఆ ఎంక్వయిరీలో కూడ రీవైటలైజు చేయడానికి ఎంతో మొత్తం అవసరం అని చెప్పిన తరువాత వారిమీద ఎప్పుడో యాక్షన్ తీసుకున్నారు. ఏమి యాక్షన్ తీసుకున్నారు అనేది మూడవ ప్రశ్నలో డిక్లెయిల్స్ వున్నవి. ఆడిట్ చెక్స్ విషయం యింకో ప్రశ్న వున్నది.

(శ్రీ పూల సుబ్బయ్య :—నేను అడిగినది నష్టాలు వస్తున్నాయి. ఆడిట్ చెక్స్ చేస్తూ ఉన్నారు. చేయలేదు అంటే మేము అడిగేది లేదు. ప్రభుత్వం విఫలం అయిందని స్పష్టంగా గోచరిస్తున్నది ఆడిట్ చెక్ చేస్తే ఏ ఏ సంవత్సరాలలో

చెస్ట్ చెక్స్ చేశారు ? ఆ ఆఫీసర్స్ మీద తీసుకున్న చర్యలు ఏమిటి ? బాగా నడిపేదానికి ప్రభుత్వం యిచ్చిన యిన్స్ట్రక్షన్స్ ఏమిటి ?

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి —కల్పలత సూపర్ బజార్ ఎన్నో తూర్లు ఆడిట్ జరిగింది. ప్రతి సంవత్సరం ఆడిట్ జరిగింది గాని మూడు సంవత్సరాలు సక్రమంగా ఆడిట్ జరగలేదు. ప్రొపర్ ఎక్కౌంట్స్ మెయిన్టెయిన్ చేయని దాని వల్ల ఆడిట్ చేయలేదు.

(శ్రీ) పూల సుబ్బయ్య :—ఎప్పుడెప్పుడు చేశారు చేసినప్పుడల్లా కనపడిన తప్పిదాలు ఏమిటి ? వాటికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి ?

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి —ప్రభుత్వం ఏ చర్య తీసుకునేది తమకు బాగా తెలుసు. నా దగ్గర ఎంతో డిటెయిల్స్ ఉన్నవి If hon Member wants I will put all the details on the Table of House. ఆన్ స్పెషన్ నుంచి ఎన్ని చెక్ చేసి ఉండేది చెప్పడం అసాధ్యమైన విషయం. చెస్ట్ చెక్స్ గురించి క్వశ్చన్ వున్నది ఆ సందర్భంలో నేను డిటెయిల్సు చదువుతాను. దయచేసి వెయిట్ చేయండి అని కోరుతున్నాను.

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :—టేబుల్ మీద పెట్టడానికి మంత్రిగారు దయతో అంగీకరించారు. సంతోషం. అర్ధ గంట చర్చ చేయడానికి మాకు అవకాశం యిస్తే బాగా ఉంటుంది. టోటల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఫెయిల్ అయి ది. పర్జూనీకానికి ఆహారధాన్యాలు, ఎసెన్షియల్ కమోడిటీస్ అనుకొన్న ధరలకు ఏ రూపంలోను ఎక్కడా దొరకడం లేదు. అది ప్రధానమైన విషయం. దయచేసి చర్చకు కూడ దయతో తమరు అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :—కోఆపరేటివ్ డిపార్టుమెంటు నుంచి ఒక మేనేజింగ్ డైరక్టరు, లేక మేనేజరు సూపర్ బజార్ చూడడం కోసం జాయింట్ రిజిస్ట్రార్ రాంకులో ఉంటారు. ఈ నష్టం జరిగిన సమయంలో ఎవరెవరు డిపార్ట్ మెంట్ అఫిషియల్స్ ఉన్నారు ? నష్టం జరిగినప్పుడు దుర్వినియోగం జరిగినప్పుడు కనుక్కోకపోవడానికి కారణం ఏమిటి ? వారి మీద చర్యలు తీసుకున్నారా ? సూపర్ బజార్లో కనుక సూపర్ రేట్స్కు కొంటున్నారు. సూపర్ రేట్స్కు అమ్ముతున్నారు. అందుచేత ఆ పేరు తీసివేసి, జనతా బజార్ అనో లేక మరో పేరు పెట్టితే బాగా ఉంటుంది. రాష్ట్రంలో ఉండే 6 సూపర్ బజార్స్ నష్టం వస్తున్నాయని మంత్రిగారు ఒప్పుకున్నారు. రాష్ట్రంలో ఉండే సూపర్ బజార్స్ అత్యధికభాగం కేవలం రాజకీయ నాయకులను రిహాబిలేట్ చేయడానికి ఉపయోగపడుతున్నాయి. ఈ దృష్ట్యా వీటిని రద్దుచేయడంకోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :—ఆలోచన చేస్తున్నారు. కాబినెట్ డెసిషన్ తీసుకొని యుగంధర్ యింకా యితర మెంబర్స్తో ఒక కమిటీని వేసినది ఈ సూపర్ బజార్స్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్కు యిప్పటి పరిస్థితులలో ప్రజలకు ఏవిధంగా మార్పు చేయాలి, ఎట్లా రివైటలైజ్ చేయాలి. ఈ లాసెస్ ఎట్లా వైవ్ అఫ్ చేయాలనిఎట్లా రీ ఆర్గనైజ్ చేయాలనేదానికి ఒక కమిటి వేయడం జరిగింది.

అఫిషియల్ లైన్‌లో ఆ కార్యక్రమం చేస్తున్నారు.

శ్రీ ఎమ్ వెంకయ్యనాయుడు —ఎవరెవరు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ జాయింట్ రిజిస్ట్రార్ రాంక్‌లో ఉన్నారు?

మిస్టర్ స్పీకర్ —ఆయన దగ్గర ఉన్న సమాచారం అదే.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) —రెండు కోట్ల రూపాయలు వరకు నష్టంవచ్చిన వివరాలు మంత్రిగారు చెప్పారు సహకార శాఖామాత్యులు చెప్పవలసిన అసలు సమాచారం వారు రాలేదు. వినిమయదారులు వందలమంది వేలమంది సహకార సంఘ సభ్యులు ఉన్నారు సహకార సంఘాన్ని సక్రమంగా పని చేయించడానికి ఆ నష్టాలకు, ఆ కష్టాలను అవసరాలను చర్చించి సకాలంలో సరిదిద్దడానికి ఏమైనా ప్రయత్నాలు జరిగినాయా కేరళం మేనేజింగ్ డైరెక్టరుతో ప్రభుత్వం వారే నడుపుతూ వచ్చినారా?

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి.—ఇంతకుముందు నాన్ అఫిషియల్ కమిటి వున్నది కల్పలత జనరల్ మేనేజర్ ఉన్నారు రిజైర్డ్ ఐ జి పి ఉన్నారు. రకరకాల మనుష్యులు ఉన్నారు. దీనికి ఆల్టర్నేటివ్‌గా ప్రభుత్వం ఏమి చేయదలచుకొన్నది అనేది వారి ప్రశ్న. అయితే...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు.—ఇది సహకార సంస్థమా? లేక మేనేజింగ్ డైరక్టరు ద్వారా ప్రభుత్వం నడిపించిన వ్యాపారమా?

Sri N. Amarnatha Reddy —This is a Cooperative Institution Kalpalatha Super Bazaar. మొదటినుంచి పాలకవర్గాన్ని అఫిషియల్ సెక్టార్ లోనే వేస్తూ వచ్చారు. నాన్ అఫిషియల్స్‌కు పెద్ద ప్రామినెన్స్ మొదటినుంచి యివ్వలేదు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —మేనేజింగ్ డైరెక్టరును ఏర్పాటు చేశామనిస్టేట్‌మెన్ చేస్తున్నారు. ప్రజల సహకార సంఘం వినిమయదారులైన సహకార సంఘ సభ్యులు ఎన్నిసార్లు సమావేశం అయినారు. ఏ విధంగా వారి ప్రత్యక్షపాత్ర యిందులో వున్నది? అందరు ఎన్నుకొన్న కమిటియేనా? వారు ఈ లెక్కలు తనిఖీచేస్తూ వచ్చినారా? ఈ సహకారసంఘ సభ్యులు బాధ్యులే కదా? ఈ సహకార సంఘాన్ని నిర్వహించిన విధానం ఏది? ఎందుకు ఈ నష్టాలు వచ్చాయి?

8-50 a. m. శ్రీ ఎన్ అమరనాధరెడ్డి :—అధ్యక్షా, '78 నుండి ఎన్నోతూర్లు జనరల్ బాడీ అయింది, చెప్పడం జరిగింది. మొదట్నుంచీ జనరల్ బాడీని సరిగా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా, బోర్డు ఆఫ్ డైరెక్టర్సుగాని. చైర్మన్‌గాని ప్రభుత్వ ఆధిపత్యంక్రింద వుండే మనుష్యులను వేయడం ఒక కార్యక్రమంగా జరుగుతూ వచ్చింది. దీని తరువాత వేరే కొశ్చన్ వుంది, అది వచ్చినప్పుడు నేను డిటెయిల్స్ చెబుతాను.

(శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) —అధ్యక్షా, ఎంకలు వున్నాయని ఇల్లు తగులబెట్టుకోవడం మంచిదికాదు నష్టాలు వస్తున్నాయనే దృష్టితో మొత్తం యీ వ్యవస్థనే ఎత్తివేసి. ఉద్యోగులను నిరుద్యోగులుగా బజారులోకి నెట్టివేసే బదులు, ఇప్పటికయినా సక్రమమైన పద్ధతిలో నడపడానికి చర్యలు తీసుకుంటారా? ఇదివరకు వచ్చిన యీ నష్టంపైన అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికి, రాజకీయ దృష్టితో అధికారపక్షంవారు తమవారి పదులు కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించడం వలననే యీ దుస్థితికి దారితీసిందనే వదంతి వుంది, అది వాస్తవం కాదా?

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి —దీనిలో తమవారు, మనవారు అనేదేమీలేదు. ఎవరు తప్పుచేసివున్నా వారిపై చర్య తీసుకుంటాము ఇది ఒకతూరి లిక్విడేట్ అయిపోయింది, మొన్న ఢిల్లీలో నేను థారియా గారితో మాట్లాడాను. పెద్ద సూపర్ బజార్లుగాకుండా చిన్న చిన్న సూపర్ బజార్లు—కాలనీస్‌లో చిన్న తరహా మొత్తాలతో సూపర్ బజార్లు స్టార్టు చేయాలని ఆలోచిస్తున్నాం. ఆ పద్ధతిలో హైదరాబాదు సిటీలో 22—30 వరకు ఆ యా కాలనీస్‌లో మేనేజి మెంటు వారికే ఎంక్రెస్ట్ చేసి, పెత్తనం వారికే ఎంక్రెస్ట్ చేసి, ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేకుండా, వారే ఆ యా కాలనీస్‌లో ఏర్పాటు చేసుకునేట్లుగా ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం . . .

Conducting of Test Check in the working of Super Bazars

51—

*2278 Q — Sri N. Raghava Reddy (Nakkrekal) — Will the Minister for Co-operation be pleased to state.

(a) whether test check was conducted on the working of five Super Bazars (i,e) Hyderabad, Vijayawada Guntur, Visakhapatnam and Chittoor; and

(b) if so, the findings of the same ?

(శ్రీ ఎన్. అమరనాధ రెడ్డి :—

(అ) అవునండీ

(ఆ) (i) కల్పలత సూపర్ బజారు, హైదరాబాద్

ఈ సూపర్ బజారుకు పెద్ద మొత్తంలో అంచే సుమారు ఒక కోటి తొమ్మిది లక్షల రూపాయల నష్టం వచ్చింది. దానిని పునరుద్ధరించటానికి వీలు లేనందువల్ల దానిని మూసివేయటం జరిగింది. లిక్విడేటర్ ను కూడా నియమించటం జరిగింది వారు 1978 సంవత్సరం నవంబరు 28వ తేదీన చార్జి తీసుకొన్నారు.

(ii) విజయకృష్ణ సూపర్ బజార్, విజయవాడ

1978 సంవత్సరం నవంబరులో నిల్వల తనిఖీ జరిగింది. ఆ తనిఖీ చేసే టప్పుడు నిల్వలలో 1,71,179 రూపాయల 44 పైసలు విలువగల సరకుల లోటు

కనిపించింది. ఇదేగాకుండా, ఆడిట్ లో ఈ దిగువ విషయాలు వెల్లడయ్యాయి.

1975–76 .. 41,081 రూపాయల నికర నష్టం (అడిట్ లెక్కల పరిశీలన)

1976–77 1,28,216 రూపాయల నికర లాభం (నమూనా లెక్కల పరిశీలన)

1977–78 ... 1,26,362 రూపాయల నికర లాభం (నమూనా లెక్కల ప్రకారం)-

(iii) కల్పవల్లి సూపర్ బజారు: గుంటూరు:

1977–78 సంవత్సరం ఆడిట్ లెక్కలలో 31,771 రూపాయల 85 పైసల విలువగల నిల్వలలోటు అగుపించాయి. ఇవే కాకుండా ఆడిట్ లో ఈ దిగువ విషయాలు వెల్లడయ్యాయి.—

1975–76 ... రూ. 1,25,901 నికర నష్టం (ఆడిట్ లెక్కల ప్రకారం)

1976–77 .. రూ. 3,53,387 నికర నష్టం (ఆడిట్ లెక్కల ప్రకారం)

1977–78 .... రూ. 1,01,852 నికర నష్టం (నమూనా లెక్కల ప్రకారం)

(iv) విశాఖపట్నం సూపర్ బజార్ .

నిల్వలు తనిఖీ చేసినప్పుడు మొత్తం మీద 5,49,962 రూపాయల ఎనిమిది పైసలు లోటు కనుపించింది. అదే కాకుండా ఆడిట్ లో ఈ విషయాలు కూడా వెల్లడయ్యాయి.—

1975–76 .. రూ. 2,854 లాభం (ఆడిట్ లెక్కల ప్రకారం)

1976–77 .... రూ 2,17,685 లాభం (నమూనా లెక్కల ప్రకారం)

1977–78 .. రూ. 57,928 లాభం (నమూనా లెక్కల ప్రకారం)

1977–78 సంవత్సరం వరకు మొత్తం మీద 9,22,184 రూపాయలు నష్టం వాటిల్లింది

( ) జనతాబజార్ చిత్తూరు :—

1975–76 సంవత్సరం నుంచి ఈ సూపర్ బజారు నష్టంలో నడుస్తున్నది. ఇప్పటి వరకు దీని మొత్తం నష్టం రూ. 3,00,965 రూపాయలు.

ఈ సూపర్ బజార్ నిల్వలలో లోటు 3,00,078 రూపాయలు ఉందని తెలియజేయబడింది. అందులో 2,73,935 రూపాయల మేరకు తిరిగి రాబట్ట వలసి వుంది.

(శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడు) :— గతంలో యిటువంటి పెద్ద ఆన్సర్స్ వున్నప్పుడు వాటిని టేబుల్ పై పెట్టే సాంప్రదాయం వుండేది దీనిని టేబుల్ పైన పెట్టించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ —టేబుల్ పైన పెడతారా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :— అలాగే.

శ్రీ ఎ. వాసుదేవరావు — రాష్ట్రం మొత్తం మీద యీ సూపర్ బజార్సులో వచ్చిన మొత్తం సూపర్ లాసెస్ ఎన్ని కోట్లు వుంటాయి ? 9-00 a. m.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :— అదే కనుక్కోవడానికి ప్రయత్నిస్తున్నాం డిస్ట్రిక్టు లో ఆపరేటివ్ ఆఫీసర్సుకు, డిస్ట్రిక్టు కలెక్టర్సుకు వారందరికీ ప్రభుత్వం ఆదేశాలు పంపించడం జరిగింది తాలూకా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యీ సూపర్ బజార్లలో వచ్చిన నష్టం గురించి నా బడ్జెట్ స్పీచ్‌లో తెలియ జేస్తాను.

శ్రీ ఎ వాసుదేవ రావు — సుమారు పది కోట్లు వుంటుందా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి — అంతకు పైనే వుండవచ్చు, తక్కువ వుండవచ్చు.

శ్రీ కె. గోవిందరావు :— పెద్ద సూపర్ బజార్లు ఫెయిల్ అవుతున్నాయి. కాబట్టి చిన్నవి పెడతామని వారు చెబుతున్నారు, అసలు వాటికి లాసెస్ ఎందుకు వస్తున్నాయి. వాటిని నివారించే అవకాశమే లేదా ? ఆ సమగ్రత లేదా ? ఈ విషయంలో హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, చర్చించి సరియైన నిర్ణయం చేయడం మంచిది, మంత్రిగారు అంగీ కరిస్తారా

శ్రీ ఎన్ అమరనాథ రెడ్డి — నేను మొన్న ఆలిండియా కోఆపరేటివ్ మినిస్టర్సు కాన్ఫరెన్స్‌లో చెప్పాను లాసెస్ రావడానికి రెండు మూడు ప్రధానమైన కారణాలున్నాయి ఇప్పుడున్న రిజర్వు బ్యాంకు వ్యవస్థలో రేటు ఆఫ్ ఇంటరెస్ట్ ఎక్కువగా వుండడం, సేల్స్‌టాక్సు, ఇన్‌కం టాక్సు, ప్రైవేట్ మర్చెంట్స్ తప్పించుకోవచ్చు గాని, సూపర్ బజార్సుకు వీలుండదు సరియైన సమయంలో ఎడ్వాన్సెస్ చేసే పరిస్థితి శేకపోవడం, యిటువంటి ప్రధానమైన కారణాలున్నాయి. సరియైన మేనేజ్‌మెంట్ లేకపోవడం కూడా వుంది రేట్సు ఒకసారి పెరగడం, ఒకసారి తగ్గడం, యీ పరిస్థితికి సూపర్ బజార్సు తట్టుకోలేక పోయినవి ఇవంతా ఆలోచించి ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం.

శ్రీ కె. వెంకట్రామయ్య (గూటి) — మంత్రివర్యులు సూపర్ బజార్సులో నష్టం వచ్చినట్లుగా చెప్పారు లాభాలు వచ్చినవి కూడా కొన్ని వున్నాయి. ఇప్పుడు వీటిని తీసివేసినందువల్ల, 10-15 ఏళ్లుగా పనిచేసిన వారు అనెంప్లాయ్డ్ అయ్యారు. వారికిప్పుడు ఏజ్ బార్ అయింది. వారికి అల్టర్నేటివ్ ఉపాధి కల్పించడానికి ప్రయత్నిస్తారా ? వారికి ప్రయారిటీ యిచ్చి ఉద్యోగ కల్పన చేస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి .—సూపర్ బజార్లను మూసివేసి అందులో పని చేసే ఉద్యోగులను నిరుద్యోగులుగా చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు, ఈ విధంగా మూసివేయడం ప్రభుత్వానికి బాధాకరంగా ఉంది విధిలేని పరిస్థితులలో కల్పలక మూసివేయడం జరిగింది. అందరికి తెలిసినదే.

శ్రీ కె.వి. కృష్ణారెడ్డి —మంత్రి గారు చాలా సాఫీగా సామాన్యమైన విషయంగా దీనిలో నష్టం వస్తున్నదని చెప్పారు దీనిని 1968లో మొదలు పెట్టారు. మొట్టమొదట నుంచి నష్టం వచ్చిందని చెప్పారు 1969-72 లో కిలో ఒక రూపాయికి బియ్యం సబ్సిడీ ఇచ్చి అమ్మినప్పుడు లాభం వచ్చింది ఈ రోజున నష్టం రావడానికి కారణం ఏమిటి? అందులో 800 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు ఎస్.ఎస్.సి. నుంచి గ్రాడ్యుయేషన్ వరకు చదివిన వారున్నారు. వారికి తిరిగి ఉద్యోగాలు దొరకడానికి ప్రత్యేకమైన కార్యక్రమం ఏదైనా చూపించి వారికి అవకాశాలు కల్పిస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి .—చెప్పాను కదా. ఒక సంవత్సరంలో లాభం వచ్చి ఉండవచ్చు. కాదనను మొత్తంపై 10-15 సంవత్సరాలుగా మొత్తం అంతా చూసుకుంటే 109 లక్షలు నష్టం వచ్చింది నిరుద్యోగులైన వారిని ఏ విధంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీములలో పెట్టాలి వేరే ఏ విధంగా ప్రొవైడ్ చేయాలనే దానిపై ఒక కమిటీ వేసాం. వారు చూస్తున్నారు.

శ్రీ పి.పెంచ్ విరల్ రెడ్డి (నర్సాపూర్) —ఇది ముఖ్యమైన ప్రశ్న. నిరుద్యోగులైన వారికి సెల్ఫ్-ఎంప్లాయిమెంటు స్కీమ్ను క్రింద అవకాశం కల్పిస్తున్నాం అన్నారు. ఈ విషయంలో బ్యాంకులు తగిన విధంగా ముందుకు రావడంలేదు ఈ విషయమై ఏమి చేయబోతున్నారో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. రెండవది, అపహరణలు జరిగాయి అన్నారు ఏ మేనేజింగ్ డైరక్టరు కాలములో జరిగాయి? ఎప్పుడు దర్యినియోగం జరిగింది? దానిపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ ఎన్ అమరనాథరెడ్డి —ఒక్క మేనేజింగ్ డైరెక్టరేమిటి? అందరి హయాంలో జరిగింది. ఎంప్లాయిమెంటు కల్పించడానికి ఏమి చర్య తీసుకున్నామో తెలియడానికి చెబుతాను, 28-11-1978 న స్పెషల్ సెక్రటరీ యుగంధర్ గారు ఇండస్ట్రీస్ డైరక్టరుకు వ్రాసారు "To extend the benefit of self-employment scheme to the employees of Kalpalatha Super Bazar who are likely to be retrenched" రిట్రెంచ్ కాకముందే కార్యక్రమం మొదలైనది. ఏ విధంగా వారికి ప్రొవైడ్ చేయాలో ఆలోచిస్తున్నాము

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) —అన్ని సూపర్ బజార్లలోన పెద్ద మొత్తాలలో నష్టాలు వచ్చాయని చెబుతున్నారు. ఇది ప్రజా జీవితాని సంబంధించిన మ్యాస్య కనుక చాలా ఎక్కువ మొత్తాలలో నష్టాలు వచ్చాయి కనుక దీనిపై సమగ్రమైన విచారణ జరిపి తగిన సూచనలు చేయడానికి హౌస్ కమిటీని నియమిస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులతో చర్చించడానికి నాకు అభ్యంతరం లేదు

శ్రీ కొరటాల సత్యనారాయణ :—ఇందులోని లోటుపాటులు చర్చించడానికి హౌస్ కమిటీ వేస్తారా అని అడిగాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—లేదు. అటువంటి ఆలోచనలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—వందల ఉద్యోగాలు, కోట్ల రూపాయిలకు సంబంధించిన నిషయం

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : —ఎన్ని ఉన్నా రక్షించే వారు లేరు కోఆపరేషన్‌కు కన్‌సల్టేషన్ కమిటీ ఉంది. వారితో ఆలోచి చి తగిన ఏర్పాటు చేస్తాం.

మిష్టర్ స్పీకర్ .—మొత్తం రైజ్ చేసిన విషయాలను దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు ఒక రిపోర్టు టేబిలుపై పెడితే దానిపై సభవారు సైము తీసుకుని చర్చించవచ్చు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—నాకు అభ్యంతరం లేదు. 20-25 రోజుల లోపల సూపర్ బజార్ల ఫంక్షనింగ్‌పై సమగ్రమైన నివేదిక తమముందు పెడతాను. దానిపై అర్ధగంట కాని ఒక గంట కాని తమరు నిర్ణయం చేసిన విధంగా చర్చించడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. ఓంకార్ .—హౌస్ కమిటీ కూడా వేయడానికేమి ?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) :—ఒక క్లారిఫికేషను—

మిష్టర్ స్పీకర్ .—ఇంకేమీ లేదు. టేబిలుపై పెడతారు కదా.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు —కన్‌సల్టేటివ్ కమిటీలు అంటున్నారు. అవేమిటో మాకు తెలియదు. తమకేమైనా తెలుసునా ?

మిష్టర్ స్పీకర్ —నాకు తెలియదు.

Payment of Compensation to the Land Owners under Gadigedda Reservoir Channels.

52—

*2289-A Q—Sri P. Sambasiva Raju (Sathivada)—Will the Minister for Minor Irrigation be pleased to state.

(a) whether compensation was paid to the land owners under Gadigedda Reservoir Channels, Visakhapatnam district;

(b) if not, the reasons for the delay, and

(c) when the same will be paid to them?

చిన్న తరహా నీటి పారుదల శాఖమంత్రి (శ్రీ పి. చాము): —

(ఎ) లేదండీ.

(బి) భూసేకరణ అధికారిగా వ్యవహరిస్తున్న విజయనగరం సబ్ కలెక్టరు పట్టా సరిచూచి వివరణలను ఇంకా ఆమోదించాల్సి వుందని తెలియజేశారు. వాటిని ఆమోదించనందువల్ల ఎడమ కాలువకు సంబంధించిన అవార్డు ప్రొసీడింగులు ఆగిపోయినాయి. కుడికాలువకు సంబంధించిన భూసేకరణ ప్రతిపాదనను గురించి రెవిన్యూ శాఖ దర్యాప్తు చేస్తున్నది.

(సి) అవార్డులు జారీ అయిన వెంటనే ఎడమ కాలువ క్రింది భూముల యజమానులకు 1978 డిసెంబరు నాటికి నష్టపరిహారం చెల్లించ బడుతుందని భూసేకరణ అధికారి తెలియజేశారు. కుడి కాలువ క్రింది భూముల విషయంలో బ్ లెక్టరు 31-3-70 లోగా అవార్డులు జారీచేస్తారని భావించబడుతున్నది ఆ పని ముగిసిన వెంటనే ఆ భూముల యజమానులకు నష్ట పరిహారం చెల్లించ బడుతుంది.

(శ్రీ పి. సాంబశివరాజు:— 12 సంవత్సరాలుగా కాంపెన్సేషను చెల్లించ లేదు. త్వరగా చెల్లించే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ సి. చాసు:— అభ్యంతరాలు చూచిన తరువాత చేస్తాం.

Breaches To The Road Between Chitukula And Patanchervu

53—

*2292-V.Q —Sarvasri Ch Vittal Reddy and Ch Yerraiah (Yellandu) —Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that due to heavy rains the road between Chitukula to Patancheruvu has been breached at Hathinoor and Chintalacheruvu in Narsapur Taluk of Medak District as a result of which the public of 100 to 180 villages have lost transport facility and communications have come to stand still;

(b) whether it is also a fact that no steps have so far been taken inspite of repeated petitions given to the concerned Minister and the Officers to get those breaches repaired as communications of the people have come to a stand still, and

(c) if so, whether steps will immediately be taken to get those breaches repaired atleast now?

The Minister for Roads and Buildings (Sri M. Manik Rao):—

(a) It is a fact that due to heavy rains on 14-8-78 the road was breached at Hathnoor and Chintala Cheruvu in Narsapur Taluq of Medak District.

(b) Immediate efforts were made to fill up the breaches but due to continuous rains, the work could not be carried out before 31-8-1978.

(c) The breaches were already repaired and traffic restored.

(శ్రీ సి. వెంచ్. విఠల్ రెడ్డి:— 100, 150 గ్రామాలకు అందుబాటులో ఉండే రోడ్డు. ఈ రోడ్డు మెటలింగ్ గురించి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి పని చేయిస్తారా? మంత్రిగారు దీనిపై ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను

9-10 a m.

(శ్రీ యం. మానిక్ రావు — 1978లో మాకు జిల్లా పరిషత్తుకు రోడ్స్ మా డిపార్టుమెంటుకిందకు వచ్చాయి. అవి ఏ స్థితిలో వున్నాయో గౌరవ సభ్యులకు తెలుసు. రు. 48,000లు ఖర్చు పెట్టి 48 కి.లో మీటర్ల రోడ్‌ని రిపేర్ చేశాము ప్రక్కన వున్న గ్రామాలకు ఈ రోడ్ ఉపయోగపడుతున్నది ఫేజ్ ప్రోగ్రామ్‌గా చేయాలని ప్రభుత్వ ఆలోచన దీని విషయములో ప్రత్యేకముగా మెదక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుతో మాట్లాడాను, ఫేజ్ ప్రోగ్రామ్‌గా చేస్తున్నాం

Subsidy Given To A.P Flying Club

54—

2288-H Q.—Sarvasri Nallapareddi Sreenivasul Reddi, B. Sundararamireddi (Atmakur) and Y S. Rajasekhararedddi (Pulivendla)—Will the Minister for Roads and Buildings be pleased to state

(a) the amount of subsidy being given by the State Government every year to the Andhra Pradesh Flying Club;

(b) whether the said sudsidy is being utilised properly,

(c) the number of pilot trainees beloging to Andhra Pradesh trained in the Flying Club for the last five years; and

(d) whether they had been paid scholarships?

Sri M. Manik Rao—The answer is placed on the Table of the House

ANSWER VIDE L.A.Q. NO. 2283-H

(a)

	Recurring	Non-Recurring
1957-58	25,000	65,000
1958-59	25,000	15,000
1959-60	25,000	15,000
1960-61	25,000	15,000
1961-62	40,000	65,000
1962-63	40,000	1,24,000
1963-64	40,000	—
1964-65	40,000	—
1965-66	40,000	—
1966-67	40,000	—
1967-68	40,000	—
1968-69	40,000	—

(1)	(2)	(3)
1969-70	40,000	—
1970-71	40,000	—
1971-72	40,000	—
1972-73	40,000	—
1973-74	76,000	—
1974-75	2,03,000	—
1975-76	96 000	—
1976-77	2,00,000	—
1977-78	2,00,000	—
1978-79	1,88,000	—

(b) Yes Sir

(c) 261 (about 90% of the Trainees are from Andhra Pradesh)

(d)

1973–74	Nil
1974–75	395 10 hours for 11 trainees
1975-76	396 10 hours for 8 trainees
1976–77	34 25 hours for 5 trainees
1977–78	95 10 hours for 2 trainees

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ప్లయింగ్ క్లబ్ సెక్రెటరీగా రిక్రైర్ ఎంప్లాయి పంజాబ్‌కు చెందిన రణధీర్ సింగ్ అనేవారిని వేశారు ఆంధ్రపరీక్షలో క్వాలిఫయి అయినవారు చాలమంది వున్నారు. ఇప్పుడు అప్పాయింట్ చేసిన ఆయనకు ప్లయింగ్ ఎక్స్‌పీరియన్స్ లేదు. నాన్ లోకల్ అట్లా ఏ రాష్ట్రములో కూడ సెక్రెటరీగా లేరు. అప్పాయింట్ చేసినపుడు రాష్ట్ర ప్రభుత్వ అప్రూవల్ తీసుకోవాలి. క్లబ్‌వారు తీసుకొనలేదు. దీనిమీద ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ యం. మాణిక్ రావు :—వారు చెప్పినది నిజమే. క్లబ్ మేనేజింగ్ కమిటీవారు ఇంటర్‌వ్యూ చేసి వారిని పెట్టుకున్నారు. ప్రభుత్వ అప్రూవల్‌కి వచ్చింది. అది కేవలము ఒక సంవత్సరమునకు మాత్రమే. ప్రభుత్వము అన్ని విషయాలను ఆలోచిస్తున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి .—క్లబ్ నిబంధనల ప్రకారము ఏపరిస్థితులలో కూడ అనుభవము లేని వ్యక్తిని అప్పాయింట్ చేసినపుడు అందులోను పెయిడ్ సెక్రెటరీగా రాష్ట్ర ప్రభుత్వ అప్రూవల్ తీసుకోవాలి. రిక్రైర్డు ఎంప్లాయి. నిబంధనలకు వ్యతిరేకముగా అప్పాయింట్ చేసినమాట నిజమా? ప్లయింగ్ అవర్స్ తగ్గించారు. అట్లా తగ్గించటానికి కారణ మేమిటి? అక్కడున్న ఇన్‌స్ట్రక్టర్స్

లేట్‌గా రావడం, అడ్మినిస్ట్రేషన్ సరిగా లేకపోవడమువల్ల తగ్గించారు దీనిమీద ఏమి చర్య తీసుకుంటున్నారు? స్పెషల్ ఆడిట్ వేసి విచారణ చేయిస్తారా?

శ్రీ యం. మాణిక్ రావు:—6 మాసాల క్రితం నాకు అప్లికేషన్స్ వచ్చాయి ఎంక్వయిరీ చేశాను. సెక్రెటరీగారికి చెప్పిన తరువాత వారు మీటింగ్ అజెండా చేసి పర్టిక్యులర్స్ తెచ్చారు. ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది ప్లయింగ్ క్లబ్‌కి లక్షా, లక్షా యాభయి వేలు సబ్సిడీగా యిస్తున్నాం ట్రెయినీస్‌కి కేంద్ర ప్రభుత్వం డబ్బు యిస్తున్నది. 45 అవర్స్ 60 రూపాయలు సబ్సిడీ. అది మన చేతులలో లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేత నామినేట్ అవుతారు. ఏరియా కమాండ్ ఆఫీసర్సు వుంటారు. యన్ సి సి. చీఫ్ వుంటారు. కమిటి వుంది అనుభవమున్న ముగ్గురు నాన్ అఫిషియల్స్‌ని నామినేట్ చేస్తారు. వేరే రాష్ట్రాలలోకూడ అన్ని ప్లయింగ్ క్లబ్స్ ప్రభుత్వంద్వారా నడుస్తున్నవి ఈ ప్లయింగ్ క్లబ్‌ని మనప్రభుత్వం తీసుకుని నడిపిస్తే బాగుంటుందనే ప్రభుత్వమాలోచిస్తున్నది. అక్కడక్కడ తప్పులు జరిగాయి. ఈ విషయాలన్నీ ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —రికరింగ్ ఎక్స్‌పెండిచర్ 2 లక్షల వరకు పెరిగింది. కాని స్కాలర్‌షిప్స్ 11 ను చి 2 కి తగ్గినాయి. మేనేజింగ్ కమిటీ వుందని చెప్పారు. అది ఎంత కాలానికి ఒకసారి మీట్ కావాలి? సంవత్సరంవరకు కూడ మీట్ కాదు. దానిలో చీఫ్ సెక్రెటరీ నగ్గరనుంచి వేస్తారు 2 మాసాల కొకసారి మీట్ అవాలంటే ఎప్పుడూ మీట్ కారు. కేంద్ర ప్రభుత్వ డబ్బు వుంది. వారిది అని చెప్పడంకన్న మన ప్రభుత్వం యిప్పటికయినా బాధ్యత తీసుకుని ప్రతి ఒక్కరికి స్కాలరుషిప్స్ వచ్చేలాగ చూసి సక్రమముగా జరిగేదానికి చర్య తీసుకుంటారా?

శ్రీ యం మాణిక్‌రావు:— అక్కడక్కడ అవకతవకలు జరిగాయి. మీటింగ్‌కి అజెండా అయి వివరాలు సెక్రెటరీ తీసుకువచ్చారని చెప్పానుకదా. 3000 అవర్సు కావాలి. కాని 1250 అవర్సు యిచ్చారు. రూ. 45 లు ట్రెయినీకి యిస్తున్నాము రూ 190 లు పెర్ అవర్ అవుతుంది దేశములో కనీసం 500 మంది పైలట్స్ అన్ ఎంప్లాయిడ్‌గా వున్నారు 5 లక్షలు ఖర్చు పెట్టుకుని అన్ ఎంప్లాయిడ్‌ని పెంచడమా? ఈ ప్లయింగ్ క్లబ్ తీసుకుని విశాఖపట్టణం, తిరుపతిలో వున్న యన్ సి సి. వారికి ట్రెయినింగ్ యిచ్చే ఆలోచన చేస్తున్నాము ఇన్‌స్ట్రక్టర్స్‌కూడ వున్నారు Most of the ground engineers are on the highest demand in our country.

శ్రీ యం వెంకయ్యనాయుడు:— ఆంధ్ర ప్రదేశ్ వారికే యిస్తున్నారా, బయటివారికి యిస్తున్నారా?

Sri M. Manik Rao --90% trainees are from Andhra Pradesh

Constitution of Malkajgiri into Municipality

55—

*2290-S·Q.—Sri B Machinder Rao (Secunderabad Cantonment):— Will the Minister for for Municipal Administration be pleased to state:

(a) whether the Government propose to constitute Malkajgiri into Municipality as it has a population of 40,000 ;

(b) whether any representations in this regard were received by Government recently ; and

(c) if so, the action taken in this regard?

శ్రీ వడ్డే నాగేశ్వరరావు :—(మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి).—

(ఎ) లేదండి.

(బి) అవునండి.

(సి) విజ్ఞప్తులు పరిశీలించబడ్డాయి. మరికొన్ని ఇతర ప్రాంతాలతోపాటు మల్కాజ్‌గిరి గ్రామ పంచాయతిని హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను పరిధిలో చేర్చాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

శ్రీ బి. మచ్చీందరరావు :—మల్కాజ్‌గిరి పంచాయతీ సర్పంచ్ కోర్టులో రిట్ వేశారు. అది గ్రామ పంచాయతీగా వుంటుందా? లేక మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరుస్తారా?

శ్రీ పి. నాగేశ్వరరావు :—కోర్టులో రిట్ పిటిషన్ వేశారు. కోర్టు స్టే ఇచ్చి ది. మల్కాజ్‌గిరి గ్రామ పంచాయతీని కార్పొరేషన్ పరిధిలోకి తీసుకోవాలని ప్రభుత్వ ఉద్దేశ్యము మునిసిపాలిటీగా మార్చాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు.

Drinking Water Scheme for Mangalagiri Municipality

56—

*2290- Z.Q.—Sri G V. Rattaiah (Mangalagiri) — Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether any proposal was sent to the Government by the Mangalagiri Municipality to take up a drinking water schemes ;

(b) if so the estimated cost of the Scheme,

(c) whether there is any comprehensive scheme for Mangalagiri Municipality to supply water from Krishna River covering Undavalli, Penumaka, and Yerrapalem Panchayats: and

(d) if so the estimated expenditure of the scheme and when it is going to be taken up?

* శ్రీ వడ్డే నాగేశ్వరరావు :—

(ఎ),(బి):—ప్రస్తుతం రోజుకు దాదాపు 8.00 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా అవుతున్నది. దీనికి అదనంగా నీటి సరఫరాను మరొక 2.00 లక్షల గ్యాలన్లు పెంచే నిమిత్తం మరొక స్కీమ్‌ను వేయడానికై రూ 8.627 లక్షల వ్యయం కాగల ప్రతిపాదనలు తయారు చేయబడ్డాయి. ఆ ప్రతిపాదనలు పరిశీలించబడుతున్నాయి.

(సి), (డి) బోర్డ్ ఎని సంతృప్తికరంగా లేదని అనుభవమైంది కనుక గుంటూరు ఛానెలు నుండి నీరు తీసుకుని వడపోసిన పిమ్మట ఉపరితల జలాలను సరఫరా చేయడం సాధ్యపడదా అనే విషయాన్ని పరిశీలించవలసిందని మునిసిపాలిటీ సూచించింది. ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు

Payment of HRA to Govt Employees in Tirupathi

57—

*2291—Z.Q.— Sarvasri A. Easwara Reddy (Tirupathi) and Shiv Rao Shetkar (Narayankhed) — Will the Minister for Finance and Power be pleased to state

(a) whether any House Rent Allowance is being paid to the Government Servants in Tirupathi, and

(b) if not, the reasons therefor ?

ఆర్థిక విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ రాజారాం) —

(ఎ) తిరుపతిలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు వారి వేతనంలో 7½ శాతం చొప్పున ఇంటి అద్దె భత్యం అనుమతించబడుతున్నది.

(బి) పై సమాధానం దృష్ట్యా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి — తిరుపతి ఎలిఫెంట్ ప్రిపిగ్రిమేజ్ సెంటర్, అక్కడ పదున్నర పర్సంట్ అన్నారు. అది ఎప్పటినుండి అమలులోకి వచ్చింది? 9-20 ఓ, ఐ
రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇస్తున్నారా?

శ్రీ జి. రాజారాం :—1972 నుండి వుంది

Expenditure Incurred for the Rural Sports Etc.

58—

*2291-G-Q.—Sri Bhattam Srirama Murthy —Will the Minister for Finance and Power be pleased to state

(a) whether it is fact that the Accountant-General reported that the expenditure to the tune of Rs 11,000/- in connection with rural sports and Rs 22,000/- in connection with international womens year and Rs 73,000/- on account of certain other items are not supported by any vouchers and that the rents collected are also used without remitting them in the Bank;

(b) whether the concerned Officers are charge-sheeted, and

(c) if not, the reasons therefor?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి, క్రీడా శాఖల మంత్రి (జి. రాజారాం):—

(ఎ) అవునండీ.

(బి) లేదండీ.

(సి) ఆంధ్రప్రదేశ్ క్రీడాసంఘాల యొక్క లెక్కల అవకతవకలను పరిశీ

లించే నిమిత్తం మండలి ఒక ఉప సంఘాన్ని నియమించింది. ఉప సంఘపు నివేదిక అందిన తరువాత క్రీడామండలి, అవసరమైన చర్య తీసుకుంటుంది

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —వోచర్లు లేవు. డబ్బు ఖర్చు అయినట్లు చూపారు. రెంట్ వసూలుచేశారు. బ్యాంకులో డబ్బు వేయలేదు, ఎక్కౌంటెంట్ జనరల్ ఈ మాట చెప్పారు. కమిటీ ఎప్పుడు ఎప్పాయింట్ చేశారు, రిపోర్టు ఎప్పుడు వస్తుంది? ప్రభుత్వం ఇంతవరకూ ఏ ఆఫీసరు మీదా చర్య తీసుకోకుండా వుంది అలా చర్య తీసుకోకూడదనే అనుకుంటున్నారా?

(శ్రీ జి. రాజారాం.—కమిటి 1-1-78న కాన్స్టిట్యూట్ కాబడింది. 14 సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలలో అనేకమంది అధికారులను పిలిచి వివరాలను అడగడం జరిగింది. ఈ మధ్యనే పరిశీలించిన తరువాత రూరల్ స్పోర్ట్సుకు సంబంధించి 4,6౪౪ రూపాయలకు వోచర్స్, ఇంటర్నేషనల్ వుమెన్స్ ఇయర్‌కు సంబంధించి 22,148 రూపాయలకు ఓచర్స్, ఇతర ఖర్చులకు సంబంధించి 58,3332-26 రూపాయలకు ఓచర్లు క్లోస్ చేయడం జరిగింది. రిపోర్టు త్వరగానే అందుతుందని ఆశిస్తున్నాము.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—వోచర్లు లేవని ఎక్కౌంటెంట్ జనరల్ పాయింట్ ఔట్ చేసినతరువాత లేవన్న వోచర్లను సృష్టించటానికి వారికి అవకాశం ఇచ్చి తప్పుచేసిన వారిని కప్పిపుచ్చటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కన్పిస్తున్నది తప్పు జరిగినప్పుడు చార్జిషీటు ఇవ్వకుండా మెమరలకుండా వూరుకోవడం ప్రభుత్వ విధానమా? ఇదేవిధంగా ప్రతి డిపార్టుమెంటులో కూడా జరిగితే ఇలాగే వూరుకుంటుందా?

(శ్రీ జి. రాజారాం:—ఎవరి తప్పును కప్పిపుచ్చాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు During the audit of the accounts by the Accountant-General, these irregularities were found for which there were no vouchers అందుకని ఒక ఉపసంఘాన్ని నియమించి

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —ఉపసంఘం ఏమి చేస్తుంది? వోచర్స్ సృష్టిస్తుందా?

(శ్రీ జి. రాజారాం —1-1-78న సబ్ కమిటి ఎప్పాయింట్ చేయబడింది.

Sri S Jaipal Reddy .— Whether the Sub-Committee met atleast once and discussed about this matter?

(శ్రీ జి. రాజారాం:—14 సమావేశాలు జరిగాయి. అనేక మంది అధికారులను అనధికారులను పిలిచి విచారించడం జరిగింది.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి —ఆ సమావేశాలలో ఎంత డబ్బు టి.ఎ. డి.ఎ.ల క్రింద ఖర్చయింది?

(శ్రీ జి. రాజారాం —టి.ఎ, డి.ఎ.ల క్రింద ఒక్క నయాపైసకూడా ఖర్చు కాలేదు ప్రాణాలే కాపీ ప్రాణాలి వుంటారు, ఉపసంఘంలో శ్రీ ఎం.జె. రామమూర్తి ప్రైవేటు సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్ చైర్మన్‌గా వున్నారు పవిత్రన్ కమిషనర్ సిటి పోలీసు మెంబరుగా వున్నారు....

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —మెంబర్ల గురించి మేము అడగలేదు. ఓచర్లు లేవని ఎక్కౌంటెంట్ జనరల్ చెప్పినప్పుడు చార్జిషీటు పెట్టకుండా క్లైమ్ లేని మనుషుల నందర్నీ కమిటీలో పెట్టి విచారణ చేయిస్తున్నామంటే పది సంవత్సరాలైనా దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుంది దీనికైనా మార్గం వున్నదా ?

(శ్రీ జి. రాజారాం — ఎక్కౌంటెంట్ జనరల్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోలేదు During the audit, he found that certain vouchers were not there He pointed out the same కమిటీలో రామచంద్రన్ కృష్ణమోహన రావుగారి వంటి ఆనెస్ట్ పర్సన్స్ వున్నారు. వారు తుణంగా చూస్తున్నారు. the most honest persons are there. It has happended in this way that the Office Manager fell suddenly ill durmg the time of the audit and he could not produce all vouchers available

Sri S. Jaipal Reddy —in the other way he was not there to manufacture the vouchers

(శ్రీ జి రాజారాం :—మాన్యుఫాక్చర్ చేయడం కాదు. వోచర్స్ సమయానికి వారికి అందించడం జరగలేదు. తరువాత కొన్ని వోచర్స్ దొరికాయి, కాన్ని దొరకలేదు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—సుస్త్రీగా వుండటం వల్ల వోచర్స్ దొరకలేదనిచెప్పడం హాస్యాస్పదంగా వుంది . .

(శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—వోచర్స్ లేని పద్దులు ఎటువంటి ఖర్చులకు సంబంధించినవి?

(శ్రీ జి. రాజారాం:—రూరల్ స్పోర్ట్స్, ఇంటర్నేషనల్ టుమెన్స్ ఇయర్, అదర్ ఎక్స్‌పెన్‌డిచర్ అని చెప్పాను. ఒకదానికింద 4 వేలకు, రెండోదానికింద 22 వేలకు, మూడోదానికింద 58 వేలకు దొరికాయి, మిగిలినవి దొరకలేదు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి .—ఇప్పుడు దొరికాయి అంటున్నారు. ఎక్కడ దొరికాయి, ఏవిధంగా దొరికాయి ? స్పోర్ట్ కౌన్సిల్‌లో ఇలాంటి కుంభకోణాలు జరుగుతున్నప్పుడు ఒక హౌస్ కమిటిని వేసి విచారణ జరిపించడానికి అంగీకరిస్తారా ?

(శ్రీ జి. రాజారాం :—కుంభకోణం లేదు, ఎవరినీ కప్పిపుచ్చాలనీ లేదు. కమిటి చివరిసారి 22-1-79 న సమావేశం అయింది. వారం, పది రోజుల్లో రిపోర్టు సబ్‌మిట్ చేయండి అనే నేను వారికి చెప్పాను. వారు చేస్తారు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వోచర్స్ ఇదివరకు ఎందుకు దొరకలేదు. ఇప్పుడెలా దొరికాయి, ఎక్కడ దొరికాయి ?

(శ్రీ జి. రాజారాం :—ఆఫీసులో దొరికాయి.

(శ్రీ గౌతు లచ్చన్న :—పోయిన వోచర్సును పట్టుకున్నవారికి ఏమైనా 9-30 a.m. బహుమానం యిచ్చారా ?

(శ్రీ జి. రాజారాం :—ఎవరికి బహుమానం లేదు. మిస్‌ప్లేస్ అయిన వోచర్లు అప్పుడప్పుడు దొరుకుతాయి. వాటిని లెక్కించడం జరిగింది. Certain papers are mis-placed. They are foured. We have to accept it.

(శ్రీ పి. సుబ్బయ్య —ఖర్చు పెట్టారు, వోచర్సు లేవు. ఎకౌంటెంటు జనరల్ వోచర్సు లేవు అన్నారు ప్రైమా ఫేసియా కేసు వుందా లేదా? అయినప్పుడు బాధ్యులైనవారి మీద ఎందుకు యాక్షను తీసుకోలేదు? స్పష్టంగా చెప్పండి ప్రైమా ఫేసియా కేసు రుజువు అయింది అలాంటప్పుడు వీనిని ఎందుకు డాడ్జ్ చేస్తున్నారు, అప్పుడు మీయొక్క నిజాయితీని శంకించవలసి వచ్చింది.

(శ్రీ జి. రాజారాం —మా శీలాన్ని శంకించవలసిన అవసరం లేదు.

(శ్రీ పి. సుబ్బయ్య —తప్పకుండా. ఖర్చు పెట్టారు, వోచర్సు లేవు.

మిస్టరు స్పీకర —మీ శీలాన్ని శంకించవలసిన అవసరం లేదు.

(శ్రీ జి రాజారాం —ఈ మధ్యన ఎంక్వయిరీలో అంతవరకు మిస్ప్లేస్ అయిన వోచర్సు దొరికాయి. ఎకౌంటెంటు జనరల్ ఏమి అన్నాడు? ఇంత మొత్తం డబ్బుకి వోచర్సు లేవు అని చూపించారు. It is his duty. అన్నప్పుడు ఆ సంఘం వారు, ఉప సంఘం వేసి అది ఎక్కడకు పోయింది అని విచారణ చేస్తూ వుంటే మిస్ప్లేస్ అయిన వోచర్సు అంతవరకు దొరికాయి. తక్కినవాటికి దొరకలేదు, ఇక దొరకపోతే ఫైనలు రిపోర్టు యివ్వమని చెప్పడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే చర్య తీసుకుంటాము.

(శ్రీ పి రోశనాద్రీశ్వరరావు —ఈ ఖర్చు ఎంత కాలము క్రిందట జరిగింది? ఎ.జి ఎప్పుడు కనుగొన్నారు?

(శ్రీ జి. రాజారాం —ఎ జి ఏ దేదీన చూశారో అది లేదు. This pertains to four years

Grant of House Sites To The Residents of Hutments In Tirupati Town

59—

*2290-J-Q.—Sri K.B Siddaiah (Puttoor) – Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether the Government are aware that nearly 35,000 families belonging to weaker sections are in occupation of Government land by putting up semi permanent hutments in Tirupathi Town; and

(b) if so, the reasons for not taking any steps to grant house site pattas to those occupants so far?

(శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి:— (ఎ) తిరుపతి పట్టణంలో ప్రస్తుతం సుమారు 2,200 అనధికార ఆక్రమణ కేసులు ఉన్నాయి. వేదవారు, భాగ్యవంతులు, బలహీనవర్గాలకు చెందినవారు కూడ వాటిలో సెమి పర్మనెంటు యిండ్లు కట్టుకొని వున్నారు.

(బి) టౌను ప్లానింగు డైరక్టరు చేత లేఅవుట్లు ఆమోదింపజేసిన పిదప లేఅవుట్ ప్లాను ప్రకారంగా రోడ్లు, ఖాళీ స్థలాల కొరకు ప్రస్తుతం వున్న నిర్మాణాల్ని కొన్నింటిని తొలగించిన మీదట అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధం చేయడానికి కూడ చర్యలు తీసుకోబడుతున్నాయి.

(శ్రీ కె. బి. సిద్ధయ్య .— అధ్యక్షా, తిరుపతి పట్టణములో దాదాపు రెండు వేలు అన్నారు. మూడు వేలు వున్నవి. ఒక్క శ్రీహరి నగరులోనే 5 యిండ్లు,

జ్యోతినగరులో వేయి యిండ్లు, బొమ్మగుంటలో రజకులు 250, సత్యనారాయణ పురం, సంజీవయ్యనగర్, యిలాంటి ప్రదేశాలలో కొన్ని వేల కుటుంబాలు ఒకటి రెండు సంవత్సరాల నుండి గాక దాదాపు 10, 15 సంవత్సరాల నుండి స్థిరంగా కాపురాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తూ గుడిసెలే కాదు పక్కా యిండ్లు కట్టుకొని ఎన్నో పర్యాయాలు తహసిల్దార్లకు, ఆర్ డి.ఓ.లకు మంత్రులకు విజ్ఞప్తులు చేసుకుంటే యింతవరకు పరిశీలన చేస్తామంటున్నారు. పట్టాలు యివ్వడ లేదు పట్టాలు యిస్తామని ఒక్కొక్కరి నుండి వంద, వంద యాభై రూపాయలు చొప్పున కొన్ని లక్షలు వసూలుచేయడం జరుగుతోంది. ఎప్పటిలోగా యీ పట్టాలు యిస్తారో స్థిరమైన డేట్ చెప్పి ఏమీ యివ్వగలరా ?

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— రెండు వేల రెండు వందల కంటే ఎక్కువ వుండవచ్చు. అందుకే సుమారుగా అన్నాను నెల్లూరులో 500 అన్నారు. 840 అని ఎన్యూమరేట్ చేశారు ఉదాహరణకు చెబుతున్నాను. బొమ్మగుంటకు 11 నాడు స్వయంగా నేను వెళ్లి ఆ ప్రాంతములో పట్టాలు యివ్వాలని చూస్తే కోర్టు నుండి స్టే ఆర్డర్లు తెచ్చారు లీగల్ హర్డిల్స్ వున్నవి. మైసూరు బొండా బోర్గాం పెట్టి పట్టాలు యివ్వాలని వుంది. కొన్ని ప్లానింగు వారి ప్రకారము మినిమం రోడ్లు వేసి ఎవరిని ఎక్కువ కదపకుండా చేయాలని ప్రభుత్వ ఆలోచన వుంది తిరువతి నుండి వేదవారు వచ్చి స్వయంగా నాతో చెప్పుకున్నారు, బొమ్మగుంట వెళ్ళి చూచి రావడం జరిగింది. లీగల్ హర్డిల్స్‌ను తొలగించి వెంటనే పట్టాలు యివ్వడం జరుగుతుంది.

(శ్రీ కె బి. సిద్ధయ్య — రజకులను తొలగించి వేదవారికి పట్టాలు యివ్వాలంటున్నారు. . . . .

Mr. Speaker :— No supplementaries The answers for the rest of the questions will be read out.

(శ్రీ గౌతు లచ్చన్న — లాస్టు క్వశ్చన్ రేపు తీసుకోండి. చాలా యింపార్టెంటు. దానిని రేపటికి పోస్టుపోన్ చేయండి. అది గిరిజనులకు సంబంధించినటు వంటిది. చాలా ముఖ్యమైనది.

మిస్టరు స్పీకరు — క్వశ్చన్ అవర్ యీజ్ ఓవర్. ఇందాకనుండి చెబుతున్నాను. చాలా ముఖ్యమైనటువంటి క్వశ్చన్స్ వున్నవి. మైము ఎడ్జస్టు చేసుకోండి అని.

(శ్రీ గౌతు లచ్చన్న :— సమ్మయ్యగారి ప్రశ్నను రేపు తీసుకోండి. లేక డిస్కషన్‌కు అవకాశం ఇవ్వండి.

మిస్టరు స్పీకరు :— నెక్స్‌ట్ గ్రూప్ నాడు వస్తుంది.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈసారి ఆ ప్రశ్న ముందుగా వచ్చేట్లు చూడండి.

మిస్టరు స్పీకరు :— ఆ ప్రశ్నకు సంబంధించిన రిపోర్టును టేబులు మీద పెట్టారు.

(శ్రీ) కె.వి.ఆర్.ఎస్. వర్మనాభరాజు(సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి).— ఆప్పుడే చెప్పుమంటే చెబుతాను. లేకపోతే గౌరవసభ్యులు సోషల్ వెల్ఫేరు డిమాండు వచ్చినప్పుడు మాట్లాడవచ్చు

(శ్రీ) గౌతు లచ్చన్న — సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో కంరళోష వుంది.

మిస్టరు స్పీకరు — క్వశ్చన్ నెం. 60కు ఆన్సరు చదవండి. తరువాత పోస్టుపోన్ చేస్తాను.

Appointment of Raghavaiah Committee to Examine the Conditions of Tribals

60—

2291-D Q —Sri B Sammaiah (Parkal)) —Will the Minister for Social Welfare be pleased state

(a) whether it is a fact that the Government appointed Raghavaiah Committee to examine the conditions of tribals and to submit a report making suggestions for taking necessary measures,

(b) if so, when was it appointed and the names of the members of the committee,

(c) whether the report has been submitted to the Government

(d) if so, the contents thereof, and

(e) the steps taken in this regard?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీ డి రవీందర్ నాయక్) —

ఎ. నుండి ఇ. వరకు. వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

Mr. Speaker.—The question is postponed for further supplementaries.

2291—డి. నెం. ప్రశ్నకు ఇచ్చిన సమాధానాన్ని పురస్కరించుకొని శాసన సభా సమక్షంలో ఉంచిన వివరణ.

(ఎ) (బి) : అవునండీ. విద్యాశాఖవారి 24—6—1961 తేదీగల ఎం. ఎస్. నెం. 1498 జి. ఓ.లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసుల విచారణ సంఘం అనే పేరుతో ఒక సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘం ఆదివాసుల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, నైతిక స్థితిగతులను గురించి పరిశీలన జరుపుతుంది. సంఘంలో ఈ క్రింది వారు సభ్యులుగా వున్నారు:—

1. (శ్రీ) వెన్నెలకంటి రాఘవయ్య, ఐ. ఏ. ఎ. ఎల్., చైర్మన్ మరియు కన్వీనరు.
2. (శ్రీ) ఎన్. యాగంటి, ఐ. ఎ. ఎస్. (రిటైర్డు) సభ్యుడు.
3. (శ్రీ) డి. హనుమంతరావు., నూతక్కి, గుంటూరు జిల్లా సభ్యుడు

4 (శ్రీ) ఎస్. నాగప్ప, మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ శాసన సభ్యుడు, కర్నూలు సభ్యుడు

5 శ్రీ ఖుకెరామ్‌నాయకి, పుల్లలచెరువు, మార్కాపూరు తాలూకా, కర్నూలు జిల్లా సభ్యుడు.

6 (శ్రీ) పి తిరుపతి, బి ఏ (రిటైర్డు డిప్యూటి కలెక్టరు) రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా సభ్యుడు.

7 (శ్రీ) ఎం కాశీరామ్, ఆసిఫాబాద్, ఆదిలాబాదు జిలా భ్యుడు.

(సి) అవునండీ.

(డి) నివేదిక ప్రతి సభా సమక్షంలో ఉంచబడింది

(ఇ) నివేదిక పరిశీలనలో ఉన్నది.

Payment of Compensation to the Land Owners for the Lands Acquired for Somasila Project

20—

2295-L: Sarvasri B Sundararamareddy, Nallapareddi Sreenivasulreddy and Smt. K. Prabhavatamma (Rajampet) —Will the Minister for Major Irrigation be pleased to state

(a) the extent of lands that have been acquired so far for the construction of Somasila Project,

(b) whether compensation has been paid to the land owners.

(c) whether lands of Someswaraswami temple have been acquired:

(d) whether compensation has been paid and

(e) if so, to whom?

పార్లమెంటు సెక్రటరి (శ్రీ ఆర్. నాగభూషణం)

(ఎ) 801,79 ఎకరాలు.

(బి) అవునండీ.

(సి) లేదండీ సోమేశ్వరస్వామి దేవాదాయం భూముల సేకరణ జరుగుతున్నది

(డి) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

డాక్టరు బి సుందర రామిరెడ్డి:— అధ్యక్షా, ఈ సమస్య చాలా పెద్ద సమస్య ముఖ్యంగా కడప జిల్లాకు, నెల్లూరు జిలాకు సంబంధించి 20, 25 గ్రామాలు మునిగి పోతున్నాయి దానికి కాంపెన్‌సేషను ఇప్పటికి చేయలేదు. 9 40 a m.

ఎప్పుడైతే ఈ లాండ్సును పొసెషనులోకి తీసుకుంటామో అప్పుడు చేస్తాము అంటున్నారు దానికి రిజర్వాయరు పూర్తి కావాలి. దానికి 4, 5 సంవత్సరాలు పడుతుంది అప్పుడు పే చేస్తాము అంటున్నారు ఈ గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు వేరే ప్రాంతాలకు పోయి భూములు చూసుకోవలసి, ఇళ్లు కట్టుకోవలసి ఉంది కాబట్టి కనీసం పార్టు పే మెంటు అయినా ఇస్తే వారికి ఆ అవకాశం కలుగుతుంది. సోమేశ్వర స్వామి దేవాలయం భూములు కూడా ఉన్నాయి. ఆ భూములను చిన్న రైతులు చేస్తున్నారు వారికి కూడా కంపెన్ సేషన్ ఇవ్వలేదు ఇది ఇనాము విలేజి అని కంపెన్ సేషను ఇవ్వడం లేదు. అది నెల్లూరు జిల్లాకు. కడప జిల్లాకు బోర్డరు విలేజి ఈ కాంపెన్ సేషనులో రెండు జిల్లాలకు డిస్క్రిమినేషను ఉంది, అక్కడ తాడిచెట్టు 80 రూపాయలు విలువ కడితే ఇక్కడ 12 రూ.లు కట్టారు. అక్కడ ఎకరం విలువ 10, 15 వేల రూపాయలు కడితే నెల్లూరు జిల్లాలో 2 వేల రూపాయలు కట్టారు. కాబట్టి యూనిఫారంగా రేటు ఉండేట్లు చేయమని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తారా ?

(శ్రీ జి వి. సుధాకరరావు (వాణిజ్య పన్నులు, పెద్ద తరహా నీటి పారుదల శాఖా మంత్రి).— గౌరవ సభ్యులు చెప్పిన సమస్య గురించి తప్పకుండా అలోచిస్తాము

Mr Speaker — The answers to all other questions will be placed on the Table of the House

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Extension of Term of the Pay Revision Commission

60—A

S N Q. No 393-M Sri Ch. Rajeshwara Rao Sri Bhattam Sreeramamurthy;—Will the Minister for Finance and Power be pleased to state

(a) whether it is a fact that the term of pay Revision Commission has been extended by three months, and

(b) if so, the reasons therefor?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు (శ్రీ జి. రాజారాం) —

(ఎ) అవునండి. పే రివిజను కమీషనరు అభ్యర్థనపై 27-12-1978 తేదీ గల సాధారణ పరిపాలన (ప్రత్యేక-ఎ) శాఖ వారి ఎం. ఎస్. నెం. 788 జి.ఓ.లో పే రివిజను కమీషనరు పదవీకాలం 1-1-1979 నుండి 3 నెలలపాటు పొడగించబడింది

(బి) 1978 డిసంబరులో పే రివిజను కమీషనరు, నివేదికను తయారుచేసి తుది రూపమివ్వడానికి మూడు, నాలుగు నెలలు పడుతుందని తెలియజేస్తూ 1-1-1979 నుండి 3 నెలలపాటు గడువు పొడగించవలసిందని ప్రభుత్వాన్ని అర్థించారు అందువలన పే రివిజను కమీషను పదవీకాలం 1-1-1979 నుండి 3 నెలల పాటు పొడగించబడింది

(శ్రీ సిపెచ్ రాజేశ్వరరావు —1-1-1979 నుండి 3 నెలలపాటు గడువు పొడగించవలసిందని పే రివిజను కమీషను కోరడం, దానిని ప్రభుత్వం అంగీకరించడం మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వం పే రివిజను కమీషనరు నుంచి ఇంటీరియం రిపోర్టు తెప్పించుకొని తక్షణమే ఉద్యోగస్థులకు ఇంటీరియం రిలీఫ్ ఇచ్చుటకు చర్యలు తీసుకుంటుందా? వారికి హక్కులు, రాయితీలు ఇవ్వడానికి ప్రభుత్వం ఆ విధంగా చేస్తుందా?

(శ్రీ జి. రాజారాం :— అప్పుడే రెండు నూసములు కావస్తున్నది, ఇంకొక నెల మాత్రమే సైము ఉలది. ఇంటీరియం రిపోర్టు అడగడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —ఎన్. జి. ఒల సమస్యల గురించి ఎంతో అందోళన జరుగుతున్నది. ధర్నా చేస్తున్నారు. వారితో మంత్రిగారు చర్చలు జరిపినట్లు పేపర్లలో వచ్చింది. వాటి తాలూకు సారాంశం అయినా చెబుతారా?

(శ్రీ జి. రాజారాం — ఎన్.జి,ఒలు మొత్తం 37 డిమాండులు పెట్టారు. అందులోనుంచి చివరకు 19 డిమాండులపై ప్రెస్ చేస్తున్నారు ఆ 19 డిమాండులపైన వారి డిమాండ్లు నోటు అడిగాము. వారితో ఇంతవరకు ఒకసారి సంప్రదించాము. వారు నోటు అందజేసారు. ఈ రోజు మళ్ళీ కలుస్తున్నాము. సంతృప్తికరంగా చర్చలు జరుగుతున్నాయి

(శ్రీ పి. సుబ్బయ్య — అధ్యక్షా, అందోళన మొదలు పెట్టిన తరువాత మనం చేసేది ఏమీ లేదు. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఉంటుంది ఇంటీరియం రిపోర్టు అడగడంలో ప్రభుత్వానికి ఏమి అడ్డు వచ్చిందో మాకు తెలియడం లేదు వారికిచ్చిన 3 మాసాల వ్యవధిని మళ్ళీ తిరిగి పొడిగించ వచ్చు కదా? కాబట్టి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించండి. లేకపోతే మార్చి 31వ తేది తరువాత మళ్ళీ ఏ పరిస్థితులలోనూ ఆ గడువు పొడిగించము అని మంత్రి గారు హామీ ఇస్తారా?

(శ్రీ జి. రాజారాం — ఇదే ప్రశ్నకు కొన్నిలులో సమాధానం ఇచ్చాను. మార్చి 31వ తేదికంటే ఎక్కువగా పొడిగించే అవకాశం ఏర్పడితే ఇంటీరియం రిలీఫ్ కొరకు ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ సిపెచ్.రాజేశ్వరరావు —అప్పుడు ప్రభుత్వం ఇంటీరియమ్ రిలీఫ్ కొరకు ఆలోచిస్తుందని అన్నారు. ఎలాంటి ఇంటీరియం రిలీఫ్ ప్రభుత్వం తల పెడుతుంది?

(శ్రీ రాజారాం.— 30 శాతం ఇంటీరియం రిలీఫ్ అడిగారు. ఇప్పుడు మార్చి 31 వ తేదివరకు పొడిగించడం జరిగింది. 31 మార్చి వరకు పొడిగించమని పే రివిజను కమీషనరుగారు ఉత్తరం వ్రాస్తూ ఆ ఉత్తరంలో ఒక విషయం తెలిపారు. మార్చి 31వ తేదివరకు వ్యవధి అడుగుతున్నాను కాని పిలైతే ఇంకా ముందే నివేధికను సమర్పిస్తానని అందులో వ్రాయడం జగిరింది. మార్చి 31వ తేదికంటే వ్యవధి పెరగదని నా అభిప్రాయం ఆ రిపోర్టు రాగానే ప్రభుత్వం చర్య తీసుకొంటుంది. తరువాత పొడిగించే అవసరం ఏర్పడితే ఇంటీరియం రిలీఫ్ విషయం ప్రభుత్వం అప్పుడు ఆలోచిస్తుంది.

1-10 p. m.

(శ్రీ ఠాట్టం (శ్రీ)రామమూర్తి :—ఆ రిపోర్టుకోసము వెయిట్ చేయకుండానే వేరే చర్చలు అంటూ ప్రారంభించారు కాబట్టి ఆ చర్చలను సమగ్రంగా సంపూర్ణంగా సంతృప్తికరంగా వాటిని పరిసమాప్తం చేయడం కోసం ఏదైనా ఆలోచన చేస్తారా? మంత్రిగారికి సంతృప్తి వచ్చింది అన్నారు కాని పత్రికలలో చూస్తే ధారణ కూడా జరుపుతాము అంటున్నారు కాబట్టి అటువంటిది జరుగకుండానే మీరు కమిషన్ రిపోర్టు కోసము వెయిట్ చేయకుండానే దీనిని సంతృప్తికరంగా పరిష్కారం చేస్తారా?

(శ్రీ) జి. రాజారాం :—చర్చలు కొనసాగుతాయి, ఇప్పుడు చర్చలు ప్రారంభించాము. ఈ రోజు కూడా చర్చలు జరుగబోతున్నాయి చర్చల ఫలితంగా ఏదైనా ఎగ్రిమెంటుకి వచ్చినట్లయితే తప్పనిసరిగా దీనిని అమలు పెడతాము.

(శ్రీ) నిహెచ్ రాజేశ్వరరావు :—అవసరమైతే ఇంటెరిమ్ రిలీఫ్ ఆలోచిస్తామని అన్నారు. అవసరము అయితే కాదు ఒక వేళ్ళ కమీషనువారు వైము కోరినట్లయితే తప్పని సరిగా ఇంటరిమ్ రిలీఫ్ ఇస్తామని స్పష్టంగా చెబుతారా?

(శ్రీ) జి. రాజారామ్ :—ఇస్తానని చెప్పడానికి వీలు పడదు. 31-9-79 తేదిలోగా తప్పని సరిగా నివేదిక ప్రభుత్వానికి వస్తుంది అనే ఆశ నాకు ఉంది ఏ కారణం చేతనైనా ఒక వేళ అందక పోయినట్లయితే తప్పనిసరిగా ప్రభుత్వం ఇంటెరిమ్ రిలీఫ్ ఇస్తుంది 30 శాతము వారు అడిగారు. ఒ వేళ 30 శాతము ఇంటరిమ్ రిలీఫ్ ఇస్తే ఫైనాన్షియల్ ఇన్వాల్వ్‌మెంటు 6కోట్లు అవుతుంది. అందుకొరకు ఈ మధ్యన మేము చర్చలు జరుపుతున్నాము. ఒక వేళ ఈ చర్చలు సందర్భంలో ఏదైనా అంగీకారానికి వస్తే చాల బాగుంటుందని నా అభిప్రాయం

Written Answers to Questions (starred)

Supply of Water to Kanigiri tq from Nagarjunasagar

21—

*2288-Q -Sri B Rama subba Reddy (Kanigiri),—Will the Minister for Major irrigation be pleased to state

(a) whether it is a fact that the Chief Minister had promissed on 20-5-78 in a public meeting at Kanigiri of prakasham district that Kansgiri taluq would shortly get waters from Nagarjuna sagar as original assigment,

(b) if so extent of land (in acres) that will be irrigated in Kanigiri taluk due to the supply of water:

(c) whether thhre is any proposal before the Government at present to undertake fresh investigation than the original investigation,

(d) if so, whether the Government are aware if the fact that Kanigiri taluk will not get water, and

(e) the steps proposed to be taken by the Government thereon?

Re Matter under Rule 329 regarding agitation in Tirupati and other places.

A—

(a) No Sir

(b) Does not arise.

(c) If the reference to original investigation is to the II phase alignment in the Joint Project Report of 1954, the same is not being investigated A lower alignment through Ongole, Darsi, Podili, Kanigiri and Kandukur taluks is under investigation to extent the Right Canal beyond Mile 126/0

(d) and (e) Does not arise

L. A Q Postpone from 19-9-78 to 14-2-79

Increase The Strength of Boarders In Government S W. Hostels

518—

*2008 Q:—Sarvasri K.V.Subba Reddy (Nellore) and C V. Sesha Reddy (Sarvepalli) —will the hon Minister for Social Welfare be pleased to state

(a) whether it is a fact that the Government proposed to increase the strength of the boarders in Government Social Welfare Hostels

(b) If so, the percentage of the increase to Scheduled Castes, Scheduled Tribes and Backward classes and

(c) whether there are proposals with the Government now to start hostels for the benefit of economically backward classes, and

(d) if so, the number of hostels contemplated to be started in the current year?

A—

(a) The strength of the boarders in Scheduled Caste, Scheduled Tribe and Backward Class Hostels has been increased in 1978-79.

(b) The percentage of increase is as follows:

Scheduled Caste Hostels	.	14%
Scheduled Tribe Hostels	..	8 3%
Backward Class Hostels	..	36%

(c) No, Sir

(d) Does not arise.

Business of The House

Re· (1) Matter under Rule 329 regarding students agitation in Tirupathi aad other places

Sri S Jaipal Reddy —Sir, we tabled a Notice under Rule 329 of Procedure and Conduct of Business in the A P Legislative Assembly about the students' agitation in Tirupathy to-day.

Mr. Speaker—It will be answered to-morrow.

Sri S Jaipal Reddy —Chief Minister is the Leader of the House. He should make it convenient to be present in the house

Mr. Speaker —He is in the Council.

Sri S Jaipal Reddy —An agitation has brokenout in Tirupathi also The Hindu says "The agitation has brokeout because the Government refused to conduct a judicial enquiry in the incidents at Madanapalli. Hundreds of students have succesfully managed to come Hyderabad They are terribly agitating they are waiting outside the Assembly premises

(శ్రీ పూల సుబ్బయ్య:—15 వందలమంది వచ్చి బయట గేటుదగ్గర ఉన్నారు.

Mr Speaker —The Chief Minister is not here now

(శ్రీ ఎస్. జైపాలరెడ్డి —అధ్యక్షా, మీరు సి.ఎం.గారికి ఫోనులో చెప్పండి

మిష్టర్ స్పీకర్ :—మీరు 329 నోటీసు ఇచ్చారు అది ఆయనకు రిఫర్ చేశాము. ఆయన రేపు ఆన్సరు చేస్తాను అన్నారు. ఆయన కౌన్సిలులో ఉన్నారు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—11/2 కి క్వశ్చన్ అవర్ అయిపోయింది అయిపోయినప్పుడు 329 తీసుకోవాలి. నిన్నకూడా ముఖ్యమంత్రిగారు కౌన్సిలు లోనికి వెళ్ళలేదు ఇక్కడ వారి చాంబరులోనే కూర్చుని ఇంటర్వ్యూస్ చేస్తున్నారు. ఇది ఇంపార్టెంటు ఇష్యూ. తిరుపతి నుంచి స్టూడెంట్సు వచ్చారు. స్టూడెంట్సు బయలు దేరి వస్తున్నారని వేపరులో వచ్చింది మిగతా రాయలసీమ జిల్లానుంచి కూడా బయలుదేరి వస్తున్నారు. ఇటువంటప్పుడు ముఖ్యమంత్రిగారు ఎసంబ్లీలో లేరు కౌన్సిలుకి వెళ్ళారు అనడం బాగాలేదు

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—చాల ప్రమాదమైన పరిస్థితి ఏర్పడింది చాల వందల వేలమంది విద్యార్థులు మీద లాటీ చార్జి చేసి కొట్టి ఇక్కడకు రాకుండా చేయడానికి రైళ్ళను కూడా రాకుండా రద్దు చేయడం ఇంత ఉదంతం ఉంటే ఎసంబ్లీకి చెప్పకుండా ఊరుకుంటే కనీసం ఇక్కడ ఉద్రిక్తత పెరుగుతోంది కాబట్టి అధ్యక్షా తమరు ఒక ఉత్తర్వు ప్రభుత్వానికి ఇవ్వండి. వెంటనే ప్రభుత్వం దెషడ్ చేక్ నోట్ ఆఫ్ ది సిట్యువేషన్. చీఫ్ మినిష్టరుగారు ఇక్కడ లేకుంటే ఆయన వేరే మినిష్టరుని ఆధరైజు చేయవచ్చును. కాని ఈ రకంగా నాన వేస్తే ప్రమాదం వస్తుంది.

(శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు —329 నోటీసు విషయం అట్లా పెట్టండి. విద్యార్థులు ఆందోళనలో ఉన్నప్పుడు 2000 మంది విద్యార్థులు ఇక్కడకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారిని కలుసుకొని తాము మెమోరాండం ఇవ్వడానికి వారు కోరుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు వచ్చి తీసుకోవడం చాల మంచిది.

వారు లేక ఇతర మంత్రులు సిద్ధముగా లేకపోతే స్పీకరుగారికి ఇవ్వడానికి కూడా సిద్ధముగా ఉన్నాము అని వారు అంటున్నారు కాబట్టి స్పీకరుగారు తీసుకోవడం మంచిది పత్రికలలో మనం చూశాము వారు చాల ఇబ్బందులు పడి ఇక్కడకు వచ్చారు, వారిని అర్థము చేసుకోడానికి వారిని సగౌరవంగా కూర్చోపెట్టి శాసన సభ తరపున వారి ఇబ్బందులు వినడం ధర్మం. దయచేసి తమరు తమ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి వారి సమస్యలను ఆలోచించండి.

మిష్టరు స్పీకర్ :— నేను వెళ్ళడానికి నా దగ్గర భోగట్టా ఏమీ లేదు కదా.

(శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :—మేము మనవి చేస్తున్నాము. ఎసంబ్లీకి తమరు అధిపతి అయి ఉన్నారు. ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి కనీసం మీరు అయినా వెళ్లి వారు ఏమి చెబుతారో వింటే మంచిది. వారు విజ్ఞప్తి చేసుకోవడంకోసం వేలమంది 500 మైళ్ళ దూరమునుంచి వచ్చారు. వారి విజ్ఞప్తిని వింటే బాగుంటుంది

(శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :—ఇదే ఇష్యూమీద నేను ఎడ్జర్న్మెంటు మోషను ఇచ్చాను. ఇది చాల ప్రధానమైన విషయం.

మిష్టర్ స్పీకర్ —అది కూడా 329 క్రింద కన్వర్టు చేశాము. ప్రధానమైన విషయము కాబట్టి 329 క్రింద తీసుకుంటున్నాము.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఎడ్జర్న్మెంటు మోషను ఇవ్వడం అర్థము ఇది చాల ప్రధానమైన విషయమని. ఇది విద్యార్థులకు సంబంధించింది. ఇది ఒక చోట ఆగదు. తిరుపతి ఒక్కచోటే కాదు అనంతపురంనుండి వస్తున్నారు. కడపనుంచి వస్తున్నారు. అసలు దానియొక్క పర్యవసానం ఎట్లా ఉంటుందో. ఇది స్ప్రెడ్ అయ్యేపరిస్థితి ఉంది కాబట్టి వెంటనే వారిని కలుసుకోవడం మంచింది. Sir allow me to speak on this issue. The students from Chitoor, Madnapally ....

Mr. Speaker :—You are repeating the same thing, unless you enlighten me on the other point, I will not allow.

Sri Poola Subbaiah :—I am enlighting new issues.

(Interruptions)

(శ్రీ గొతులచ్చన్న —కొన్ని వేల మంది విద్యార్థులు వారి సమస్యల గురించి ఇక్కడికి ఒక కార్యక్రమం తీసుకువచ్చినప్పుడు ఆ మంచిచెడ్డలు విచారించడానికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి లేకపోవడం విచారకరం. అటువంటి విషయంలో ముఖ్యమంత్రి తప్పనిసరిగా వుండాలి. వారు లేకపోయినా వెంటనే ఈ చర్య తీసుకుంటాము, కష్టసుఖాలు వింటాము అని చెప్పలేని స్థితిలో మంత్రివర్గం ఉంటే శాసనసభ జరుగుతున్నప్పుడే ఇలా ఉంటే వట్టిపైములో ఎట్ల ఉంటుంది. శాసనసభ జరుగుతున్నప్పుడు మేము బాధ్యతగా ఈ పని చేస్తున్నామని చెప్పలేని

స్థితిలో మంత్రి వర్గం ఉంటే అధ్యక్షా, మీరైనా చూడాలి. మిమ్మల్ని చూడమని అడగడంలో న్యాయం ఉంది.

మిస్టర్ స్పీకర్ —ఇప్పుడు ఇక్కడ శాసనసభ జరుగుతున్న.....

(శ్రీ గౌతు లచ్చన్న :—శాసన జరుగుతున్నదనే వచ్చారు, లేకపోతే వచ్చేవారు కాదు. (అంతరప్షన్స్)

(శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) -విద్యార్థులు ఎక్కడ నుండి వచ్చారు అనేది కాదు. ఒక సమస్య మీద రెండు నెలలుగా దేశంలో విద్యార్థిలోకంలో అల్లరి జరుగుతున్నప్పుడు వారు వచ్చినప్పుడు కేవలం లాటీచార్జీతో, తుపాకులు కాల్చడంతో, మాములు సాంప్రదాయాలనే పేరుతో చేస్తే మాత్రం పరిష్కారంకాదు పరిస్థితులను మరింత అధ్వాన్నం చేస్తుంది. అటువంటి సమస్యలు రావడం మొదటిసారి కాదు ఇదివరలో చాలా వచ్చాయి. భవిష్యత్తులో కూడా వస్తాయి వచ్చినప్పుడు ప్రజాతంత్ర పద్ధతిలో వాటిని డీల్ చేయాలి. ముఖ్యమంత్రిగారు ఏ పనిలో ఉన్నా దానిని తాత్కాలికంగా వాయిదా వేసి వారి డిలిగేట్సును కలిసి మాట్లాడటం మంచిది. అది చేసేట్లు మీరు వెంటనే చేయండి. కబురు పెట్టండి. వాయ కనక లేకపోతే ఆ పని జరిగే వరకు శాసనసభను కూడా తాత్కాలికంగా వాయిదా వేయండి.

(శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి) :—విద్యార్థులు మేము ఫలానా అప్పుడు వస్తున్నాము. మైము ఇవ్వాలని ముఖ్యమంత్రిగారికి తెలిపారో లేదో నాకు తెలియదు. ముందుగా నోటీసు ఇవ్వకుండా ఉన్నట్లయితే గౌరవ సభ్యులు కంగారుపడి ఒక ముఖ్యమంత్రిపై అటువంటి ఆరోపణలు, అవనిందలు చేయడం మంచిది కాదు. (అంతరప్షన్స్)

లచ్చన్నగారూ నేను మాట్లాడుతున్నప్పుడు మీరు అలా మాట్లాడ కూడదు. అది గౌరవం కాదు మేము మాట్లాడకూడదా? (అంతరప్షన్స్)

మీరు మైనారిటీలో ఉన్నా, మెజారిటీలో ఉన్న మేము మాట్లాడకూడదనే ధోరణి ఉండడం సభ్యత కాదు, మేము మాట్లాడుతున్నప్పుడు మీరు కూర్చోవాలి. మేము మెజారిటీలో ఉండి కూడా మీరు మాట్లాడుతుంటే తలవంచుకొని కూర్చుంటున్నాము. మీరు మైనారిటీలో ఉండి అల్లరి చేస్తున్నారు. నేను మాట్లాడుతుంటే మీరు గౌరవం చూపించాలి. (అంతరప్షన్స్)

(శ్రీ జి. రాజారాం :—అధ్యక్షా...

(Interruption)

10.05 a.m. Mr Speaker — It this is the state of things, I am going to adjourn the house for 10 minutes.

(Then the House adjourned at 10-05 a.m.)

(The House reassembled at 10-25 a.m.)
(Mr. Speaker in the Chair)

(శ్రీ జి. రాజరాం:—ఇధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు విద్యార్థులు చాలా దూరము నుండి వచ్చారని, వారిని ముఖ్యమంత్రిగారు కలుసుకోవలసిన అవసరం ఉందని సెలవిచ్చారు. నేను ఒక మాట మనవి చేద్దామని లేచి యుంటిని. కాని దురదృష్టవశాత్తు కొంత విపరీతంగా పరిస్థితులు జరిగిపోయాయి. నేను పోలీసు ఆఫీసరుతో ఇప్పుడే వెరిఫై చేశారు. ఒక 500 మంది విద్యార్థులు బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో దిగారని వారు మక్దుమ్ భవన్‌లో ఇంకా టిఫిన్లు తీసుకుంటున్నారని, ఇంకా కొంత మంది మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో వచ్చారనే వార్తలు వచ్చాయి, అంత దూరము నుండి విద్యార్థులు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు వారిని కలవకపోవడం అన్న సమస్య లేదు, ముఖ్యమంత్రిగారు ఇప్పుడు శాసన మండలిలో ఉన్నారు వారి బిజినెస్ అక్కడ ఉంది. అది వదలివేయడం అక్కడ సభాహక్కులకు భంగము అవుతుంది కాబట్టి వారు బిజినెస్ అయిపోగానే వస్తారు. ఇక్కడ వారు సమాధానం చెప్పేది కూడా ఉంది ఇక్కడికి వస్తున్నారు దాని కంటే మొదలే వారి ప్రతినిధులను కొంత మందిని నేను కలుసుకుంటానని వారు అంటున్నారు. 5, 10 మంది విద్యార్థుల ప్రతినిధులు వారిని కలుసుకొనే దానికి ఏర్పాట్లు చేస్తున్నామని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—బాగానే ఉంది, కాని ముఖ్యమంత్రిగారు ఇక్కడికి వచ్చేవరకు మేము కూడా ఈ మోషన్‌ని మూవ్ చేయము. వారు ఇచ్చిన తరువాత మొట్టమొదటగా మూవ్ చేయనివ్వండి, వారిని సమాధానం చెప్పనివ్వండి. తరువాత ప్రతినిధులు వస్తారు వారిని కలువమనండి.

మిష్టర్ స్పీకరు:—వచ్చిన తరువాత. . .

భాట్టం శ్రీరామమూర్తి :—వచ్చినప్పుడే. మా మోషన్ ఎలాగూ ఉంది 329 క్రింద, మీరు ఎడ్మిట్ చేశారు.

మిష్టరు స్పీకరు —వారు స్టేటుమెంటు ఇవ్వగలరోలేదో! He is prepared to meet the delegation.

(శ్రీ గొతు లచ్చన్న —ఇట్లాంటి అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు అటు కౌన్సిలు, ఇటు అసెంబ్లీ చూడడానికి ఇబ్బంది లేకుండా ఒక ఉప ముఖ్యమంత్రిని వేయమని తమరు దయచేసి ఒక సలహా ఇవ్వండి. అప్పుడు అటూ ఇటూ కూడా పని జరుగుతుంది.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం):—329 క్రింద ఇలాంటి మోషన్ వస్తుందని గవర్నమెంటులో ఉన్నటువంటి ఎక్స్‌పీరియన్స్‌డ్ ఎడ్మినిస్ట్రేటివ్ లెజిస్లేటర్సు ఏంటిసిపేట్ చేయకుండా ఉన్నారు అంటే ఆశ్చర్యపడవలసినదే. Any experienced administrator would certainly anticipate this motion ఈ రోజు ప్రొద్దునే పేపరులో వస్తుందని ఏంటిసిపేట్ చేసి ఉండాలి. అంతకు

ముందే వారు ఏంటిసిపేట్ చేయడానికి వారికి పోలీసు భోట్టా కూడా ఉంటుంది. తెల్లవారితే పేపర్లలో ప్లాష్ అవుతుంది. అసెంబ్లీలో ఈ క్వశ్చన్ రెయి అవుతు ది అనేటటువంటి ఏంటిసిపేట్ చేసి 329 క్రింద ఆన్సర్ చేయవలసిన బాధ్యత గవర్నమెంటుపైన ఉంది. దీనిని జాప్యము చేయడం సబబు కాదు ప్రతిపక్షములో కాంగ్రెసు (ఐ) వారు ఉన్నారు. స్టీఫెన్ మా స్థానములో ఉంటే ఈ ప్రశ్నను లేవదీయకుండా ఉండే వాడా? ప్రతి ఒక్కరూ లేవదీసే వాడే కదా!

మిస్టరు స్పీకరు —లేవదీసేదానికి తప్పేమీ లేదు.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి —అందుకోసమే 329 క్రింద రేపటి వరకు వాయిదా అడగడం అంటే దాని ఇంపార్టెన్సు పోయింది .. .. The importance of 329 is lost if it is postponed కనుక ఆలస్యమైనా దీనికి ప్రభుత్వం జవాబు చెప్పాలని నేను విన్నవిస్తున్నాను.

మిస్టరు స్పీకరు —329 స్టూడెంట్ అన్ రెస్టు మీద ఇచ్చారు అది రేపే కాని, ఇప్పుడు కాని, అది వేరే. విద్యార్థులు ఇక్కడికి వచ్చారన్నది నూతనమైన సంగతి అది నాకు తెలియదు విద్యార్థుల ఆందోళన మీది ఎడ్మిట్ చేశాము. వెంటనే ముఖ్యమంత్రిగారికి పంపించాము. అయన రేపు ఆన్సర్ చేస్తారు అనుకున్నాము. విద్యార్థులు ఇక్కడికి రావడం అన్నది నూతనమయిన విషయం. నేను మామూలు ఆందోళన అంటే he will be able to answer అనుకున్నాను. వారు వచ్చే సంగతి మనము ఎప్పుడో ఏంటిసిపేట్ చేస్తాము. విద్యార్థుల ఆందోళన ఒక భాగము. అది రేపు చర్చిస్తాము అనుకున్నాము. తమరు చెప్పేంతవరకు నాకు కూడా తెలియదు ముఖ్యమంత్రిగారి దగ్గరకు మంత్రిగారిని పంపించాము. వారేమైనా డెలిగేషన్‌కు రిసీవ్ చేసుకోడానికి వీలు ఉంటుందేమోనని లచ్చన్నగారు అడిగితే పంపించాము. "I am prepared to receive the delegation" అని వారు చెప్పారు. ఆయన డెలిగేషన్‌ను మీట్ చేసి 11—00 గంటలకు వచ్చిన తరువాత 329 క్రింద సమాధానం చెప్పగలరేమో అడుగుదాము.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి.—329 క్రింద ఈ రోజే ఆన్సరు చేయకపోతే దీని ఇంపార్టెన్సు పోతుంది.

(శ్రీ జి. రాజారాం —విద్యార్థి బృందముతో కలిసిన తరువాత వారు ఎలాగైనా గవర్నరు గారి ప్రసంగానికి సమాధానం చెప్పబోతున్నారు. ఆ సందర్భములో ఈ విషయం కూడా వారు చెప్పవచ్చు.

Mr. Speaker:—Apart from that, 329 shall be answered. డెలిగేషన్‌ని మీట్ చేయనివ్వండి. మీట్ చేసిన తరువాత వారిని తృప్తిపరచగలరో, తృప్తి పరచలేరో అనేది కూడా మనము ఆలోచించుకోవాలి.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి.— ముఖ్యమంత్రిగారు వచ్చేవరకు మా 329 మీద మేము వెనక్కు వెడతాము.

మిస్టర్ స్పీకర్:—ఇప్పుడు 329 తీసుకోవడం లేదు

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—వారు వచ్చిన తరువాత ఎంతవరకు చెప్ప గలిగితే అంతవరకు చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్.—అదే తమకు మనవి చేశాను. నేను వారిని అడుగుతాను. 329 క్రింద ఎంతవరకు చెప్పగలరో చెప్పమంటాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—వారు వచ్చాక దయచేసి కాస్త మమ్మల్ని చెప్పనీయండి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—రాజారామ్‌గారు ఒక ప్రకటన చేశారు. వెళ్లిచూస్తే వారు యిక్కడ లేరు. వారు ముక్తుం భవన్‌లో టిఫిన్ చేస్తున్నారు అన్నారు.

Mr Speaker:—It seems that the Chief Minister told that he was prepared to recive the dalegation.. .

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—అసెంబ్లీ చుట్టూ 144 సెక్షన్ పెట్టి జవాన్ని ఎవరిని రానీయకుండా స్టూడెంట్స్ రాలేదు అని చెప్పడం ఏమిటి?

శ్రీ వి. శోభానాద్రీశ్వరరావు:—అసలు విషయం అర్థం చేసుకోవడం లేదు. జుడిషియల్ ఎంక్వయిరీ చేస్తే అటువంటి గల్లంతు లేకుండా పోతుంది గదా?

శ్రీ పూల సుబ్బయ్య:—గతంలో అడిషనల్ వెట్ లాండ్ రెవెన్యూ విషయంలో రైతులందరు వచ్చినప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు లేరు లేనప్పుడు అక్కడ....

Mr. Speaker:—Let us await the arrival of the Chief Minister. He is in the Council. He said that he would meet the delegation Why did you bring it again? He is busy in the Council అయన రావాలి గదా?

శ్రీ పూల సుబ్బయ్య:—ఇంత చర్చ జరుగుతూ ఉంటే ముఖ్యమంత్రి గారికి తెలియకుండా ఉన్నదా?

re Raid on the house of Sri Rama Sarma Ex-M.L.A., by the Tahsildar, Devarakonda

MATTER UNDER RULE 329

Re: Raid on the House of Sri Rama Sarma Ex-M L A by the Tahasildar Devarkonda.

Mr. Speaker —Yesterday, a notice was given under Rule 329 of the Assembly Rules, regarding the raid of the house of Sri Rama Sarma Ex-M.L.A., and was taken up

The Members raised about the coercive process being resorted to for the collection of Land Revenue and loans etc , The Minister for Revenue gave me the file to-day and I have gone through I find from the file that the wireless message was sent to the Collector on 12-2-1979, directing that coercive procedure should not be resorted to for the collection of Land revenue, loan etc , till the end of April 1979 and the process if any initiated need not be pursued regarding the collection of land revenue, and a Memo was issued, No 289/N2/79-1, dated. 24-1-1979, directing the Collectors, that they can extent the period for collection at their discretion whenever necessary in consultation with the local Legislators and Members of Parliament upto the end of April 1979

It is thus clear, that this Memo was issued well in advance to the address delivered by the Governor.

(interruption)

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— గవర్నరు అడ్రస్ 7వ తారీఖున గదా ?

Instructions were given on 12-2-79

Mr Speaker.— Original message was on 12- -79 .

(శ్రీ జి రాజారామ్ — 24-1-79న యిస్యూ అయింది.

Mr Speaker .— The original wireless message was sent on 12-2-79 and the original memo was sent on 24-1-1979

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—రెవెన్యూ మినిస్టర్ గారు మేము యిచ్చినప్పుడు గవర్నర్ అడ్రస్ కంటె పూర్వమే యిచ్చారు అని చెప్పారు. 24-1-79న కలెక్టరుగారు తమ డిస్ట్రిక్షన్‌పైన స్థానిక శాసనసభ్యుల, పార్లమెంట్ సభ్యులతో సలహా సంప్రతింపులు చేసి ఏప్రిల్ వరకు పొడిగించుకోవచ్చు కలెక్టరుగారు మమ్ములను సంప్రదించలేదు మంత్రిగారు మాకు ఆ జి. ఓ. కాపి పంపించాలి పంపించ లేదు. ఫ్లస్ పంపించాము అంటున్నారు పంపించి ఉంటే ఆ విషయంలో మేము యింత ఆందోళన కాకుండా కలెక్టరుతో సంప్రదించే వాళ్ళము శాసన సభ్యులతో సంప్రతించవలసిన జి. ఒ విషయంలో శాసనసభ్యులకు వ్యక్తిగతంగా తెలుపలేదు దానిని గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు,

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి — 13-2-79వ చేదీన మా బనగానపల్లిలో ఒక ఎద్దు, ఎనుము జప్తు చేసి తీసుకుపోయారు రసీగు కూడ తీసుకు వచ్చారు. వారు చెప్పిన దానికి జరుగుతున్న దానికి ఎంత వ్యత్యాసం వున్నదో దీనివల్ల అర్థం అవు తున్నది.

I have a receipt Sir, issued by the V. M., of Banaganapalli on 13-2-79.

(The receipt was handed over to the Hon'ble Speaker)

13-2-79వ తేదీన ఒక రైతుకు యిచ్చినది.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి -మేము అడిగినప్పుడు వైర్ లెస్ మెసేజ్ గవర్నరు అడ్రస్ డెలివర్ కాకముందు కలెక్టరుకు పంపించాము అని చెప్పారు.

It is a clear case of breach of privilege

Mr Speaker.—No, No.

Sri S Jaipal Reddy —The Reveune Minieter tried to mislead the House.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు —మొన్న సాయంత్రం పంపించి ఉంచే నిన్న ఉదయానికే మరచిపోతారా?

Sri S. Jaipal Reddy —He has tried to mislead the House Sir.

మిష్టర్ స్పీకర్:-వైర్ లెస్ మెసేజ్ పంపించినది 12-2-79.

Sri S Jaipal Reddy'— He tried to mislead the House He gave us to understand specifically that the Wire-less message was issued before the Governor's address The question is

మిష్టర్ స్పీకర్.-నాకు యిచ్చిన డాక్యుమెంట్స్‌లో మాత్రం....

Sri S, Jaipal Reddy —This issue came up for consideration yesterday but the message was delivered day before yesterday. Then the Minister should have information yesterday itself, that the message was delivered. On the contrary, he gave us to understand that the message was delivered before the Governor's address.

(శ్రీ గౌతు లచ్చన్న : — ఇందులో రెండు సమస్యలు ఉన్నాయి. ఎప్పుడు వైర్ లెస్ మెసేజ్ యిచ్చారో చెప్పండి అంటే నాకు తేదీ జ్ఞాపకం లేదు అన్నారు. ఇవ్వాళ తమకు యిచ్చిన డాక్యుమెంట్స్‌లో 12వ తేదీన యిచ్చా రని తమకు ప్రాత పూర్వకంగా తెలియజేశారు ఒక రోజు ముందు యిచ్చిన వైర్ లెస్ మెసేజ్ ఆ మరుసటి రోజు శాసనసభలో అడిగితే జ్ఞాపకం లేదని చెప్ప గలిగిన పరిస్థితి ఎంత విచిత్రకరమైనదో మీరే ఆలోచించాలి. 24-1-79న యిచ్చాము అని చెపుతున్నది జప్తులు, ఆబరదస్తీలు కొనసాగించేటందుకు హైమ్

పెంచడానికి. 12వ తేదీ జప్తులు చేయకుండా వైర్ లెస్ మెసేజ్ యిచ్చాను అన్నారు. గవర్నరుగారు ఉపన్యాసం చేశారు అని చెప్పబడుతున్న ఉపన్యాసంలో యిటువరకే మెసేజ్ యిచ్చారు జప్తులు జరగవు. కొయర్సెవ్ పద్ధతులు జరగవు అని. తీరా అడిగితే 12వ తేదీ అన్నారు. సభను మిస్‌లీడ్ చేయడమే కాకుండా ప్రజలను కూడ మోసం చేయడం అవుతోందా కాదా అని అడుగుతున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — జనవరిలో ఏ మెమో యిచ్చారో అది సర్కులేట్ చేసి టేబిల్ మీద పెట్టించండి. సభా హక్కుల క్రింద ప్రివిలేజ్ మోషన్ పెడతాము. అది ఆడ్మిట్‌చేసి చర్చించండి. రెవెన్యూ మంత్రిగారు చెపుతారు. వారి మాట వినండి. మా మాట వినండి. ఏది బాగా ఉన్నది అనుకుంటే దానిమీద రూలింగ్ యివ్వండి.

10-40 a.m.

(శ్రీ పి సుందరయ్య —అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మాటర్, రెవిన్యూ మంత్రిగారు ఇప్పుడు యిక్కడ లేరు. ఆయనకు చాలా పనులు వుండవచ్చు. లేకపోతే కౌన్సిల్ నాకు చూపవచ్చు. నిన్న ఆయన చేసిన స్టేట్ మెంట్‌కు ప్రత్యేక విరుద్ధంగా మీవద్ద ఫైలు వుంది 24-1-79న యిచ్చారని, ఆ తరువాత, మీ ఫైలులో వుందో లేదో, లేక మీరు చదువలేదో నాకు తెలియదుగాని, రెండునెలలు మామూలుగా వసూలుచేసే దానికంటే రెండు నెలలు, ఆయా జిల్లాలోని పరిస్థితులను బట్టి పొడిగించడానికి యిచ్చాము తప్ప ఏప్రిల్ నెలాఖరువరకు అని కూడ మేము చెప్పలేదు అన్నారు. నల్గొండకు ఒకరకంగా, నెల్లూరుకు ఒకరకంగా మరొక జిల్లాకు మరొకరకంగా, ఏ జిల్లాకు ఆ జిల్లాకు రెండు నెలలు అదనంగా - ఇదివరకు వున్న ఫైములకు మించి - మీ డిస్కషన్‌ను వుపయోగించి, ఎం.ఎల్.ఎస్‌ను కన్‌సల్ట్‌చేసి చెయ్యమన్నారు. ఇది అందులో వుందా, లేదా ?

మిస్టర్ స్పీకర్ —వుంది

(శ్రీ పి. సుందరయ్య —వుంది, మీరు చదువలేదు, సంతోషం. తరువాత 24 నుంచి ఏమి చేశారనే సంగతి కాదు ; గవర్నరు స్పీచ్ 7వ తేదీన యిచ్చారు. గవర్నరు స్పీచ్ 7వ తేదీన యివ్వాలని కాబినెట్ ఎప్పుడు ఫైనలైజ్ చేసిందో అది మాకు తెలియదు. ఆరవ తేదీ రాత్రి పన్నెండు గంటలకు చేశారో, ఏడవ తేదీ వుదయం 9 గంటలకు ముందు చేశారో అది మాకు తెలియదు. కాని, దానిలో వున్న దేమంటే - ఏప్రిల్ నెలాఖరువరకు ఎక్‌స్టెండ్ చేస్తున్నాం అని, తెలుగులో ఏమి వుంది ? తెలుగు రానివారు చాలామంది వున్నారనుకోండి మన డిపార్టుమెంట్సులో, మంత్రులతోసహా, తెలుగు చూసుకోరు, ఎందుకంటే శాసనసభలంటే గౌరవం లేదు కాబట్టి యిష్టం వచ్చినట్లుగా చేయవచ్చు. మన దురదృష్టవశాత్తు ఇంగ్లీషులో వచ్చినదే వేదవాక్యంగా చదువుకోమని చెప్పే పనికిమాలిన కాన్‌స్టిట్యూషన్ మనకు వుంది. తెలుగులో వచ్చిందే అథారిటేటివ్ టెక్స్ట్ అని వుంటే కొంచెం జాగ్రత్తగా వుండేవారు ఎక్స్‌టెన్షన్ అన్నారు. ఎక్స్‌టెన్షన్ అంటేఈ లోపల నిర్బంధం చేయమనిఅర్థం కానేకాదు.ఈ లోపలపన్నులు వసూలు

కాకపోతే, కట్టనివారిపై నిర్బంధం చేయమని ఎక్కడా లేదు ఏప్రిల్ దాటిన తరువాత, అప్పటికీ కట్టకపోతే అప్పుడు జప్తులు చేయమనిగాని, ఈ లోపల చెయ్యమని అర్థం కాదు. ఈలోపల గనుక చేసినట్లయితే, ఎందుకు చేశారని చర్య తీసుకోవచ్చు. ముఖ్యమంత్రిగారు - 5వ తేదీన భీమవరంలో, యిటువంటి హరాస్ మెంట్ జరుగుతున్నదని అక్కడి రైతులు వచ్చి చెప్పుకున్నప్పుడు, అక్కడికక్కడనే కలెక్టరును పిలిచి, చీవాట్లుపెట్టి, నువ్వు యీరకంగాచెయ్యడానికి వీల్లేదు, ఏప్రిల్ నెలాఖరువరకు వాయిదా వేశాము అన్నారు. వాయిదా చేశారా, ఎక్స్టెన్షన్ యిచ్చారా అనే సంగతి వుంది, అది తరువాత చూద్దాం. దానిపై వైర్ లెస్ మెసేజి పంపించవలసిన అవసరం వుందా లేదా? 5వ తేదీన వైర్ లెస్ మెసేజి పంపించాలని, పత్రికలన్నింటిలో, భీమవరంలో ముఖ్యమంత్రిగారు చెప్పింది అన్ని పత్రికలలో వచ్చినప్పుడు, హరాస్ చేయవద్దని, ఏప్రిల్ నెలాఖరుదాకా వాయిదా వేశామని వచ్చినప్పుడు, పన్నెండవ తేదీన వైర్ లెస్ మెసేజు పంపించామని చెబుతున్నారు. మీరు చదివి చెప్పండి. ఇప్పుడు వున్న టయిముకుమించి రెండునెలలు అదనంగా ఎక్స్టెన్షను యిచ్చామని అన్నారా, లేక యింకేవిధంగా అన్నారు? ఆ ఆర్డరు ఏ తారీఖున, ఎప్పుడు యిచ్చారో చెప్పండి. 21-1-79న ఏప్రిల్ దాకా అన్నారు. ఆ తరువాత, ఎప్పటినుండి రెండు నెలలు అని క్లారిఫికేషన్ ఇచ్చారు. అది మీవద్ద వున్న ఫైలులో వుందో, లేదో చెబితే అది వాస్తవమా కాదా అనేది కూడా తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్ :—నిన్న యిచ్చిన దానిపైనే నావద్ద వున్నది

(శ్రీ) పి. సుందరయ్య :—పన్నెండవ తేదీన వైర్ లెస్ మెసేజి యిచ్చామన్నారు. ఎప్పుడు యిచ్చారో సైము ఏమైనా ందులో వున్నదా ?

మిస్టర్ స్పీకర్ :—సైము లేదు, డేటు వుంది అంతే.

(శ్రీ) పి. సుందరయ్య :—12వ తేదీన సాయంత్రం యిచ్చారనుకుంటున్నాము.

Sri S Jaipal Reddy :—Let the House Committee go into the matter, Sir. I am prepared to prove my allegations.

(శ్రీ) పి. సుందరయ్య :—నా పాయింట్ ఒకటే కౌన్సిల్ ఎప్పుడు వెళ్లింది అయినకు ? 12వ తేదీన వెళ్ళివుండాలి, లేక ఒకరోజు ముందు వెళ్లివుండాలి. దానిపైనే వైర్ లెస్ మెసేజి పంపించారు అనుకుంటే సంతోషమే. ఆ విధంగా మా కౌన్సిల్ వెళ్లిన తరువాత 12వ తేదీన హరాస్ చేయకండి, రేపు అసెంబ్లిలో గొడవ వస్తుంది అని మెసేజి పంపించి వుంటే, 13వ తేదీన ఉదయం 10 గంటలకు అసెంబ్లిలో వచ్చినప్పుడు వైర్ లెస్ మెసేజ్ నిన్న పంపించాము, మీ ప్రశ్న వచ్చిన తరువాతనే పంపించాము, అంతవరకు ఏమి జరిగినా, ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికి హరాస్ మెంట్ జరుగుతున్నదని తెలిసి, కంగారుపడి చేశాను, అని ఆ రకంగా

చెప్పివుంటే, యీ సమస్య వచ్చివుండేది కాదు. కాని, వారు 'నాకు జ్ఞాపకం లేదు' అన్నారు అంత మతిమరుపు గలిగినవారు మంత్రులుగా వుండడం న్యాయమా ? అని యింకో సమస్య వస్తుంది, అది వదిలెయ్యండి, మా పాయింట్ ఏమిటంటే—శాసనసభలో యిట్టం వచ్చినట్లుగా, అప్పటికి ఏది అవసర మైతే ఆ రకంగా చెప్పి వెళ్ళే మంత్రులు—వారికి మెజారిటీ వుంది కాబట్టి, అటువంటి వారు ఎంత కాలమైనా వుండవచ్చునని అంటే మేము చెప్పగలిగింది ఏమీ లేదు, మన కాన్స్టిట్యూషన్ ప్రకారంగా—కాని, యిది గ్రాస్ బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది అంతేగాక, నిన్న మాకు చెప్పింది ఏమిటి ? 'రేపు చెబుతాను' అని. వారు గనుక యిక్కడ వుండి వుంటే—ఏమయ్యా బుద్ధిమంతుడు గారూ, నిన్న యీమాట అని యివాళ ఏమి చేస్తున్నావు ? అని అడిగే వాళ్లము . .

(శ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి) :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్.

(శ్రీ పి. సుందరయ్య :—ఐ యామ్ నాట్ యీల్డింగ్. ఒక మనిషి మాట్లాడుతున్నప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేకుండానే, అడ్డుపడడం కోసం ఎవరు రెయిజ్ చేసినా మీరు ఎలవ్ చేయగూడదు.

If anybody wants to make an interruption, I am prepared to yield But in the name of point of order, without having any point of order, if anybody wants to interrupt my speech, I am not going to yield

Mr Speaker ,—He is raising a point of order,

Sri P Sundarayya —If there is no point of order, what action you are going to take against him ? Whenever a Member wanted to stop the proceedings, he is getting up and raising a point of order without any point I request the Speaker to stop this fashion either from the ruling party sid or from the opposition side

(శ్రీ కె సత్యనారాయణ (కారటాల) :—ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు మేము లేచి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే అవకాశం యిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—సుందరయ్యగారూ. వారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో విందాము

(శ్రీ ఆర్. వెంగారెడ్డి .—329 క్రింద ఒక గౌ. సభ్యుడు డిస్కస్ చేస్తున్నప్పుడు...

మిస్టర్ స్పీకర్ .—ఇది 329 క్రింద కాదు. ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేదు, దయచేసి కూర్చోండి.

Unless any Rule of the Procedure is violated, you cannot raise a point of order.

(శ్రీ పి, సుందరయ్య — అధ్యక్షా, మీరు ఒక విషయం అమలు జరపాలి. ఒక సభ్యుడుమాట్లాడుతున్నప్పుడు,మరొక సభ్యుడులేచి ఇన్ ఫరిమేషన్ కావాలన్నా,

మరొక దానికైనా లేచినప్పుడు మాట్లాడుతున్న సభ్యుడు ఆయన కూర్చోవాలా, అది వినాలా అని ఆలోచించి కూర్చోవడం, కూర్చోవకపోవడం జరుగుతుంది, అట్లాగాకుండా ఒకరు మాట్లాడుతున్నప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని ప్రతిసారి (లేవ దీస్తూ) ఇంటరప్ట్ చేస్తూవుంటే శాసనసభ జరగడం కష్టమై పోతుంది.

(శ్రీ జి. రాజారాం — అపోజిషన్ వారే ఎక్కువగా పాయింట్ ఆఫ్ ఆర్డర్సు లేవదీస్తూ వుంటారు

(శ్రీ యన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) — అపోజిషన్ వారు లేవదీస్తారు, అది మా హక్కు,

మిష్టర్ స్పీకర్ — నేను ఒక విషయం క్లారిఫై చేయదలచుకున్నాను. నేను దయచేసి అందరికీ చెబుతున్న దేమంటే Whenever any rule of procedure is violated, then only you can raise a point of order. రూల్ ఆఫ్ ప్రొసీజర్ వయొలెట్ చేసినప్పుడు మాత్రమే పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయాలి అందరూ యీ విషయం గమనించాలని మనవిచేస్తున్నాను. 10 50 a.m. రూల్స్, ప్రొసీజర్ వయొలేట్ అయినప్పుడు మాత్రమే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయాలి, లేకపోతే యిలా మీదట నేను ఎలవ్ చేయనని మనవిజేస్తున్నాను

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు.— మేము యూజ్ చేస్తున్నాం, వారు మిస్‌యూజ్ చేస్తున్నారు.

(శ్రీ ఎస్, జయపాల్ రెడ్డి —మేము పాయింట్ ఆఫ్ ఆర్డరును మిస్‌యూజ్ చేయలేదు.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి — ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్—

మిష్టర్ స్పీకర్ — దయచేసి కూర్చోండి.

(శ్రీ గొతు లచ్చన్న:— పాయింట్ ఆఫ్ ఆర్డరు రైజ్ చేసే అవకాశాన్ని ఉపన్యాసాలను అడ్డు పెట్టడానికి ఉపయోగించకూడదని అన్నారు. ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా చేస్తే తప్ప ఎవరైనా పాయింట్ ఆఫ్ ఆర్డరు ఉందని నమ్మి రైజ్ చేసినప్పుడు మీరు తరువాత లేదని రూలింగు ఇచ్చిన త మాత్రంచేత దుర్వినియోగం చేసారనడం న్యాయం కాదని నా మనవి.

మిష్టర్ స్పీకర్ — అనుభవం మీద చెబుతున్నాను. దురుద్దేశమా సదుద్దేశమా అనేది వారి హృదయాలలోనికి ప్రవేశించే శక్తి నాకు లేదు. చెప్పే దానిని బట్టి నేను అర్థం చేసుకోవాలి.

(శ్రీ గొతు లచ్చన్న:— చెప్పినప్పుడు తమరు విని అది తప్పని ఇకముందు చెప్పవద్దని అనవచ్చు. అది వేరు.

(శ్రీ పి. సుందరయ్య — ప్రొసీడింగ్సు జరగాలంటే అందరూ ఒకే సూత్రమైనా అవలంబించాలి లేదా. వారి ఇష్టం వచ్చినట్లు వారు, వీరి ఇష్టం

వచ్చినట్లు వీరు పోకూడదు. నేను ముగిస్తాను, రివెన్యూ మంత్రిగారు ఇక్కడ చెప్పిన దానికి ఈ రోజున ఇక్కడ ఫైలులో ఉన్న దానికి చాలా తేడా ఉంది. నిన్న ఈ సమస్యపై రభస జరిగింది కనుక ఈ రోజు కూడా జరుగ తుందని వారు వూహించుకుని ఉండాలి. శాసన సభకు పుర్యాద చూపకుండా మీకు ఈ పని అప్పగించినప్పుడు మీరు ఎగిరి కాకుండా ఉండ వలసింది ఆయన ఉంటే ఏమి సమాధానం చెప్పుకునే వారో. ఎ పాలజీ చెప్పుకునే వారో, ఏమో. ఆయన తరపున మీరు అపాలజీ చెప్పడంలో అర్థం లేదు కదా. ఇది క్లియర్ బ్రీచ్ ఆఫ్ పిరివిలేజి చేసారని నా ఛార్జి మేము మోషన్ ఆఫ్ ప్రివిలేజి ఇస్తున్నాము. వారు సమాధానం చెప్పుకోడానికి రావాలి

మిస్టర్ స్పీకర్ — నేను క్లారిఫై చేస్తాను. నాకు వచ్చిన రికార్డు బట్టి లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులైన ప్రగడ కోటయ్య గారు 8-2-79 తేదీ నాడు ఎక్కడనో కాటిల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు కంప్లయింట్ చేసారు దానిపై 9వ తేదీన డిపార్టుమెంటల్ ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వాలని పంపారు. తరువాత డిపార్టుమెంటువారు "Under Section 14(a) of the A.P. Revenue Recovery Act, the following cartiles s h a ll n o t b e restrained . అని నోటు వ్రాసి పంపారు. మంత్రిగారు ఎగిరి కాకుండా కాయర్సివ్ మెథడ్స్ స్టాప్ చేయాలని 12 వ తేదీన పంపారు. అది నావద్ద ఉన్న విషయం.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —పాయంట్ ఆఫ్ ఆర్డర్ అనేది ఈ ప్రక్క నుంచి రైజ్ చేయడానికి ఎంత హక్కు ఉందో ఆ ప్రక్క నుంచి రైజ్ చేయడానికి కూడా అంతే హక్కు ఉంది. ఎవరైనా పాయంట్ ఆఫ్ ఆర్డరు రైజ్ చేసినప్పుడు ఈల్డ్ కాను అని నేనైతే అనను. వారి మాట విని తమరు తీర్పు ఇవ్వాలి. ఈ ప్రివిలేజిచేస్తున్నారని అనుకుంటే దానిని ఎట్లా కర్బ్ చేయాలి. వార్నింగ్ ఇస్తారా, ఎడ్మానిష్ చేస్తారా అటువంటి మెంబర్ను అనేది వేరేవిషయం తమరు ఆలోచించి చేయవచ్చు. పాయంట్ ఆఫ్ ఆర్డర్ అనేది రైజ్ చేయడానికి పీలు లేదని అంటే ఆ రకంగా స్వీపింగ్గా చెబితే ప్రతిపక్షానికి ఉండే మొత్తం హక్కును నీళ్ళు కార్చడానికి సిద్ధపడినట్లు అవుతుంది.

If you want to curb it, do it in every case whether it is Ruling party or opposition. I entirely agree with your decision. We will abide by your decision But allow us to raise the point of orders whenever we find it necessary

(శ్రీ ఎమ్ వెంకయ్య నాయుడు — ఏ ప్రొవిజను క్రింద రివెన్యూమంత్రిగారి ప్రకటనను తమరు చదివి వినిపించారు?

మిస్టర్ స్పీకర్ —రివెన్యూ మంత్రిగారు చెబుతాను అన్నాను అంటే అది ఇక్కడ చదివాను.

Sri M. Venkaiah Naidu :—Mr. Janardhana Reddy said that he has issued wireless message about the extension of time He assured that he would give the date of issuarce of message and other details and accordingly the Houe today.

re : raid on the house of Sri Rama Sarma,
Ex. M L A., by the Tahsildar, Devarakonda.

Mr. Speaker:—He is in the Council.

Sri M Venkaiah Naidu—Yesterday also, for laying the Papers on the Table of the House, when the Chief Minister and the Sugar Minister were not here, the papers were placed by some other Ministers on their behalf. Similarly, the Revenue Minister should have entrusted or requested some other Minister on his behalf to give his statement.

Mr. Speaker —The Revenue Minister went to Council. ఇది ఉన్న ఫైలు, ఇందులో పొరపాటు ఏమయినా ఉంటే చూడాలని హౌస్‌కు చెప్పాలనిఅంటే నేను ఇక్కడచెప్పాను అక్కడ హౌస్‌లో ప్రశ్నలుంటే వెళ్లారు.

శ్రీ పి. సుబ్బయ్య :— ఒకే పాయంటు చెబుతాను. ఇప్పుడు మీరు ఇక్కడ చదివారు. అది కరెక్టు కాదని మేము చెప్పాము దానికి మీరు రిప్లయి చెప్పగలరా ?

(Interruptions)

Mr. Speaker —I am giving the information which you wanted.

Sri Ch. Rajeswara Rao —Point of order, Sir ప్రభుత్వానికి సంబంధించిన ఒక మంత్రి, రెవెన్యూ మంత్రిగారు, నిన్న లేవదీసిన ప్రశ్నపై చర్చ చాలా దీర్ఘంగా జరిగిన తరువాత దానికి సంబంధించి రిస్టేయిన్ చేయకుండా జవులు చేయకుండా ఆర్డర్లు వేసామని చెప్పారు. ఎప్పుడు వేసారని అడిగితే సమాధానం చెప్పలేని స్థితిలో రేపు సభా వేదికపై పెడతాను అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన మంత్రిగారు తాను చేసిన వాగ్దానానికి కట్టుబడి ఇక్కడ చెప్పవలసి ఉంది. ఆయనకన్సీక్వెన్సిలుకు వెడితే తమ పర్మిషను తీసుకుని అర్ధ గంట ఆలస్యంగా వచ్చి ఇక్కడ సమాధానం చెప్పవచ్చు. అది కూడా సంభవం కాకపోతే తోటి మంత్రులతో చెప్పించవచ్చును. అంతేకాని చర్చనీయాంశమైన ఒక విషయాన్ని తిరిగి చర్చనీయాంశం అయే అవకాశం ఉన్న దానిని, స్పీకర్ గారిని ఇచ్చి ఇక్కడ చదివించడం అంటే అది సరైనది కాదు. వారికి అనుమతి ఇవ్వవచ్చు. ఇచ్చామంటే మేము సంతోషిస్తాం. ఆ అధికారం మీకు ఉంది. కాని తాను చెప్పవలసినదానిని తమరు చదవాలని అంటే ఆ అధికారం వారు మీకు ఇచ్చారా? మా స్పీకరు గారిని ప్రభుత్వ మంత్రి అగౌరవ పరచడం కాదా ? ప్రభుత్వంతో ప్రతిపక్షం తలపడే సందర్భాలలో స్పీకర్ గారిని ఇన్‌వాల్వ్ చేయడం సభ గౌరవానికి భంగం కలుగుతుందని ఆరోపిస్తున్నాను.

ఇది సభా సంప్రదాయానికి, రెగ్యులర్ ప్రొసీజరుకు భిన్నము కాబట్టి నా పాయింటు ఆఫ్ ఆర్డరుపైన రూలింగ్ యివ్వాలని కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్ :—నిన్న ఈ వివాదము వచ్చినపుడు రెవెన్యూ మినిష్టరు గారు చెప్పినపుడు నేను యిక్కడ లేను. ఆయన సభలో సమాధానము చెబు

11-00 a.m

తాను అన్నారనే మాట నేను రికార్డులో చూడలేదు ,ఈ ఫైలు నాముందు పెట్టడానికి ఒప్పుకున్నారేమో అని నేను సరే అన్నాను వెంకయ్యనాయుడు గారు చెప్పినట్లు "రేపు సమాధానము చెబుతాను"అంటే I would not have taken the responsibility. This is a mistake committed by me and I fully accept.

Sri Bhattam Sriramamurthy.—We don't raise the issue We perfectly understand the issue. We will only make a submission that those two documents may be circulated later.

Mr Speaker.—That is not proper.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి '—ఆ రెండు డాక్యుమెంట్స్ మాకు కావాలి. అది ఎవరిని అడగాలి ?

Mr. Speaker - Only for my perusal it was sent.

(శ్రీ భాటం శ్రీరామమూర్తి —మాకు కావాలని అడుగుతున్నాం మీరు డైరెక్షన్ యివ్వండి వారి'.

Mr Speaker —I will give ruling on that to morrow The file is with me I will have to see whether I can direct the Government to place the file before the House or before the Members.

Sri M Venkaiah Naidu —Yesterday the Revenue Minister promised to inform the House about the date The Hon'ble Speaker just now said that the intention of the Minister was altogether different. By mistake you placed the matter before the House. In order to see that that things move properly ask the Revenue Minister to inform the House tomorrow and then allow the discussion

Mr Speaker —All right, Let the matter end there

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —ఆ డాక్యుమెంట్ మాకు యివ్వడం గురించి తరువాత రూలింగ్ యిస్తారా?

Mr Speaker —I must see the rule position

(శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి -రేపు యిస్తామని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ -రేపు యిస్తామని చెప్పాను కదా of hand I cannot say

(శ్రీ గౌతు అచ్చన్న:- 24-1-79 నాడు యిస్యూ చేసిన మెమోరాండం, 12-2-79 నాడు యిచ్చిన వైర్ లెస్ మెసేజ్ కాపీలు కూడా మాకు యిప్పించండి.

Mr. Speaker —I did not go through the proceedings. I was not present in the House at that time. That is the whole cause of the mistake. I will now read out a para.

"An end to the raising of fradulent points of order is not in sight. They tend to increase the time of acute political tension, and it may be that they are linked to general standards of parliamentary behaviour which in turn are related to trends in society at large It is certain that they will continue to be one of the most irksome problems of occupants of the chair, and when all Members will accept the dictum of a recent speaker that "it is essential, in the general interest, that we should confine raising points of order to raising points of order."

Now we will go to the next business

PAPERS LAID ON THE TABLE

re (1) Municipal Corporation Of Hyderabad (Registration Of Electors) Rules, 1978.

Sri V. Nageswara Rao –Sir, I beg to lay on the Table a copy of the Municipal Corporation of Hyderabad (Registration of Electors) Rules, 1978 published in Rules supplement to part- I Extra ordinary of the Andhra Pradesh Gazette No. 7 dated 29-10 78, as required under sub-clause (a) of article 213 of the Constitution.

re: (2) Notification issued with G O. Ms No 1766, Revenue, dt. 18-10--78.

Sri G.V Sudhakara Rao –Sir, I beg to lay on the Table a copy of the notification issued with G O Ms.No 1766, Revenue Dt 18-10-78 amending the Andhra Pradesh General Sales Tax Rules, as required under section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957 which was published at pages 447–448 of the Rules supplement to part 1 of the Andhra Pradesh Gazette dated 30th November, 1978.

re. (3) Notifications issued in the G. OS. under A. P. Motor Vehicles Taxation Act, 1963.

Sri A Vengal Reddy—Sir, I beg to lay on the Table under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation

Act, 1968 (Act 5 of 1963) a copy in each of the following notifications issued in the G Os under sub-section (1) of section 9 of the said Act.

S NO	G.O Rt No. and Date	Date of publication in the Andra Pradesh Extraordinary Gazette
1.	1092, T R & B.(Tr. II) Department dated 13-10-1978.	13-10-1978
2.	1109, T.R. & B (Tr II) Department dated 16-10-1978.	16-10-1978
3.	1170, T R & B (Tr. II) Department dated 27-10-1978.	7-12-1978
4.	1191, T R & B. (Tr II) Department dated 4-11-1978.	4-11-1978
5	1212,T.R & B (Tr II) dated 10-11-1978	10-11-1978
6.	1238, T R & B. (Tr II) Department dated 18-11-1978	18-11-1978

Mr. Speaker:—Papers Laid.

GOVERNMENT BILLS:

The Andra Pradesh Excise (Amendment) Bill, 1979

Sri P. Ganga Reddy.—Sir, I beg to move for leave to introduce the Andra Pradesh Excise (Amendment) Bill, 1979.

Mr.Speaker:—Motion moved The question is:

That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1979.

The motion was adopted and the Bill was introduced.

Mr. Speaker:—I am to announce that the amendments to Andra Pradesh Excise (Amendment) Bill, 1979 will be received upto 3 P.M. on Thursday, 15th February, 1979.

DISCUSSION ON THE MOTION ON ADDRESS BY THE GOVERNOR

شری سلطان صلاح الدین اویسی ۔ جناب اسپیکر صاحب ۔ گورنر صاحب خطبہ جو ایوان میں پڑھا گیا اس میں بہت سے چیزیں چھوڑ دیگئی ہیں ۔ خصوصا مسلمانوں کے تعلق سے جو مسائل ہیں اون کا اس خطبہ میں ذکر نہیں ہے ۔ میں کہونگا کہ مسلمانوں کا تناسب سرکاری ملازمتوں میں گھٹ رہا ہے ۔ اس تعلق سے کوئی خاطر خواہ حل ہمارے سامنے نہیں ہے ۔ اس کا صرف ایک ہی حل اور وہ یہ کہ جسطرح کرناٹک میں مسلمانوں کے لئے ملازمتوں میں ریزرویشن کردیا گیا ہے اسی طرح یہاں بھی ہونا چاہئے ۔

ایک اور چیز جو میں چاہونگا وہ یہ ہیکہ یہاں پر ایک مائینارٹی کمیشن قائم کیا جائے کیونکہ بہت سے مسائل ایسے ہیں کہ جب تک ایسا کمیشن قائم نہ کیا جائے وہ مسائل حل نہیں ہوسکتے ۔ اس کے علاوہ میں چاہونگا کہ اولڈ سٹی ڈیولپمنٹ اتھاریٹی بھی قائم ہونا چاہئے ۔ آپ جانتے ہیں کہ پرانے شہر میں ایک عرصہ دراز سے بلدی مسائل حل کرنے کی طرف توجہ نہیں دیگئی جسکی وجہ سے وہاں کے عوام پینے کے پانی ۔ ڈرینیج لائٹ وغیرہ جیسی سہولتوں سے محروم ہیں ۔ ان مسائل کو اس وقت تک حل نہیں کیاجاسکتا جب تک اولڈ سٹی ڈیولپمنٹ اتھاریٹی قائم نہ کی جائے ۔ اس کے ساتھ ساتھ میں حکومت سے اپیل کرونگا کہ حال میں شہر حیدرآباد میں اور اسکے علاوہ ادونی اور نلگنڈہ وغیرہ مقامات پر جو گڑبڑ ہوئی اسکے سلسلہ میں اندھادھند مقدمات جو دائر کئے گئے انکو اٹھالیا جائے تاکہ ریاست میں ایک اچھی فضا قائم ہوسکے ۔

ایک اور چیز جسکی ساری دنیا میں دھوم مچی ہوئی ہے وہ یہ ہے کہ آپ جانتے ہیں کہ ہندوستان ہمیشہ جمہوریت کی حفاظت کے لئے آگے بڑھا ہے ۔ لیکن بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ پاکستان کی فوجی ڈکٹیٹر سپ نے سری ذوالفقار علی بھٹو کو پھانسی کی سزا دی ہے لیکن اس تعلق سے مرکزی حکومت کا کہنا یہ ہے کہ یہ پاکستانی کا اندرونی معاملہ ہے ۔ ہم مداخلت نہیں کرسکتے میں نہیں سمجھتا کہ ایسی کوئی بات ہے ۔ اس بات پر خود انکو غور کرنا چاہئے کہ ایمرجنسی کے زمانہ میں سوشلسٹ انٹرنیشنل اور امنسٹی انٹرنیشنل نے خود اون لوگوں کو

حو آج برسراقتدار ہیں جمہوریت کی حفاظت کی خاطر بنا دی ۔ معاملہ ہے۔ ہم مداخلت نہیں کرسکتے ۔ کیا بنگلہ دیس کا معاملہ پاکستان کا اندرونی معاملہ نہیں تھا ۔ اس لئے میں چاہونگا کہ اس ایوان میں ایک قرارداد منظور کیجائے کہ فوجی حکومت نے جو سزا دی ہے اسکو منسوخ کیا جائے ۔ حکومت کی یہ عجیب و غریب پالیسی ہے کہ جب ایران میں گڑبڑ ہوتی رہی تو حکومت خاموش رہی اور جب جنتا کی حکومت قائم ہوئی تو حکومت نے اسکو فوراً تسلیم کرلیا ۔ یہ عجیب قسم کا تضاد ہے ۔ اس لئے میں کہونگا کہ یہاں بھی ایک اس قسم کی قرارداد منظور کی جائے ۔ تاکہ دنیا کو معلوم ہو کہ ہم بھی جمہوریت کی حفاظت چاہتے ہیں ۔ ایک اور چیز جسکی طرف میں توجہ دلانا چاہتا ہوں وہ یہ کہ ہے کہ جسطرح ہندوستان کے دوسرے اسٹیٹ مثلاً کیرالا۔ مدراس اور یو پی میں آر یس یس کی ریڈ پر امتناع عائد کردیا گیا ہے ۔ اسی طرح یہاں بھی آر یس یس کی ریڈ پر امتناع عائد کیا جائے ۔ سہر حیدرآباد میں لاٹھی اور تلوار لیکر پریڈ کرنے کی کیا ضرورت ہے میری سمجھ میں نہیں آتا ۔ اگر اس کو روکا نہیں گیا تو پھر ہم بھی مجبور ہو جائینگے اور ایک اسم آر یس یس یعنی مسلم راشٹریہ سویم سنگھ قائم کرینگے اور پھر اسکے افتتاح کی بالا صاحب ارس کو دعوت دینگے ۔ میں نہیں سمجھتا کہ اس قسم کی تنظیموں سے ملک میں امن و آمان برقرار رہ سکتا ہے ۔ تلنگانہ میں جو ہنگامہ آرائی ہوئی اور جس طرح کی تریسائی کی صورت حال پیدا ہوئی اس سے واضح ہوچکا ہے کہ اس کے پیچھے کون کون لوگ تھے ۔

ایک اور چیز یہ ہے کہ موٹر وہیکلس ٹیکس میں غیر معمولی اضافہ کردیا گیا ہے جسکی وجہ سے ٹرانسپورٹ کا کاروبار کرنے والے لوگ پریشان ہیں ۔ ٹرانسپورٹ کے ٹیکس میں جو اضافہ کیا گیا اسکو ختم کیا جائے ۔ اور ایسی صورت حال پیدا کیجائے جس سے عوام کو سہولت ہوسکے۔ میں چاہتا ہوں کہ جو چیزیں اس ایوان میں کہی گئی ہیں ان پر غور کیا جائے ۔ اور خصوصاً مائناریٹیز کے تعلق سے انصاف کیا جائے ۔ تلنگانہ کے واقعات میں وہاں کے ایس پی کا جو رول رہا اسکے پیش نظر اسکا وہاں سے ٹرانسفر کیا جائے اور شہر حیدرآباد کو پسماندگی سے دور کرنے کے لئے اقدامات کئے جائیں ۔ اور یہاں کے ماحول میں ایک اچھی فضا پیدا کیجائے ۔

آپ نے مجھے اپنے خیالات کے اظہار کے لئے جو وقت دیا میں اسکے لئے آپ کا شکریہ ادا کرتا ہوں ۔

(Mr. Deputy Speaker in the Chair)

(శ్రీ కె. బి సిద్దయ్య :—అధ్యక్షా, ఈ సమావేశాలు ప్రారంభమైన మొదటి 11-20 a.m.
నుండి ముఖ్యమంత్రిగారి పష్పిపూ ర్తిపై ననే ఎక్కువగా చర్చ జరుగుతున్నది ఈ సమావేశం పష్పిపూ ర్తి సమావేశంగా కన్పిస్తున్నది. గవ్నరుగారి ప్రసంగం చూస్తే అందులో ప్రజలకు సంబంధించిన విషయాలు లేవు వారి ప్రసంగం పష్పి పూ ర్తి సంచికగా వుంది. ఆ ప్రసంగం చూస్తే ప్రభుత్వ అసమర్థత ఎంతగా వున్నతో తెలుస్తుంది. వారు చూపిన మంచి పథకం ఏదైనా వున్నదా అని చూశాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న పథకాలు తప్ప వేరే పథకాలు లేవు. మన రాష్ట్రంలో 11 జిల్లాలలో 189 పంచాయతి సమితులలో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో సామాన్య జనానికి, సన్నకారు రైతుకు, పేదలకు గేదెలు కానివ్వండి, గొర్రెలు కానివ్వండి, బావులు త్రవ్వుకొనటానికి కానివ్వండి. మోటార్లు పెట్టె విషయం కానివ్వండి, ఈ కార్యక్రమాలన్నీ రాష్ట్రప్రభుత్వం ద్వారా కేంద్రం సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ద్వారా జరిపిస్తున్నది కేంద్ర ప్రభుత్వం డి పి.ఎ పి ద్వారా భూగర్భ జల పరిశోధన జరిపిస్తున్నది. పట్టి ఆహార పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 96 వేల మిలియన్ టన్ను ఆహార ధాన్యాలు ఇవ్వడం జరుగుతున్నది ఆ కార్యక్రమం క్రింద రోడ్లు వేయడం, చెరువులు మరమ్మత్తు చేయడం వంటి పనులు జరుగుతున్నాయి. గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ ద్వారా మనరాష్ట్రంలో 203 పథకాలకు 70 కోట్ల రూపాయలు కేంద్రంనుండి వచ్చి గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమం జరుగుతున్నది కేంద్ర ప్రభుత్వం ఇన్ని పథకాల ద్వారా మనకు సహాయం చేస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం గురించి ఒక మంచి మాట కూడా చెప్పకపోవడం విచారకరం, ఆ విధంగా లేకుండా స్వంత డబ్బాలు వాయించుకున్నారు. కేంద్ర ప్రభుత్వము మమ్ములను హర్షించింది, మా కృషిని సమర్థించింది అని చాలా విషయాలు యీ సంచికలో వెప్పబడ్డాయి. రాయలసీమ తరచు కరువు కాటకాలతో బాధపడుతున్నది ఇదివరకు కృష్ణా జలాల విషయం చెబితే కనీసం కృష్ణా జలాల గురించి రాయలసీమ అభివృద్ధి గురించి రాయలసీమలో భూగర్భంలో వుండే నీటి పరిశోధన గురించి గాని రాయలసీమలో ఎక్కువ పరిశ్రమలు పెట్టె విషయముగాని ఏ విధంగాను రాయలసీమ విషయం యిందులోపూ రిగా లేకుండా పోవడం రాయలసీమను నిర్లక్ష్యం చేయడం చాలా గర్హించదగ్గ విషయం. పేరు పేరుతో యీ ప్రభుత్వము అధికారంలోకి వచ్చింది. అధికారములోకి వచ్చి సంవత్సరము అయినాకూడా యింతవరకు ఎక్కడకూడ ఒక హరిజనుడికి యిల్లు కట్టుకోడానికి ఒక పైసా యిచ్చిన విషయం లేదు ఇదివరకు కనీసం పూరి గుడిసెలు వేసుకోడానికి 200 రూపాయల చొప్పున యిచ్చారు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అది కూడ ఆగిపోయింది, ఇంతవరకు ఏమీ లేదు

గృహస్థలాల గురించి చెప్పాలంటే యింతవరకు యిస్తే యీ ప్రభుత్వం వచ్చి సంవత్సరము అయినా ఈక చోట కూడా చక్కటి గృహస్థలం కానియ్యిన

ఉదంతం మన రాష్ట్రంలో లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ఇప్పటికి 11 లక్షల యిండ్లు స్థలాలు యిచ్చాము అని చెప్పుకుంటున్నారు. ఈ సంవత్సరం 25 వేల యిండ్లు కట్టుకోడానికి అవకాశం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ విధంగా అయితే 50 సంవత్సరాలు అయినా కనీసం సామాన్య వేదలకు హరిజనులకు ఒక పూరి గుడిసె వేసే పరిస్థితిలో యీ ప్రభుత్వం లేదు. గ్రామాలలో పక్కా యిండ్ల నిర్మాణం చేయడం కొరకు గ్రామీణ గృహ నిర్మాణ మండలి ఏర్పాటు చేయాలంటే యింతవరకు చర్య తీసుకోలేదు. ఈ సంవత్సరములో గ్రామీణ ప్రాంతములో 50 వేలు పట్టణ ప్రాంతములో 50 వేలు పక్కా గృహ నిర్మాణం కొరకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన రాష్ట్రములో 85 శాతం ప్రజలు గ్రామాలలో ఉంటున్నారు, 15 శాతం పట్టణాలలో వుంటున్నారు వారికి 50 వేలు వీరికి 50 వేలు అంటే ఎట్లా ? గ్రామీణ ప్రజల శాతం ప్రకారం వారికి యివ్వవలసిన అవసరముంది. ప్రభుత్వము ప్రజల కొరకు పథకాలు వేయనందున యీ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నాను

(శ్రీ ఎ. జాల్ రెడ్డి (డిచ్‌పల్లి) —గౌరనీయ అధ్యక్షా, నేను గవర్నరు గారి ప్రసంగాన్ని అభినందిస్తూ వారి ప్రసంగ పూర్తి పాఠాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. మా ప్రభుత్వము పచ్చిన సంవత్సరము లోపల బలహీనవర్గాల వారి కొరకు పెద్ద మొత్తాలలో బడ్జెట్‌లో కేటాయిస్తూ ప్రజల అభ్యున్నతికొరకు వారి గృహ నిర్మాణం కొరకు 11 లక్షల యిండ్ల ప్లాట్లు పంచి పెట్టి. 15 వేల మందికి వుద్యోగాలు కల్పిస్తూ యీ ప్రభుత్వము చేస్తున్న ప్రజా సేవ చాలా గొప్పగా చెప్పుకోదగ్గ సేవ. ఫుడ్ ఫర్ వర్క్ అనే కార్యక్రమం క్రింద గ్రామ గ్రామాలలో రోడ్లు వేయడం, మరుగునీటి కాలువలను మరమత్తు చేయడం, పాఠశాల భవనాలు కట్టించడం, కమ్యూనిటి హెల్త్ ప్రవేశించడం, యిరిగేషను కొరకు బలహీనవర్గాలవారికి 25 వేల చొప్పున యిచ్చి బావులు త్రవ్వించడం యీ విధంగా గిరిజన హరిజన అభివృద్ధికొరకు యీ ప్రభుత్వం సేవ చేసున్నది. గ్రామాలలో అభ్యుదయ పాఠశాలలు పెట్టి నిరక్షరాస్యులైనవారి కొరకు వయోజన విద్యను ప్రభుత్వం చేపట్టి గ్రామాలను అభ్యున్నతి కొరకు కార్యక్రమాలు వేసి ముఖ్యమంత్రిగారి నాయకత్వములో రాష్ట్రము ముందుకు పోతున్నది ఈ ప్రభుత్వములో ప్రజలకు పూర్తి విశ్వాసం వుంది. అంతేకాదు ముఖ్యమంత్రి గారి షష్టిపూర్తి సందర్భములో ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నాయకులు చేలిగ్రాములు పంపించాయి ఇప్పుడు వారు రాజకీయ కుతంత్రతో విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి గారి మీద ప్రజలకు ఎటువంటి అభిప్రాయం వుందో సిద్ధిపేట సికింద్రాబాదు నియోజకవర్గాలలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులకు ప్రజలు తమకు ముఖ్యమంత్రిగారి పైన వున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ సంవత్సరము కాలములో ప్రజల అభ్యున్నతికొరకు వారు చేపట్టిన కార్యక్రమాలదృష్ట్యా వారిపైన వున్న గౌరవంకొద్ది ప్రజలు షష్టిపూర్తి జరుపుతున్న సందర్భములో ప్రతిపక్షాలు విమర్శించడం రాజకీయ కుతంత్రం. వారికి రాజకీయంగా ప్రజల మీద ఎటువంటి అభిప్రాయం వుందో దీనివల్ల తెలిసిపోతుంది. ఈ ప్రభుత్వం బలహీనవర్గాల కొరకు ఎక్కువ మొత్తాలు కేటాయించి హరిజన గిరిజన సంక్షేమం కొరకు పనిచేస్తున్నది

30 సంవత్సరాలుగా పరిపాలనలో వున్న ప్రభుత్వాలు గ్రామాల విద్యుదీకరణ చేయకున్నా యీ ప్రభుత్వం వచ్చిన సంవత్సరములో గ్రామాలలో విద్యుద్దీకరణ జరిపి ప్రజలకు ఎంతో మేలు చేసింది కాబట్టి ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్నటువంటి పనిని సమర్థించాలి. విమర్శిస్తూ ప్రజలకు అన్యాయం చేయకూడదు. వారికి కూడా ప్రజా సేవ గురించి కర్తవ్యం వుంటుంది. కనుక ప్రోగ్రెసివ్‌గా వర్క్ చేసే నాయకులను విమర్శిస్తూ ప్రజలకు అన్యాయం చేయకూడదని చెబుతూ యీ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. ఎమ్. మనోహర్ (అచ్చంపేట్),— అధ్యక్షా, మన గవర్నరు గారు సాధారణ కుటుంబములో పుట్టి టీచరు పని చేశారు. వారు గవర్నరు అయి మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలిని అడ్రసు చేయడానికి వచ్చినప్పుడు వారికి జరిగిన అవమానం గురించి మనస్సు నొచ్చుకుంటు చెబుతున్నాను. మా నాయకుడి మీద చార్జెస్ వుంటే ఎదుర్కోడానికి తయారుగా వున్నాం. కాని గవర్నరుగారిని అవమానించడం కష్టంగా తోచిందని చెబుతున్నాను.

మా ప్రభుత్వం మీడియం టర్మ్ ప్లానులో 3,986 కోట్లు ఎలాట్ చేసింది. మా ప్రభుత్వం హరిజన గిరిజన మిగతా బలహీన వర్గాలవారి కొరకు మంచి స్కీమ్సును వేసి వారికి మేలు చేయాలని చూస్తున్నది. మా ముఖ్యమంత్రిగారు సాధారణ గ్రామములో పుట్టి ముఖ్యంగా హరిజన గిరిజన బలహీన వర్గాలవారితో సంబంధాలు పెట్టుకొని సేవ చేస్తున్నందుకు సంతోషిస్తున్నాం. ఈ ప్రేమాభిమానాలు యింకా పెరుగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను పరిపూర్తి అంటే

It involvas ethical, spiritual and moral values.

ఈ రకంగా దేశములో జరుగుతాయి. ఆనాడు చెన్నారెడ్డిగారి జులూస్ తీసుకువచ్చినవాడు ఫ్యూడలిస్టులు, జమిందారులు పాల్గొనలేదు, బీద పిల్లలు బలహీన వర్గాలవారు పాల్గొని ఫతేమైదాన్ వచ్చి మర్యాద చేశారు. అటువంటి మర్యాద ఎవరైనా పొందారా అని చాలెంజి చేస్తున్నాను. ఏ పార్టీకి చెందిన లీడరు ప్రజల నుండి స్పాంటేనియస్‌గా వచ్చిన అటువంటి లవ్ అండ్ ఎఫెక్షన్‌ను పొందారా ? వారు చూపించిన ప్రేమ మేడల మీదనుండి చూపించిన ప్రేమ కాదు.

It will not go down before money or power. Dr. Channa Reddy has got so much response because of love and affection. He dedicated his life for the millons of the poor in the State. We have taken up many welfare measures which were not taken up all these years. He has created another district It is a credit to him. He has remodelled our present educational system by setting up Model Schools. The structure of education is changed. The English people have given us education to work as coolies. It has to be reorganised and reoriented and so, these Model Schools were introduced in our

State This has to be supported by all means I am confident that all the Members of this House would agree with this The entire system should be changed It has to reflect the socio-economic needs of the people Hence the Model School education system sponsoered by Dr M.Channa Reddy needs all our support

సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకు ఒక సూచన చేయాలనుకొంటున్నాను. హరిజన, గిరిజన, ఇలహీన వర్గాల విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకు మంచి ఎన్‌కరేజీమెంటు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

11-30a m.

శ్రీ కె. గోవిందరావు — అధ్యక్షా, నాకు ఉన్నటువంటి కొద్ది సైములో గవర్నరుగారి ప్రసంగం సందర్భంగా 1, 2 పాయింట్సు చెబుతాను. రాష్ట్రంలో అవినీతి ప్రబలి పోయిందని, ఆరాచకం ప్రబలిపోయిందని ప్రజలు అనుకొంటున్నారు. దీనిని ప్రభుత్వం సరైన విధంగా చెక్ చేయకుండా తానే కారణభూతంగా ఉందని, ప్రతిపక్షమే బాధ్యత వహించాలని ప్రజలు చెప్పుకొంటున్నారు. దీనిని మనం అంగీకరించవచ్చు, అంగీకరించకపోవచ్చు ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ట్రాన్స్‌ఫర్‌కు కొన్ని వేల రూపాయలు, సూపరింటెండింగు ఇంజనీరు ట్రాన్స్‌ఫర్‌కు కొన్ని వేల రూపాయలు, అని మెడ్యూల్సు ప్రకారం జరిగిపోతున్నాయని ప్రజలు చెప్పుకొంటున్నారు. ఇవన్ని మనం జాగ్రత్తగా వినిపించుకొని నివారణోపాయాలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ క్వశ్చన్ ఉంది ఈ లా అండ్ ఆర్డరు ఇంతగా చెడిపోవడానికి కారణం క్వశ్చన్ ప్రభుత్వంయొక్క వైఫల్యమేనని మనవి చేస్తున్నాను. విశాఖపట్టణంలో ప్రయివేటు బస్సులను సేవనలైజు చేయడంలో చాలా గందరగోళం జరిగింది ఈ విషయం అందరికి తెలుసు నవంబరు లోపుగా మొత్తం సేవనలైజు చేస్తామనిచెప్పి ఆలస్యం చేయడంవల్ల చాలా ఘటనలు జరగడం, అందులో కొంతమంది చనిపోవడం జరిగింది చివరకు కొన్ని వేలమందితో బ్రహ్మాండమైన ఉద్యమం జరగడంవల్ల ప్రయివేటు బస్సులను ఉంచమని చెప్పి సేవనలైజు చేయడం జరిగింది. మదన పల్లిలో ఒక సంఘటన జరిగింది నేను స్వయంగా అక్కడికి వెళ్ళాను ఆ వివరాలు ఇప్పుడు చెప్పడానికి వ్యవధి లేదు. శ్రీమతి ఇందిరా గాంధిని అరెస్టు చేసిన విషయంలో నిరసన ప్రదర్శన జరగడం, అప్పుడు కాలేజీ విద్యార్థుల దగ్గరకు వెళ్ళడం అప్పుడు వారు అంగీకరించడం, అంగీకరించకపోవడం జరిగింది. అప్పుడు ప్రిన్సిపాల్‌గారు బెల్ కొట్టించి విద్యార్థులను వెళ్లిపోమని చెప్పారు. ఇంతలో కొంతమంది రాళ్ళు విసరడం జరిగింది ఇది మొదటి ప్రొవొకేషను. అందులో కొంతమంది రాజరత్నంగారిమీద రాళ్ళు వేసారు. దీనికి సంబంధం లేనటువంటి లోకల్ కాంగ్రెస్-ఐ శాసనసభ్యుని సోదరుడు అక్కడ సినిమా హాలు పీడ పడతారని పోలీసువారి సమక్షంలో కాల్పులు జరపడం, కొంతమంది పడిపోవడం జరిగింది. ఆది రెండవ ప్రొవొకేషను తరువాత 40 రోజులు ఏమీ సంఘటనలు జరుగలేదు, ఈ 40 రోజులలో ప్రభుత్వంచానిమీదఏమీ చర్యలుతీసుకోలేదు.

28 వ తేదిన సబ్ కలెక్టరు దగ్గర ఫెరాప్ చేశారు. దానిమీద సివియర్ లాటిచార్జి జరిగింది ఏ తేదిన స్వాతంత్ర్య యోధుడు 70 సంవత్సరాల వయస్సు కలిగిన నూతి రాధాకృష్ణగారు ఇన్‌డిఫినిట్ నిరహార దీక్ష చేస్తామని అంటే లాటి ఛార్జి చేయడం జరిగింది, కనీసం ఇప్పటికైనా వారి డిమాండులు పరిశీలన చేసి వాటిని పరిష్కరించుకోడానికి వూరుకోవాలి. దీనికి ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించాలి. అసలు ప్రభుత్వసమయంలో ఇంటర్ లీస్ అయిఉంటే ఈ గొడవలంతా జరిగేదికాదని మనవిచేస్తున్నాను. ఈ గొడవ అంతటికి ప్రభుత్వమే కారణమని మనవిచేస్తున్నాను. కిస్తుల విషయంలో కూడా ఒక మాట చెప్పాలి. గవర్నమెంటు ఇచ్చిన ప్రకటనలకు, హామీలకు విరుద్ధంగా ఈనాడు అడిషనిల్ వెట్ అసెస్‌మెంటు అని వసూలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు బహిరంగ సభలో మాట్లాడూ ఎక్కడైనా పొరపాటుగా వసూలుచేసి వుంటే దానిని రిఫండు ఇస్తామని చెప్పారు. అది అందరి దగ్గర వసూలు చేయడం జరిగింది ఇది యాక్టుకు విరుద్ధంగా, న్యాయానికి విరుద్ధంగా జరిగింది. కాబట్టి ఆ విధంగా వసూలు చేసిన మొత్తం రిఫండు ఇప్పించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి పుష్టిపూర్తి గురించి ఒక మాట చెబుతాను. పుష్టిపూర్తి చాలమంది చేసుకున్నారు. అలాగే వీరు కూడా చేసుకొని ఉంటే విశేషం ఏమి కాదు. రాష్ట్రీ వ్యాప్తంగా అట్టహాసంగా జరిగింది. శ్రీ కృష్ణదేవరాయల కాలలో కాని. నిజాం నవాబుగారు సిల్వర్ జూబ్లీ చేసుకన్నప్పుడుగాని ఇలాగ జరుగలేదు మనం వరకట్నం ఇవ్వకూడనే నిషేధాలు చేస్తున్నాము. మంత్రులు కట్నాలు అని కాకుండా వేరె రకంగా ఇచ్చారు అనుకోండి చివరకు మినిష్టిరులు కూడా ఇచ్చుకున్నారు. పూర్వం చక్రవర్తులు ఇచ్చినట్లుగా ఇచ్చుకోవడంలో అర్థం లేదు. అట్లాగే ఈ లెక్కల విషయంలో చాలా గందరగోళం జరుగుతున్నది ప్రజలందరికి లెక్కలు చెప్పడం మంచిది. చాలా రూమర్సు వస్తున్నాయి. ప్రెస్సు మొఖంగా 5 లక్షల రూపాయల చెక్ పంపించారని తెలిసింది ఇదంతా ఎమైనదని ప్రజలు అడుగుతున్నారు. కాబట్టి ప్రజలలో ఏ రకమైన అనుమానాలను లేకుండా ఈ లెక్కలను బయట పెట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ బి. మల్లీందర రావు —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి వేరు ధన్యవాదాలు తెలియజేయలేకపోతున్నాను. నేను దానికి వ్యతిరేకతను తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో శాంతిభద్రతలు రానురాను చాలా దిగజారిపోతున్నాయి. హత్యలు, మానభంగాలు మితిమీరిపోతున్నాయి. చాలా చోట్ల లైసెన్సులు లేకుండా మద్యపాన విక్రయ షాపులను నడుపుతున్నారు. ఈ నాడు మన రాష్ట్రంలో ఎంతో అవినీతి పెరిగిపోయింది. అబిడ్సు మొదలైన చోట్ల ఈమధ్య వన్ వే ట్రాఫిక్ పెట్టారు. అచ్చట వన్ వే ట్రాఫిక్ వల్ల తమ బిజినెస్ దెబ్బతింటున్నదని వర్తకులు మొరపెట్టుకుంటే 5 లక్షల రూపాయలు అడిగారట. లంచగొండితనం ఎక్కువ అవుతున్నది. హరిజనులపైన అత్యాచారాలు జరుగుతున్నాయి. మాతోటి శాసన సభ్యులు అయిన వీరన్నగారు కర్నూలు లోని

మంత్రాలయం లోని దేవాలయంలోనికి ప్రవేశిస్తుంటే వారిని బాగారెడ్డి గారి వెంబడి ఉన్నప్పటికీ కూడా వారిని లోనికి ప్రవేశించనివ్వలేదు ఇంకా ఈ విధంగా అత్యాచారాలు హరిజనులమీద జరుగుతున్నాయి. ఇది గవర్నమెంటుకి
11-40 a m అవమానం వారిని దేవాలయములోనికి రానివ్వలేదు అంటే అది మీరు గమనించాలి. అదే విధంగా రేపు ర్తి గ్రామంలో హరిజనులకు ఇళ్లు కట్టిన తరువాత ఆ ఇళ్ళను కలెక్టరుగారు ప్టే ఆర్డరు ఇస్తే ఆర్.డి.ఓ గారు పోలీసులు పోయి కూల్చి వేశారు. అట్లాగే సిద్దివేట కాస్ స్టిట్యూయన్సీలో రాజవేట అనే గ్రామంలో 11 లక్షల ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వబడితే ఆ భూములను వారిని ఆక్రమించుకోకుండా భూస్వాములు వారిని కోర్టు కోర్టునుంచి స్టే ఆర్డరు కూడా వస్తే అక్కడ ఉన్న కలెక్టరుగారు పట్టాలను కాన్సిల్ చేశారు. హరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇంతవరకు ఇవ్వలేదు. గవర్నమెంటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఆర్డరు 802 ప్రకారం స్కాలర్ షిపులు రివైజుడు రేట్సు ఇస్తే వారికి ఆ రివైజుడు రేట్సు ప్రకారంగా స్కాలర్ షిప్స్ గాని ట్యూషన్ ఫీజు గాని జిల్లా సోషల్ వెల్ఫేరు ఆఫీసరు ఇంతవరకు జారీ చేయలేదు. ఇక కొద్ది రోజులలో వారు ప్రభుత్వ పరీక్షలకు కూర్చుంటారు. కాని ఆ పిల్లలను అక్కడ మిషనరీ స్కూల్స్ గాని వారిని ఫీజు కట్టనిదే కూర్చోనివ్వరు. ఈ హరిజనులకు ఈ కాంగ్రెసు ప్రభుత్వము ఎంత మేలు చేస్తున్నదని మీ ద్వారా నేను తెలుపుతున్నాను, అదే విధంగా చిన్న తరహా పరిశ్రమలకు మధ్య తరహా పరిశ్రమలకు వారికి డబ్బులు సక్రమమైన పద్ధతిలో కేటాయించడంలేదు. చదువుతున్న వారికి నిరుద్యోగ సమస్యను నివారించేదానికి వర్కింగు కేపిటల్ లేనందువల్ల లాభము లేదు. ఆ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచన చేయడం లేదు. ఇక్కడ బాలనగరు ఇండస్ట్రీయల్ ఎస్టేటులో గాని ఇంకా కొన్ని వేరే స్థలాలతో గాని వారికి చాల ఇబ్బందులు ఉన్నాయి. తరువాత ఇక్కడ ఉభయ నగరాలలో బయట కూడా మంచి నీటికొరత ఎక్కువగా ఉంది. ఈ విషయంలో గవర్నరు ప్రసంగంలో ఏమీ చెప్పలేదు. మురుగు పారుదల విషయంలో కూడా ఏమీ ఏర్పాట్లు చేయడం లేదు. మురికి వాడలలోనికి వాన నీరు వచ్చి ఆ గుడిశెలలో నివశించే వారికి చాల ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇక్కడ ట్విన్ సిటీస్‌లో మడ్డా వ్యాపారానికి లై సెన్సులు ఇస్తున్నారు. ప్రభుత్వానికి దానివల్ల లాభము ఉంది. ఈ విషయంలో నేను పోలీసులుగాని ప్రభుత్వము గాని హోము మంత్రిగారు గాని నేను చెప్పినా వారి పైన గట్టి చర్యలు తీసుకోవడం లేదు

I request the Government to take proper care because it is the Government's duty to avoid such things. There should be a master-plan and proper utilisation of funds. The Central Government had assured the State, to take up in the last plan. control of floods as well as droughts. Because it is the primary duty of the Government. This is my request to the Government.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అధ్యక్షా, రెండు మూడు రోజులు ఇక్కడ సమావేశము అయి ప్రతిపక్షాలు మాట్లాడిన తీరును చూసినట్లయితే ముఖ్యంగా మన అందరికీ కనబడుతుంది. గవర్నరు ప్రసంగం మీద మాట్లాడిన దాంట్లో

మూడే అంశాల వారి దృష్టిలో ఉన్నట్లు నాకు కనపడుతోంది. ఎందుకంటే ఇక్కడ ఈ రాష్ట్రంలో సాధించిన అభివృద్ధిని ప్రగతిని గురించి మాట్లాడడం వదిలి పెట్టి ముఖ్యంగా శాంతిభద్రతలు, షష్టిపూర్తి వీటికంటే ప్రతిపక్షాల వారికి వేరే విషయాలు ఏమీ కంటికి కనబడకుండా ఉండడం చాల విచారకరం. ముఖ్యంగా గవర్నరు లేటుగా రావడం గురించి పెద్ద ప్రహ్మాండంగా దానికి వారు ఇచ్చిన స్టేటుమెంటు చదవకుండా అడ్డుతగిలి మిగిలిన వారిని కూడా వినకుండా చేయడం చాల విచారకరమైన విషయం ముఖ్యంగా గవర్నరు ప్రసంగంలో ఏమి ఉంది, ఈ ప్రభుత్వము ఏమి అభివృద్ధి కార్యక్రమాలు సాధించింది అనే విషయాలు వదిలిపెట్టి ఈ విషయాలు మాత్రమే మాట్లాడడం చాల ఆశ్చర్యంగా ఉంది. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు ఈ ముఖ్యమంత్రి బాగా చేయలేదు అని మాట్లాడుతున్నారు గాని అసలు జనతా ప్రభుత్వం ఏమి చేసిందని ఆలోచించమని వారిని కోరుతున్నాను. ఈ షష్టిపూర్తి సందర్భంలో ఒక విషయం నేను చెప్పదలచుకున్నాను. మన చరణసింగు గారు మంత్రి పదవికి రాజీనామా ఇచ్చినపుడు ఆయన గుజరాత్‌లో కిసాన్ రాలికి 75 లక్షలు వసూలు చేశారు, దానికి లెక్కలు ఏమిటి ? ఎవరు వసూలు చేశారు? ఆయనకు ఇవ్వవలసిన అవసరము ఏమి ఉంది? చరణసింగు గారిని పిలవడానికి మొరార్జీదేశాయ్‌గారు వారు వచ్చిపోవడానికి సెపరేటు ఫ్లయిటు కూడా ఎరేంజి చేశారు? అది ఎందుకు చేశారు? ఈ ప్రభుత్వం డబ్బు ఎందుకు వెచ్చించవలసి వచ్చింది? ఇట్లా జనతా ప్రభుత్వం చేసే పనులు వారు కప్పిపుచ్చి ఇక్కడ ముఖ్యమంత్రిగారి మీద ఆంధ్రదేశ ప్రజలకున్న అభిమానంతో వారు తండోపతండాలుగా వచ్చి వారి సంతోషాన్ని తెలుపుకుంటే దానికి వారికి కన్నుకుట్టింది గత ప్రభుత్వము కూడా మేము 12 నెలలు మేము బాగా పరిపాలించామని 12 నెలల ఉత్సవం జరుపుకున్నారు. తెలుగు మహాసభలని ముఖ్యమంత్రి ఉత్సవాలు ఆర్భాటాలు చేసుకోలేదా? ఇవి అన్ని మరిచిపోయినారు. ఈ రోజు చెన్నారెడ్డిగారికి జరిగిన షష్టిపూర్తి ఉత్సవం ఇంత చేశారు అంతచేశారు అని చెప్పడం తప్పితే ఇక్కడ ఏమి అభివృద్ధికార్యక్రమాలు జరిగాయి ఇంకా ఏమిజరగాలి అని ఆలోచించడంలేదు మనం ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు సాధించాము. ముఖ్యంగా బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం అంకితమయింది వారికి గృహనిర్మాణం కోరకు రంగారెడ్డి జిల్లాలో మొన్ననే ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. సుమారు లక్ష ఇళ్ళు ఈ సంవత్సరంలో బలహీన వర్గాలకు, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తరగతులకు కట్టించాలని ఈ ప్రభుత్వం చూస్తూ ఉంది. అదే విధంగా నీటిపారుదల విషయంలో ఈ ప్రభుత్వము చాల వెచ్చిస్తూ ఉంది. దానివల్ల ఆహారధాన్యాలు ఎక్కువ పండించగలుగుతున్నారు. రైతుల సమస్యలు కూడా ఈ ప్రభుత్వము చాల ఎక్కువగా ఉదారత చూపించి సెంట్రల్ గవర్నమెంటుకు నచ్చ చెప్పి ఫుడ్ గ్రెయిన్స్ తీసుకోడానికి కొన్ని పర్చేజింగు సెంటర్స్ ఓపెన్ చేయించి ఇంకా వారు తీసుకోనటువంటి ధాన్యాన్ని ఈ ప్రభుత్వమే ముందుకు వచ్చి తీసుకోవడము జరిగింది. రైతులకు ఎన్నో రాయితీలు ఇచ్చింది. ఎలక్ట్రిసిటి బిల్లులు కట్టతేరని చెప్పి 8 మాసాలకు ఒకసారి సంవత్సరానికి ఒకసారి కట్టడానికి

అవకాశం కల్పించింది. అదే విధంగా పన్నుల విషయంలో కూడా రాయితీలు ఇవ్వటం మైము ఇవ్వడం జరిగింది. ఇన్ని జరిగినా ప్రతిపక్ష సభ్యులు అరాచకంగా ఉందని మాట్లాడడం విచారకరం. మొన్న ఒక పబ్లిక్ మీటి గు జరిగిన్నుడు ముఖ్యమంత్రిగారు మంచి ఎడ్మినిస్ట్రేటరు, గొప్ప రాజకీయవేత్త, చాల సమర్థుడుఅని మాట్లాడినవారే కొందరు ఇక్కడ ఎసెంబ్లీలో వేరే విధంగా చెప్పడం చూస్తే ఆ స్టేటుమెంటు కరెక్టా, ఈ స్టేటుమెంటు కరెక్టా నాకు అర్థము కావడం లేదు. పత్రికలలో రావడానికి వారు అట్లా మాట్లాడుతున్నారు. ఏ ప్రజానీకమయితే ఈ ప్రభుత్వాన్ని తీసుకువచ్చి ఈ ప్రభుత్వాన్ని నడుపుతోందో, ఏ ప్రజానీకమయితే ఈ ప్రభుత్వానికి అండగా ఉందో వారిని రెచ్చగొట్టడానికి వీరు ఇది అంతా చేస్తున్నారని నా అభిప్రాయము. వెంకయ్య నాయుడుగారు చెప్పారు. ఆ సబ్ ఇన్స్పెక్టరు వచ్చి నాతో మాట్లాడాడు అవి. మరి వారే ఎందుకు ప్రభుత్వానికి చెప్పి అరెస్టు చేయించకూడదు. అప్పుడు ఎందుకు ఊరుకున్నారు? అతనిని ఎందుకు పదిలిపెట్టారు? ప్రతిపక్షసభ్యులు ఇటువంటి అన్ని కప్పి పుచ్చి శాంతిభద్రతల విషయములో మదనపల్లిలో గాని నిన్న తిరుపతిలో గాని జరిగిన సంఘటనలలో విద్యార్థుల వెనుక కొన్ని అరాచక శక్తులు ఉన్నాయని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వీరందరు ఈ విద్యార్థులను రెచ్చగొట్టి వారందరిని వీధిలోనికి తీసుకువచ్చి ఈ ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తునుకూడా వారు పాడు చేయడానికి కంకణం కట్టుకున్న వారిమీద చర్య తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతూ వారు సాధించిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ముగిస్తున్నాను.

11-50 a.m. శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై అసంతృప్తిని వెల్లడి చేస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం 8,500 మంచినీటి బావులను త్రవ్వించామని గవర్నరు ప్రసంగంలో చెప్పుకున్నారు. అవి ఎక్కడ త్రవ్వించారో నాకు తెలియదు. ఎలమంచిలి తాలూకాలో సెప్టెంబరునుంచి వర్షాలు పోయినాయి మంచినీటికి ఇబ్బంది కలుగుతూ ఉంది. కొన్ని గ్రామాలగురించి మేము స్పెషల్‌గా జిల్లా పరిషత్తుకు రిప్రజెంటేషన్ ఇవ్వడం కూడా జరిగింది. ఉడుమిడత శివారు గ్రామం పంటకలు అనే పంచాయతీ గ్రామం ఉంది, కడపాలెము అనే గ్రామం ఉంది, ఇక్కడ రిజర్వుడులలోతున గోతులు తీసుకొని ఇసుకతో కూడిన నీరు త్రాగుతున్నారు. అక్కడ జనాభా 1500 ఉంటుంది. దానికి సిమెంటు వరలు పెట్టించమని అంచే జిల్లా పరిషత్తులో ఫండ్సులేవు అని అంటారు. ఈ ప్రసంగంలో మేము మంచినీటి కొరత తీర్చాము అని అంటున్నారు. గత సంవత్సరములో మంత్రిగారు మంచినీటి సరఫరా స్కీములు ప్రపోజు చేయమన్నారు మేము వాని పంపాము. ఇంతవరకు ఏ కార్యక్రమం కూడా దానిమీద జరగడం లేదు. అందుచేత ప్రభుత్వము ఇలాంటి వాటిలో శ్రద్ధ తీసుకొని చేస్తే బాగుంటుంది గాని అన్నీ చేశాము అని చెప్పడం మంచిపని కాదు. భూమి అభివృద్ధి బుణాలు, వ్యవసాయ అభివృద్ధి బుణాలు కూడా జాబ్ లోపల పూర్తిగా చెల్లించే వారికి

పీనల్ ఇంటరెస్టు రద్దు చేస్తామని గవర్నరు ప్రసంగంలో ఉంది. దాని మేరకు ఉత్తర్వులు కలక్టరుకి పంపించడం జరిగిందా అని నాకు సందేహం. వసూళ్లు నిలుపుదల కోసమే పంపించాము అన్నారు గాని ఈ ప్రాపికి కూడా ఏమైనా పంపించారా లేదా ? నా ప్రాంతంలో శారద, తాండవ, వరహా మొదలైన ఇరిగేషన్ సోర్సెస్ ఎలమంచిలి తాలూకాలో ఉన్నాయి. దానిలో కనీసం మూడు నెలలు కూడా నీరు ఉండదు. ఆ రివర్స్ నుంచి వచ్చే కాలువలు, వాటి చెరువుల క్రింద ఉన్న భూములకు కూడా డబుల్ క్రాప్ ఎసెస్‌మెంటు వేస్తున్నాము అని చెప్పి నిర్బంధమైన వసూళ్లు జరిపించారు. 8 నెలలు నీరు ఉంటేనే డబుల్ ఎసెస్‌మెంటు వేయాలి అనే ఉత్తర్వు ఉన్నప్పటికి మరి 8 నెలలు కూడా నీరు లేని చోట కూడా డబుల్ ఎసెస్‌మెంటు వేయడం అన్యాయంగా రైతుల దగ్గర డబ్బులు గుంజడం అనేది మంచి పని కాదు. నిజంగా నీరు ఉంటే డబుల్ కాదు, ట్రిబుల్ ఎసెస్‌మెంటు వేయండి మా తాలూకా రైతులు సిద్ధముగా ఉన్నారు. అట్లా లేని కారణాన అది ఉపసంహరించి డబుల్ ఎసెస్‌మెంటును రద్దు చేయాలి. ఇప్పుడు 1372 వ ఫసలీనుంచి 86 వ ఫసలీ దాకా రెవిన్యూ కలెక్టు చేస్తున్నారు. ఇన్ని ఫసలీల తాలూకు బకాయిలు అన్నీ కూడా ఒకమారు రైతు ఎట్లా చెల్లించగలడు ? కనీసం ఇప్పుడు నడుస్తున్న ఫసలీ అంతకుముందు ఫసలీ వసూలు చేసి మిగతా వెనుకటి ఫసలీల బకాయిలు మాఫీ చేస్తే కరువులోను బాధలు పడిన రైతులు చాల సంతోషిస్తారని మనవి చేస్తున్నాను. కాదు అంతా వసూలు చేయదలచుకుంటే వాయిదాలమీద వసూలు చేయాలి గాని 13,14 సంవత్సరాల బాకీలు ఒకేమారు వసూలు చేయడం అధర్మం అని మనవి చేస్తున్నాను

మత్స్య పరిశ్రమ మీద ప్రపంచ బ్యాంకు మనకు 86 కోట్ల రూపాయలు గ్రాంటు చేశారని అన్నారు. మత్స్య కార్మికులకు అనువైన గ్రామీణ ప్రాంతాలకు రోడ్డులు శాంక్షను చేశారు. కాని ఇంత వరకు ఏ కార్యక్రమం కూడా తీసుకోలేదు. దానిని ఇన్ వెస్టిగేటు చేయించడం అవీ అన్ని జరగాలి. ఇది శాంక్షన్ చేశాము అని చెప్పడం తప్ప రోడ్డు పని జరుగుతుందని ప్రజలలో విశ్వాసం లేదని మనవి చేస్తున్నాను. ధాన్యం సేకరణకు రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాము అంటున్నారు. మా జిల్లాలో ఒక్క కొనుగోలు కేంద్రమైనా ఓపెన్ చేయలేదు. రైతులకు చాల అసంతృప్తిగా ఉంది. రైతు ధాన్యం అమ్మి భూమిశిస్తు చెల్లించాలి అనుకుంటే అక్కడ కొనేవారు లేరు. అక్కడ వ్యాపారస్థులు చాల తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. మధ్య దళారీ వ్యాపారస్థులే బాగుపడుతున్నారు తప్ప రైతుకి లాభం లేదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తేనే గాని రైతుకి సహాయం జరగదు అగ్నిప్రమాదంలో 180 ఇళ్ళు కాలిపోయాయి అందులో 11-50 a,m. 100 కుళ్ళకు డబ్బు ఇచ్చారు.కారణం ఏమిటని స్థానిక అధికారులను అడిగితే మిగతా ఇళ్లు కాలేప్పుడు సగం కాలాయి,సగం ఉండిపోయాయి అని, ప్రక్క ఇంటికి అగ్ని

పోకుండా క్రిగలు, ఆకలు లాగేస్తే వాటిని పుల్డ్ హౌసెస్ అని పేరుపెట్టి 80 మందికి రిమ్యూనరేషన్ కాకుండా చేసి వారిని చాలా ఇబ్బంది పెడుతున్నారు. దానికి ఒక రిప్రజెంటేషన్ కూడా కలెక్టరుకు ఇచ్చాము. వారికి కూడా డబ్బు ఇచ్చేట్లు చూడాలని కోరుతున్నాను

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—ఒక పర్సనల్ క్లారిఫికేషన్. గౌరవ సభ్యులు చెంగారెడ్డిగారు మాట్లాడుతూ ఎన్. ఐ వాదగ్గరకు వస్తే నేను ఎందుకు పట్టి ఇవ్వలేదు అన్నారుట. నేను చెప్పినప్పుడు మూడు ముక్కలాట అడుతున్నారు. నేను వెళ్ళి చెబితే, మావాళ్ళకు చెప్పివుంటే మీరు వచ్చి చూపించి పట్టి ఇవ్వండి అని చెప్పారు వాళ్లు నేను చెబితే కూడా పోలీసువాళ్లు పట్టుకుంటే కదా.

(శ్రీ కె. కాపిరాజు (కైకలూరు). - అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని గౌరవిస్తూ నేను మా నియోజకవర్గంలోని కొన్ని సమస్యలను మీ ముందు పెట్టాలని కోరుకుంటున్నాను. మా నియోజకవర్గంలో సుమారు 4 కోట్ల రూపాయలు బకాయిలు ప్రజలు కట్టవలసివుంది. వారు ఏరకంగా ఈ బకాయిలు కట్టగలరు అనేది ఆలోచించవలసిన విషయం. అసలు 4 కోట్ల రూపాయల బకాయిలు ఎందుకు అయిందో కూడా ఆలోచించాలి తుఫానులు, భారీ వర్షాలు 5 సంవత్సరాలుగా వరుసగా వచ్చినందువల్ల ఆ బకాయి పేరుకుపోయింది, మాది చాలా బేక్‌వర్డ్ ఏరియా. దానిని అభివృద్ధి చేయడానికి ఎటువంటి సోర్సెస్ చూపిస్తారు అనేది నా ఆవేదన. వారు ఈ బకాయిలు ఎగగొట్టాలని నేను చెప్పను. మా ప్రజలకు అలాంటి అలవాటు చేయించను. వారికి మారిటోరియం ప్రకటించి 5 సంవత్సరాలు అయిన తర్వాత వారు కొద్దిగా ఆర్థికంగా పైకి వచ్చిన తరువాత వసూలు చేసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోలీసులలో ఎన్. జి. ఓ. లలో అవినీతి ఉందంటున్నాము పోలీసులకు రు. 800 జీతం ఇచ్చిన తరువాత వారు నిజాయితీగా ఉండాలంటే ఎలా సాధ్యం అవుతుంది వారికి తగినంతగా జీతాలు ఇచ్చినప్పుడే వారు నిజాయితీగా ఉండగలుగు
12-00 noon తారు. కనుక ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. మరి ఈ రకంగా ఉంటే కిందటి సారి నేను హెల్తు మినిస్టరుగారిని కొల్లేరు గురించి అడిగాను. ఇందాక స్పీకరు గారు చెపుతున్నారు.... 329 మీద మాట్లాడకూడదు అన్నారు మాకు ఎట్లా మాట్లాడాలో తెలియదు. మాకు లెసన్ నేర్పించండి మాకు ఎక్స్‌పీరియన్స్ వస్తుంది, మాకు ఎక్స్‌పీరియన్స్ లేదు, కాని ఉత్సాహము ఉంది—ఇప్పటికే సగము తగ్గిపోయింది. ఏమి చేశాము మేము. ప్రజలు అడిగితే—ఏమి చేయకపోయినా వచ్చి చూశావు అదే చాలు అంటున్నారు నా ప్రజలు. ఎన్నాళ్లని ఊరుకుంటారు. వీడు వచ్చి వెళ్లడమే కాని వీడి వల్ల పనులు ఏమీ అవవని అప్పోజిషన్ వారు ఎవరయినా చెప్పారంటే తంతారు. ఆ తన్నించుకొనే కర్మ మాకు ఏమి పట్టింది? భార్యను, బిడ్డలను విడిచిపెట్టి ఈ అసెంబ్లీ చుట్టూ తిరిగెడిటి ఏ డి ఏల కోసమా, కాదు నాయనా షష్టిపూర్తి

గురించి పెద్దలందరూ మాట్లాడుతూ వచ్చారు. తప్పో ఒప్పో జరిగిపోయినది. మన ముఖ్యమంత్రిగారు వచ్చిన వారిని కాదనరు. అయ్యా మీ ఏరియాకు ఎవరయినా వస్తే వారిని భోజనానికి పిలిచి వారికి 10 కూరలు వేసి భోజనము పెట్టి మనము వారిని ధూషిస్తామా? షష్టిపూర్తి ఉత్సవాలకు కొందరు పెద్దగాములు ద్వారా అభినందించారు, కొందరు స్వయంగా వచ్చి అభినందించారు తరువాత అన్యాయమని వారు. మీరు చెప్పుకోటున్నారు. అప్పుడు ప్రజలు అభినందించారని అనుకొని ఈవేళ ఇలాగ పరిజను అంటున్నారని అన్నప్పుడు ముఖ్యమంత్రిగారికి అప్పుడే చెప్పవచ్చు కదా? ఆవన్ని పోగు చేసుకొని వచ్చి ఈవేళ అవకాశం కోసం ఒకరి తరువాత ఒకరు ఎందుకు చెపుతున్నారు? కేలం షష్టిపూర్తి గురించే మాట్లాడడం ఎందుకు? Why do you waste so much time of the House on Shastipoorthi? నాలుగు రోజులు కూర్చొని మాట్లాడుకొనే దానికి, ఈ షష్టిపూర్తి గురించే చాలా సైము వేస్టయి పోయింది. మనము అంతా ఒక నిర్ణయానికి వచ్చాము ..

శ్రీమతి జి. ధనసూర్యవతి (నిడుమ్రోలు) - గౌరవనీయులైన అధ్యక్షా, గౌరవనీయులైన శాసనసభ్యులారా, గవర్నరు గారి పర్యటనములో అన్నీ కూడా సకర్మంగా ఉన్నాయని మనవి చేశారు. చెప్పి ఉన్నారు. అందుకు నేను ఈచిన్న అనుభవములో, వెనుకబడిన తరగుతులకు ఏదో 10 శాతం మాత్రమే మంచి చేకూరించే తప్ప—వారికి ఇచ్చిన భూములలో రాళ్లు ఉన్నాయి, ఇళ్ల స్థలాలు ఇచ్చినవి మెరక చేసుకొని ఇళ్లు కట్టుకోవాలంటే ఎంత కష్టము? ఈ ప్రభుత్వం వారికి ఏమి చేయలేదని నేను విచారంగా చెపుతున్నాను. షుగర్ ఫాక్టరీ కింద ఉన్న చల్లపల్లి రాజా భూములు 8 వేల ఎకరాలు హరిజన, గిరిజన, వెనుకబడిన తదితర వర్గాల వారికి పంచి పెట్టమని రెండు సంవత్సరములనుంచి అనేక రకాలుగా మనవి చేయడం జరుగుతోంది దానిని ఇంతవరకు ఆచరణలో పెట్టలేదు. ఆ షుగర్ ఫాక్టరీ విషయంలో జమిందారుగారు మద్రాసు వెళ్లి అక్కడ స్టే తీసుకొన్నారు. స్టేను తీసి వేయించి ఆ భూములను వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చి ఉపకారం చేయమని నేను మనవి చేస్తున్నాను. ఆనేక చోట్ల మరుగుదొడ్లు లేవు. స్త్రీలు చాలా బాధపడవలసి వస్తోంది. హాస్పిటల్ సౌకర్యములు లేక పోవడం వల్ల మచిలీపట్టణానికి బయలు దేరి గర్భిణి స్త్రీలు వస్తూ ఉంటే దారిలోనే డెలివరీ జరిగి పాశ్చాపాయ పరిస్థితులు రావడం కూడా జరుగుతున్నాయి. ప్రభుత్వం వారు అనేక సందర్భాలలో అన్నీ చేస్తున్నామని చెపుతున్నా వెనుకబడిన వర్గాల వారికి మంచి చేయడం లేదని చెప్పడానికి నేను చాలా విచారిస్తున్నాను. వెనుకబడిన వర్గాల వారికి 90 శాతం అయినా ఎక్కువ చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

شری شوراؤ سنکر ( ) جناب اسپیکر صاحب ۔ اس ایوان میں گورنر صاحب کے خطبہ پر جو قرارداد سکر پیش کیگئی ہے میں اوسکی تائید کرتا ہوں ۔ یہ خطبہ کن حالات میں ہاؤس کے سامنے پیش ہوا ہیں ایوان میں پیش کرنا چاہتا ہوں ۔

آج جنتا پارٹی سٹر میں برسراقتدار ہے اوسکی ناکامیاں ہمارے سامنے ہیں ۔اس حکومت نے اپنی ناکامیوں کا ثبوت دے دیا ہے۔ خاص طور پر کسانوں کے تعلق سے تو جنتا پارٹی کی پالیسی ایک زہر آمیز پالیسی ہے۔ خاص طور پر گیے اور اجناس موردی کے تعلق سے اور کسانوں کے تعلق سے جنتا پارٹی رسوا ہوچکی ہے جنتاپارٹی کے دور میں ہندوستان میں ہر جگہ فرقہ وارانہ فسادات ہوئے اور خاص طور پر آر ۔ ایس ۔ایس ۔ اور جن سنگھ کی طرف سے جو ہندوستان کو ہندو راشٹر بنانا چاہتے ہیں حال ہی میں ہمارے ہندوستان میں جو فرقہ وارانہ فسادات ہوئے اوسکا سہرا جنتا پارٹی کے سر ہے جنتا پارٹی کی پالیسیوں کی ناکامیوں کا ثبوت خود اتر پردیس اور بہار میں ملتا ہے۔ ان کی حکومت میں ہر جگہ افراتفری پھیلی ہوئی ہے۔ اس کی پوری ذمہ داری جنتا پارٹی کے سر ہے۔ جو لوگ پہلے جنتا پارٹی میں شریک تھے ۔ وہ اب بچھتارہے ہیں ۔ جنانچہ شریکا کلم کے جنتا پارٹی کے جتنے ممبر تھے ۔ وہ اب ہمارے ساتھ آکر بیٹھ گئے ہیں ۔ میں آپ سے عرض کردینا چاہتا ہوں کہ آج جنتا پارٹی ٹکڑے ٹکڑے ہورہی ہے۔ جنانچہ دو ۔ تی کا قصہ ہمارے سامنے ہے۔ شریمتی اندرا گاندھی کے زمانہ میں اسمبلی بلائنسگ کو عملی جامعہ پہنایا گیا اوس وقت آپ نے کہا یہ غلط کام ہے لیکن آج آپ ہی کی پارٹی اوس پروگرام کو اپنا رہی ہے۔ یہ خودجنتا پارٹی کی ناکامی کا ثبوت ہے۔ اپنی ناکامیوں پر غور کرنے کے بجائے جنتا پارٹی کے لوگ ہمارے اسٹیٹ کی کامیابیوں پر کیچڑ اچھالنے کی کوشش کررہے ہیں لیکن عوام بچوں واقف ہیں ۔ ہمارے درشاں کسی کی گندسے نہیں آسکتی ۔ ہمارے کارناموں کی وجہ سے آپ میں حسد اور جلن اور بغض اور ہماری جانب سے نفرت پیدا ہوگئی ہے اور بات خود آپ کا ضمیر جانتا ہے۔ ہماری حکومت نے بجایب سمتیوں آپ کے ممبروں کو بھی موقع دیکرآپ کا مورل ہم نے اونچا کیا۔ہماری حکومت نے فوڈ فار ورک کا پروگرام شروع کیا اور آج مختلف پارٹیوں کے ایم ۔ایل ۔ایز عوام کے ساتھ مل کر کام کررہے ہیں ۔ لوگوں کو روزگار مل رہا ہے سڑکیں تالاب مدارس وغیرہ بنارہے ہیں ۔ جنانچہ میری کانسٹی ٹیونسی میں جو بلک ورڈ کانسٹی ٹیونسی ہے ہم نے (۱۶۰۰ ں اناج تقسیم کیا ۔ اور اسی طرح ہم نے اوس اسکیم کو امپلمنٹ کیا ۔ اسکے برخلاف جنتا پارٹی فوڈ فار ورک پروگرام نہیں چلا سکی ۔ ہم نے اس سلسلہ میں جو کچھ کیا خود آپ کے سامنے ہے۔

اسکے علاوہ ہم نے ملک میں امن قائم رکھا جماعت مجلس اتحادالمسلمین نے بھی ہم سے اتحاد کرلیا ہے اور اب ہندو مسلم مسلمان مل جل کر گورنمنٹ کررہے ہیں یہ بات خود ہماری کامیابی کا ثبوت ہے۔

جہاں تک نوماور جبریس کا تعلق ہے ہم ترقوں کی ریاستوں سے آگے بڑھے ہوئے ہیں۔ لیکن کتنی افسوس کی بات ہے کہ الکٹریسٹی جرٹریس کے لئے جتنا پارٹی کی مرکزی حکومت نے ہمیں کنٹرکٹ کٹرس مہیا کرنے سے انکارکردیا یہ افسوس کی بات ہے۔

آپ خود سوچئے اسے گریبان میں منہہ ڈال کر غورکیجئے۔ ہماری حکومت نے کیا کارنامے کیا کیا ہیں اوبھیں بتلانے کی ضرورت نہیں آپ کو خود معلوم ہے شکریہ۔

(శ్రీ సిహెచ్. కాశయ్య (కొత్తగూడెం) — అధ్యక్షా, గవర్నరుగారి 12-10 p m ప్రసంగం చూపిన తరువాత యిందులో ఒక్క అంశం తప్ప మిగతా ఏ అంశం అభినందించదగినదిగా కన్పించడంలేదు. గోదావరి జలాల సమస్య పొరుగు రాష్ట్రాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చించి చాల రోజులుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ శాఖ మంత్రిగారిని అభినందిస్తున్నాను. వేదవర్గాల ప్రజల విశ్వాసంతో ఎన్నికలలో గెలిపించడం జరిగింది. ఎన్నికల తరువాత 11 మాసాలలో ఈ ప్రభుత్వం గ్రామ స్థాయిలో ఏమి చేసినది అనే విషయం మేము విమర్శిస్తూ ఉంటే అవతలి పక్షం బాధపడేదాని ంచెు వారే ఆత్మ విమర్శ చేసుకుంటే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాము. ప్రజలకు యిచ్చిన వాగ్దానాలు, ఎన్నికల ప్రణాళికలో యిచ్చిన వాగ్దానాలు, బలహీనవర్గాలకు యిళ్ళు కట్టిస్తామని యితర సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. భూ సంస్కరణలు చిత్తశుద్ధితో అమలు చేస్తామని మాటలు చెప్పారు. పట్టణ ఆస్తుల పరిమితి తీసుకువస్తామని చెప్పారు వేదవారికి యిళ్ళు కట్టిస్తామని చెప్పారు. ఈ మాటలు అన్నీ ఏమి అయినాయి? ఎక్కడ యింతవరకు వారు ఆ కార్యక్రమం చేశారో దయచేసి అవతలి పక్షంలో ఉన్న సోదరులను ఆత్మవిమర్శ చేసుకోమని కోరుతున్నాను. ఈనాడు ఎవరైనా ఒక విమర్శ చేస్తున్నాము అంటే ఈ ముఖ్యమంత్రిపోతే మాకేదో ముఖ్యమంత్రి సీట్ వస్తుందనే భ్రమలో లేము మన అందరికి ప్రజలపట్ల బాధ్యత వున్నది మనమంతా ప్రజలనుంచి వచ్చాము కాబట్టి ప్రజలకుయిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో మనం ఏమి చేస్తున్నాము అనేదాని విషయమై మేము చెపుతున్నాము మా విమర్శలు అర్థంచేసుకొని ఏదైనా తొందరపాటుచర్యలనో, అధికారం చేతిలో రావడంవల్ల అహంభావం కలగడంవల్లనో, చుట్టూ చేరిన భజనపరులు కలిగించిన అభిప్రాయాలవల్లనో తొందరపడి ఏవైనా పనులు చేసి ఉంటే వాటిని సరిదిద్దుకోమని మనవిచేస్తున్నాను.

వి. ఐ. బి. లోనింగ్ స్టాప్ చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు కాని ఈ 9 మాసాలుగా జరుగుతున్నది. గ్రామాలలో అప్పులు యిచ్చేవారు లేక పోగా ముఖ్యమంత్రిగారు వస్తే కోటి రూపాయలు అప్పులు పంచడం, మంత్రిగారు వస్తే కొన్ని లక్షల రూపాయలు అప్పులు యిచ్చే పద్ధతి జరుగుతున్నది. ఈ అప్పులు యివ్వడంలో కూడ లోన్ ఆర్డర్స్ చేతికి యిస్తున్నారు. ఇచ్చిన మూడు మాసాలదాకా వారి చేతికి డబ్బు రావడం లేదు ఇళ్ళ స్థలాల విషయంలో 11 లక్షల మందికి యిళ్ళ స్థలాలు యిస్తే ఈ నాడు 5 లక్షల మందికి కూడా యింటిని ఏర్పాటు చేసుకొనే అవకాశం లేకపోయింది. ప్రతిపక్షాలవారు అవతలి పక్షం వారు అందరము కోరాము. పేదవారు యిళ్లు కట్టుకోడానికి ప్రభుత్వం డబ్బు సహాయం చేయాలని తీర్మానం ద్వారా కోరాము ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసినది ? అవతలి పక్షం సోదరులు యిక్కడ బాహాటంగా విమర్శించడానికి పార్టీ డిసిప్లిన్ అడ్డం వచ్చినా కనీసం పార్టీలో అయినా ముఖ్య మంత్రి మీద ఒత్తిడి ఎందుకు తీసుకురారు ? మంచి కార్యక్రమాలకు ఎందుకు కృషి చేయరు అని అడుగుతున్నాను. భార్గవా కమిషన్‌ను రద్దు చేసినది పోలీసు వారి ఒత్తిడికి లొంగి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి భార్గవా కమిషన్‌ను బుట్టదాఖలా చేసినది చేసిన తరువాత పోలీసు శాఖలో, అధికారులలో అమితానందం కలిగింది. ఆ ఆనందం ఫలితంగా ఒక రకమైన అహంకారం వచ్చింది. ఈ నాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పోలీసు రాజ్యంగా, పోలీసు ప్రభుత్వంగా మారిందని తీవ్రమైన ఆరోపణ చేస్తున్నాను. పేదలలో చైతన్యం వచ్చి పేదవారు తమ హక్కుల కోసం అడుగుతూ ఉంటే—జగిత్యాల తాలూకాలో రెండు ఎమ్ ఎల్ ఎ సీట్స్ కాంగ్రెస్ ఐ గెల్చుకున్నారు అక్కడ ఉండే పేద ప్రజలు మీ మీద విశ్వాసంతో ఓట్లు వేశారు. ఆ పేద ప్రజల సమస్యల గురించి మీ తరపున ఉన్న వారు ఎవరైనా ఆలోచించారా ? వారు తమ కోరికల గురించి అడుగుతూ ఉంటే యిది తిరుగుబాటు అని నక్సలైట్ అని, దుర్మార్గులు అని ఆలోచన చేయడం ఏ మాత్రం న్యాయం అని అడుగుతున్నాను. ఈ నాడు కూడా ప్రశ్నిస్తున్నాను మీరు ఎన్నికలలో ప్రవేశించిన రోజున మీ వద్ద యివ్వాళ కనబడుతున్నటువంటి యింత మంది భూస్వాములు మీ దగ్గర లేరు యింతమంది ధనవంతులు లేరు. ఎన్నికలలో గెలిచారు మీ ప్రభుత్వం ఏర్పడింది. ఇవ్వాళ ఆంధ్రదేశంలో కొంచెం రాజకీయాలతో సంబంధం ఉన్న ధనవంతులు, పెట్టుబడి దారులు, భూస్వాములు మీ ముఖ్యమంత్రిగారి చుట్టూ, మీ పార్టీ చుట్టూ తిరుగుతున్నారా లేదా అని ఆత్మవిమర్శ చేసుకోండి. ఏ ధనవంతుడు అయినా మిగిలిపోయినాడా ? అతను కాంగ్రెస్‌లో ఉండినా మీ ముఖ్యమంత్రిగారి చుట్టూ తిరుగుతున్నారు. మీ చుట్టూ తిరుగుతున్నారు. ఇందులో ఉన్న రహస్యం ఏమిటి ?

ఇవ్వాళ మీ పార్టీయొక్క స్వరూపం ఏ విధంగా ఉన్నదో దయచేసి ఆత్మ విమర్శచేసుకోండి పేదల పార్టీ అని, పేదవారికి ప్రతినిధులుగా ఉన్నాను అని చెప్పుకొనే నైతిక స్థితి ఉన్నదేమో ఆత్మవిమర్శ చేసుకోండి అని కోరుతున్నాను. ఈ నాడు వున్న చెన్నారెడ్డిగారి ప్రభుత్వం భూస్వాములకు, పెట్టుబడిదారులకు,

వ్యాపారస్థులకు, రాజకీయాలను వ్యాపారంగా మార్చుకొని కోట్లాది రూపాయలు సంపాదించుకొనే వారికి ప్రాతినిధ్యం వహిస్తుందని మనవి చేస్తున్నాను. ఇంత మెజారిటి ఉన్నప్పటికి యితర పక్షాలను లొంగదీసుకొనే రాజకీయ అవినీతికి పాల్పడ్డారు అని తీవ్రమైన ఆరోపణ చేస్తున్నాను. సరాసరి ప్రజలలో ఎన్నికలలో 175 మంది సభ్యులు ఉన్నప్పటికి మిగత పక్షాలలో ఉన్నటువంటి వారిని ఎందుకు వత్తిడి చేసి లొంగదీసుకుంటున్నారు? ఈ విధమైన రాజకీయ అవినీతిని తప్పుదు సాంప్రదాయాలను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని అని అడుగుతున్నాను. పోలీసు దౌర్జన్యం పెరుగుతూ వున్నది వేదవారు తమ హక్కుల కోసం ముందుకు వచ్చి అడుగుతూ ఉంటే హరిజనులు గిరిజనులు తమకు భూములు కావాలని అడుగుతూ ఉంటే భూస్వాములు చేసే దౌర్జన్యాలను అణచి వేయమంటే-గత ప్రభుత్వం 5 సంవత్సరాలుగా భూస్వాములకు ప్రాతినిధ్యం వహించి చేసిన దౌర్జన్యాలను అరికట్టమంటే యివ్వాళ మీరు, ఉన్న కల్లోలిత ప్రాంతాలను రద్దు చేయకుండా అదనంగా కల్లోలిత ప్రాంతాలను తీసుకువచ్చి ప్రజలను హింసిస్తున్నారని మనవి చేస్తున్నాను. ఒక మాట మాత్రం స్పష్టంగా చెప్పవలసివున్నది మాజీ మంత్రి వెంగళరావుగారు చేసిన అడికార దుర్వినియోగం మీద జిమద్‌లాల్ కమీషన్‌ను వేస్తే ఆ కమీషన్ మొదటి రిపోర్టు యిచ్చి 7 మాసాలు అయితే, దానిమీద చర్య తీసుకోవలసిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తే ఈ రాష్ట్రప్రభుత్వం, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమి చేస్తున్నారని అడుగుతున్నారు ఆ నివేదికలో యితను అధికార దుర్వినియోగం చేశారని, ఆతను అక్రమ పరిపాలన చేశాడని. డబ్బు దుర్వినియోగం జరిగిందని స్పష్టంగా ఆరోపణలు రుజువు అయిన తరువాత కూడ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నారని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆ నైతిక స్థాయి ఉన్నట్లయితే ఆ ధైర్యం ఉన్నట్లయితే ఎందుకు వచ్చినటువంటి రిపోర్ట్ మీద యాక్షన్ తీసుకోవడం లేదని అడుగుతున్నాను. పట్టిపూర్తి గురించి సోదరులు ఏదేవేదో హెచ్చరికలు చేస్తూ చెపుతూ వచ్చారు. ఈపట్టిపూర్తిసందర్భాలలో జరిగిన వ్యవహారాలు మీకు తృప్తికరంగా ఉన్నాయా, ప్రజలకు తృప్తికరంగా ఉన్నాయా, ఒకవైపు రైతులలో ఆందోళన అసంతృప్తి. వేద ప్రజలు అసంతృప్తిగాఉన్నారు. మరొకవైపు విద్యార్థుల కార్మికుల సమస్యలు వస్తే వారితో సంప్రదించడం, మాట్లడే వైఖరి కూడ రాష్ట్రప్రభుత్వం అవలంభించడం లేదు. అందుచేత ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైనదని భావన ప్రజలలో వస్తున్నది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి ఆ పార్టి బలపరుస్తున్న సోదర సభ్యులందరికి విజ్ఞప్తిచేస్తున్నాను. పరిస్థితులను చక్కదిద్దుకొనే ప్రయత్నం చేయవలసి వున్నది మనమందరం కలసి ప్రజల విశ్వాస నశించకుండా చేయవలసి వున్నది. ప్రజలలో విశ్వాసం పోతే ప్రజాస్వామ్యం దెబ్బతింటుంది కాబట్టి ప్రజల విశ్వాసం, వేద ప్రజల విశ్వాసం పమ్మి చేయకుండా కాపాడడం కోసం-తప్పులు జరిగినాయి. అని అంగీకరించి వాటిను సవరిద్దుకొని మనం ముందుకు పోవలసిన అవసరంవున్నదని ప్రభుత్వము. రాష్ట్రముఖ్యమంత్రి సోదరులు ఆలోచిస్తారని, నిర్మాణాత్మకంగా దృష్టితో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. 12-20 p m.

శ్రీ పి. వెంకట్రావు (నూజీవీడు) :—అధ్యక్షా, గవర్నరు గారికి ధన్యవాదాలు తెలియచేయవలసిన అవసరం వున్నది. ఇది ప్రతి సంవత్సరం జరిగేటటువంటి కార్యక్రమం. మన రాష్ట్రానికి సంబంధించి, మన ప్రజల సంబంధించి విషయాను సమీక్షించుకొనేటప్పుడు ప్రభుత్వం గాని, ప్రతిపక్షాలు గాని యిందులో వెలకట్టవలసిన అవసరంలేదు. కాని నిజంగా రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆర్థిక పరిస్థితులను ప్రజల పరిస్థితులను సమీక్షించినప్పుడు— నాలుగు రోజులుగా యిక్కడ జరుగుతున్నవి చూస్తే—రాజకీయాలను మనస్సులో పెట్టుకొని దీనిని ఒక లక్ష్యంగా సాధించుకోవడం కోసం చేసిన ఉపన్యాసాలు అని అనిపిస్తున్నవి. పష్టిపూర్తి గురించి యింకో పూర్తి గురించి మాట్లాడడం తప్ప ప్రజావసరాల గురించి ఎందుకు మాట్లాడలేక పోయారు? ప్రజల అవసరాలు అని బైట మీటింగులు పెట్టి మమ్ములను తిట్టడం జరుగుతున్నది ఇక్కడకు వచ్చి ఆ విషయాలను మాట్లాడకుండా కూర్చునే స్థాయికి ఎందుకు దిగజారారో అర్థం కావడం లేదు.

నేను తులాభారం విషయంలోకి వెళ్ళడం లేదు, లచ్చన్నగారు షష్టిపూర్తి చేసుకున్నారో, లేక ఏ పూర్తి చేసుకున్నారో మాకు తెలియదు. నాకు ఒక కార్డు వచ్చింది అధ్యక్షా, సైము చాల తక్కువగా వుంది కాబట్టి, నేను కొన్ని ముఖ్యమైన విషయాలు మనవి జేస్తాను

అధ్యక్షా, ఇప్పుడు నేను నాలుగు ముఖ్యమైన విషయాలు మనవి జేయదలచుకున్నాను ఒకటి—సెవెన్త్ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు గురించి యిందులో మనవి జేయడం జరిగింది ప్రభుత్వం ఎందుకనో కొంచెం తృప్తి వెల్లడించింది నేను మాత్రం తృప్తి పడలేదు దానికి కారణాలున్నాయి. తృప్తిపడక పోవడానికివారు కారణాలు ఒక రకంగా చెబుతున్నారు. నేను తృప్తిపడక పోవడానికి గల కారణాలు మనవి జేస్తాను. ఇంతకుముందు ఏడబ్బు అయితే మొత్తం కేంద్రం దగ్గర పెట్టుకుని, కార్యక్రమాలకు వారి వద్ద నిండి యిస్తూ వుండేవారో అటువంటిది మానివెసి, టాక్సు రూపేణా ఏడయితే వస్తుందో ఆ డబ్బును కొంత షేర్ గా ముందుగానే ఏ స్టేట్ కు ఎలాట్ చేయడం జరుగుతుందనే మాట తప్ప, సెవెన్త్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా రాష్ట్రీ ప్రభుత్వాలకు జరిగిన మేలు ఏమిటో నాకు అర్థం కాలేదు. సెవెన్త్ ఫైనాన్స్ కమిషన్ వలన రాష్ట్రీ ప్రభుత్వాలకు కొత్తగా పమ్ము వస్తున్న వనరులేమిటో నాకు అర్థం కాకడం లేదు. కేంద్ర ప్రభుత్వం మనల్ని చిన్నచూపు చూసింది. మన అవసరాలను ఏ మాత్రం కూడా దృష్టిలోకి తీసుకోలేదు మన అవసరాలను సరిగా అంచనా వెయ్యలేదు. అక్కడ వున్న ప్లానింగ్ కమిషన్ వక్రభాష్యం చెప్పి, మన అధికారులు చెప్పిన మాటలను కూడా విర్లత్యపెట్టి, మనను సర్ ప్లస్ స్టేట్ గా, మనది సర్ ప్లస్ బడ్జెట్ గా ట్రీట్ చేసి మనకు అన్యాయం చేసిందని నేను మనవి జేస్తున్నాను డెఫిసిట్ బడ్జెట్ ఏ రాష్ట్రాలలో వున్నదో ఆ రాష్ట్రాలకు పంచడం కొరకు 1200 కోట్లు వేరే పెట్టడం జరిగింది. సెవెన్త్ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం ఆ 1200 కోట్లు వారి బొక్కసంలో వారు పెట్టుకున్నారు, అందులో మనకు రావలసిన వాటా ఏమైనా వుందా? అంటే పెద్ద బండిస్తున్నా అని మాత్రం నేను మనవి జేస్తున్నాను ఎవరని సర్ ప్లస్ స్టేట్ గా డిక్లేర్ చేశారు? అంటే—మనకున్న

జనాభాగాని, ఏ న రాష్ట్రం యొక్క వైశాల్యం గాని, మనకన్న వనరులు గాని చూస్తే, మద్రాసుతో పోల్చినా, కేరళతో పోల్చినా, మనం ఎక్కడనో కొన్ని మైళ్ళ వెనకాల వున్నాం కాని, మద్రాసు రాష్ట్రాన్ని – వారికి రావలసిన 20 కోట్లో. 30 కోట్లో ఆక్కడ మధ్యనిషేధం వుంది కాబట్టి రావడం లేదని, వారిని డెఫిసిట్ స్టేట్ గా డిక్లేర్ చేసి వారికి ఎక్కువ ధనాన్ని కేటాయించడం జరిగింది. మన రాష్ట్రానికి అన్యాయం జరిగింది. ఎందుకని యిక్కడవున్న అపోజిషన్ పార్టీవారుగాని, మరొకరుగాని ఈ విషయాన్ని లేవనెత్తడం లేదని నేను అడుగుతున్నాను జనతాపార్టీవారు యిక్కడ గవర్నమెంటుగా తయారై, మేము కూడా యిక్కడ గవర్నమెంటు రన్ చేస్తామనే ధీమాతో మాట్లాడం తప్ప ఈ మాట ఎందుకని కేంద్రప్రభుత్వానికి చెప్పలేకపోతున్నారని నేను అడుగుతున్నాను, మన అధికారాల్ని చెప్పలేదా ? అంటే చెప్పారు పోయినసారి చెప్పారు. మాది డెఫిసిట్ స్టేట్, మాకున్నన్న వనరులు చాలడం లేదు మాకు వున్నది అగ్రికల్చర్ తప్ప, ఇండస్ట్రీయలైజ్ కాపోవడం వల్ల మేము చాలా నష్టపోతున్నామని చెప్పినా కూడా కేంద్రప్రభుత్వం, సెవెన్త్ ఫైనాన్స్ కమిషన్ మన రాష్ట్రానికి తీరని దోరిహం చేశారని నేను మనవి జేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఈ రాష్ట్రి యెడల కేంద్రప్రభుత్వం ఎటువంటి ధోరణిలో వున్నదో నేను మనవి జేస్తున్నాను ఇక్కడ ధాన్యం విపరీతంగా వండుతున్నది. దానిని ఎఫ్.సి.ఐ కొనాలి. రైతువద్ద ధాన్యం ఎఫ్.సి.ఐ. కొనాలని మనం గత అసెంబ్లీలో చెప్పాము. బయటకు వెళ్ళి ఆల్ పార్టీ యాక్షన్ కమిటీస్ వెయ్యాలని చెప్పారు. వేసుకున్న తరువాత ఏమి జరిగింది అని నేను అడుగుతున్నాను. ఎవరయినా అపోజిషన్ మెంబర్సు లేచి చెప్పమని నేను అడుగుతున్నాను. ఎఫ్.సి.ఐ రైతుల వద్ద నుంచి కొన్న ధాన్యం ఎక్కువ, రైస్ మిల్లర్ల నుండి కొన్న ధాన్యం ఎక్కువా? అని చెప్పమని నేను అడుగుతున్నాను. ఎందు ని రైతుల వద్ద నుండి గాక, రైస్ మిల్లర్ల నుండి ఎక్కువ ధాన్యం ఎఫ్.సి.ఐ కొన్నదని నేను అడుగుతున్నాను. ఏ ధాన్యాన్నయితే రైతుల దగర నాణ్యం కాదని ఎఫ్ సి ఐ. చెప్పిందో, దానిని వారు రైస్ మిల్లర్లకు రూ 45–50 లకు ధారాదత్తం చేసిన తరువాత, ఆ ధాన్యాన్నే మిల్లర్ల నుండి కొనడానికి ఎఫ్ సి ఐ ముందుకు వచ్చింది. కేంద్రి ప్రభుత్వం, ఎఫ్ సి ఐ. రైస్ మిల్లర్సు లాలూచిపడి లంచం తీసుకుని యిదంతా జనతాపార్టీ ప్రభుత్వం నడిపించే నాటకంకాదా అని నేను అడుగుతున్నాను. దీనితో రాష్ట్రి ప్రభుత్వానికేమయినా సంబంధం వుందా? అని నేను అడుగుతున్నాను. మాట్లాడరు. దీనిగురించి బయట మాత్రం కరపత్రాలు వేస్తారు జనతావారు, నేను అడుగుతున్నామ. సరాసరి ఎన్ని లక్షల ధాన్యం రైతుల వద్ద నుండి ఎఫ్ సి.ఐ కొన్నది చెప్పండి.మీకు సిగ్గులేదా ? అన్ని అన్నారు నిన్న లచ్చన్న గారు. 12-30 p.m.

శ్రీ జి. లచ్చన్న :—మిమ్మల్ని అనలేదు.

(శ్రీ పి వెంకట్రావు :—నన్ననలేదు. మా పార్టీని అన్నారు మా నాయకుణ్ణి అన్నారు. మంత్రి పదవిలో వున్న సభ్యుడిని అన్నారు, నేనడుగుతున్నాను ఎక్కడనో పంజాబు నుంచి లారీలతో ధాన్యం తీసుకొచ్చి మిర్యాలగూడలో వున్న గొడౌన్సు నింపవలసిన గతి కేంద్రప్రభుత్వానికి, ఎఫ్ సి.ఐకి ఎందుకు పట్టింది ? ఇక్కడ రైతువద్ద ధాన్యంలేదా? అక్కడ 9 లక్షల టన్నుల ధాన్యం అప్పుడే కొన్నారే, 2 లక్షల టన్నుల గోధుమలు నార్తు ఇండియాలో అప్పుడే కొన్నారే ఇక్కడి ఆంధ్ర రాష్ట్రంలో మీరు కొన్నది ఎంత? అని నేనడుగుతున్నాను కేంద్ర ప్రభుత్వానికిగాని, మీకుగాని ఆలోచన లేదా మాట్లాడరేమిటి? అని నేనడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వంగాని, మీకు గాని ఆలోచనలేదా? మాట్లాడరేమిటి? కేంద్రప్రభుత్వం దృష్టికి ఈ విషయం ఎందుకు తీసుకెళ్ళరు ?

(ఇంటరప్షన్స్)

12-30 p. m. అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మేటర్. ఆవసరమైతే సాయంత్రానికి ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించండి నేను మాత్రం ఈ విషయం మాట్లాడి తీరుతాను ఇక్కడ రైతుకు జరుగుతున్న అన్యాయం నేను చెబుతున్నాను. ఆల్‌పార్టీ యాక్షన్ కమిటీ అని చెప్పి—ఇక్కడ రైతుల నుండి ఒక్క కిలో ధాన్యం అయినా ఎఫ్ సి.ఐ తో కొనిపించగలరా ? అని నేను అడుగుతున్నాను. రైస్ మిల్లర్ల దగ్గర ఎందుకు కొన్నారని నేను అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

రాష్ట్రప్రభుత్వానికి ఎఫ్.సి.ఐపై కంట్రోల్ లేదు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? స్టేట్ సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు ఎన్నిలక్షల టన్నులు కొనగలదని నేను అడుగుతున్నాను. స్టేట్ సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు కొనవలసిన పని లేదు. ఇది చాలా తీవ్రమైన విషయం. రాష్ట్ర ప్రభుత్వానికి యిది సాధ్యమయ్యేపనికాదు. లక్షల టన్నుల ధాన్యం పంజాబులో కొని ఆంధ్రరాష్ట్ర గొడౌన్సు నింపుతుంటే యిక్కడ జనతాపార్టీ ఏమి పొడిచెట్టు చేస్తున్నదని నేనడుగుతున్నాను అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మాటర్ నేను వాస్తవం చెబుతున్నాను. వెస్టు గోదావరిలో అక్టోబరు నెలలో వచ్చిన ధాన్యం రైతులు ఎఫ్.సి.ఐ కాదంటే మిల్లర్లకు రూ. 45-50 లకు అమ్ముకున్నారనేది నగ్నసత్యం. ఇది అందరికీ తెలుసు ఆంధ్రరాష్ట్రంలో, ఒక్క కృష్ణా జిల్లాలోనే 9 వేల టన్నుల బియ్యాన్ని రైస్ మిల్లర్లనుండి ఎఫ్ సి ఐ ఎట్లా కొనగలిగిందని నేనడుగుతున్నాను ఈ ధాన్యం ఎఫ్ సి ఐ రైతులలో ఎనికిరాని ధాన్యం అని అనడం నిజంకాదా ? అని నేను అడుగుతున్నాను ఈ విధమైన దుర్మార్గం సాగడానికి వీల్లేదు మీరనుకుంటున్నారేమో—వైన జనతా పార్టీ ప్రభుత్వం వుంది యిక్కడ తమాషా చేద్దామని—ఎఫ్.సి.ఐ. వై ఏమి చేయాలో — ఉద్యమం నడపడానికి కాంగ్రెస్ పార్టీ తరపున మేము సిద్ధముగా వున్నాం, మీరుకాదని నేను చెబుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—చెర్రిజరి లెంచీలకు చెందిన గౌరవ సభ్యులు ఇంకా ఎక్కువ అవకాశం కావాలి అంటున్నారు చర్చను పొడిగించడానికి ప్రతిపక్షంగా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు

శ్రీ సి. దాసు :—సాయంత్రం కౌన్సిలులో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసి ఉంది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వెంకట్రావుగారూ, మీఉపన్యాసం ముగించండి.

శ్రీ పి. వెంకట్రావు —ఏ రాష్ట్రంలో ప్రణాళికా కార్యక్రమాలు అమలు చేయాలన్నా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపై ఆధారపడి ఉంటుంది. చెరుకు ధరలకు సంబంధించి నిన్ననే రూలు 829 క్రింద వచ్చింది ఈ విషయమై ఏప్రిలు, మే నెల తరువాత పరిస్థితి ఏ విధంగా మారొచ్చుటలో ఏర్పడేది కేంద్ర మంత్రి మోహన్ ధారియా గారు పూనాలో చెప్పారు;

The Union Minister for Co-operation and Civil Supplies Mr. Mohan Dharia is not very happy with the sugar de-control and fears that the prices would shoot up to Rs. 5 or 6 a kilo in a couple of year if things were allowed to degenerate.

ఈ రకంగా ఎలా చేసిన పలితంగా చెరుకు రైతులు కాని ఇతర రైతులు కాని సర్వ నాశనమైపోతున్నారు రాష్ట్ర ప్రభుత్వమైనా, కేంద్ర ప్రభుత్వమైనా ఇక్కడ ప్రజలను కాపాడుకోవలసిన బాధ్యత ఉంది. ఈ దేశ ఐక్యతను కాపాడుకోవలసిన బాధ్యత ఉంది అటువంటి ఆలోచన లేదు. పార్టీ ఐక్యత కాపాడుకోడానికి ఇద్దరు ఉప ప్రధాన మంత్రులను ప్రక్క ప్రక్క రాష్ట్రాలవారిని వేసుకుని ఈ దేశం ఐక్యతను కాపాడడానికి పర్యత్నించడం సిగ్గుచేటు అని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి టి ఆత్మీకాంతమ్మ (క్షీమాయత్‌నగర్).—అధ్యక్షా, 1876 ఫిబ్రవరి 18వ తేదీన బెంగాలులో ఒక మహోజ్యోతి ఆవిర్భవించింది. అది చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ అనంతంలో కలిసిపోయింది. ఆమె సరోజిని నాయుడు. ఆమె శత జయత్యుత్సవాలు ఒక సంవత్సరంపాటు దేశమంతటా జరుగుతాయి. గవర్నరుగారి పర్యసంగంలో ఈ విషయమై ఎటువంటి ప్రస్తావన లేదు. రవీంద్రనాథ టాగూరు సెంటనరీ సందర్భంలో రవీంద్రభారతి ఆయన స్మృతి చిహ్నంగా నిర్మించారు కేంద్ర ప్రభుత్వమే ఇవి జరుపుతున్నప్పటికి, ఆమె ఆంధ్రుల అనుంగు కోడలు. ఆంధ్రులకు గర్వకారణమైన ఆమె శతజయంత్యుత్సవాల గురించి ఎట్టి ప్రస్తావన గవర్నరుగారు చేయకపోవడం శోచనీయం దీనికి నేను చాలా బాధ పడుతున్నాను రవీంద్రనాథ టాగూరు శత జయంత్యుత్సవాలు, గాంధీ శత శత జయంత్యుత్సవాలు, వివేకానంద శత జయంత్యుత్సవాలు జరిగినప్పుడు పార్లమెంటులో పర్శిడెంటు ఎడ్రసులో వాటిగురించి, చెప్పడం అలవాటు. సరోజిని నాయుడు గురించి తెలియని వారుండరు ఉప్పు సత్యాగ్రహంలో గాంధీగారు అరెస్టు అయిన తరువాత భారం ఆమె చేతులలో పెట్టారు. ఆమె మహా కవయిత్రి. నైటింగేల్ ఆఫ్ ఇండియా అని పర్పంచమంతటా పేరు పొందిన మహిళ. దేశంలో

కమ్యూనల్ హార్మనీ కోసం ఆమె ఎంతో కృషి చేసింది. గాంధీగారి శిక్షణలో ఆమె శిష్యురాలిగా అనే మైన గొప్ప గుణాలు ఆమె అవరచుకోవడమే కాక గాంధీగారితో పాటు అన్ని సేవ లో మత సామరస్యం తెవడంనుంచి అంతర్జాతీయంగా హరిజనుల కొరకు పోరాడడం వరకు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అన్ని దశలలోను. జలియన్ వాలా బాగ్ దురంతాల గురించి ఇంగ్లండులో ప్రజలకు
12-40 p m తెలియచేయడంలోను ఆమె మహా నక్తగా మహా వ్యక్తిగా పేరు పొందింది గవర్నరు గారి ప్రసంగంలో ఆమె గురించి ఎటి ప్రస్తావన లేకపోవడం శోచనీయమని చెబుతున్నాను. నేను ధీనిని గర్హిస్తున్నాను మన రాష్ట్రములో పట్టిపుర్తి ఉత్సవము అని గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నప్పుడు ఇటువంటి మహాపురుష గురించి, మన రాష్ట్రానికి కోడలు అయిన ఆమె గురించి ఒక్క విషయమైన గవర్నరుగారి ప్రసంగంలో మెన్షన్ చేయకపోవడం శోచనీయము పట్టిపుర్తి గురించి నేను ఏదో అందరిలాగ చెబుతున్నాను అని కాదు. చెప్పవలసివదే. ఎవరో చెప్పే దానిని అనాలని కాదు దీనిని ఆపింది ఎవరు? ఇక్కడ చెప్పేవాళ్ళు చెబుతూ వుంటే చెప్పకుండా వున్నవారు కొందరు. అసలు యిక్కడ ప్రారంభించింది ఎవరు? ప్రతిపక్షమువారు కంటె అసలు ప్రారంభించినది వారి పార్టి వారే. కొందరు మనసులో బాధపడుతున్నారు. కొందరు పైకి చెబుతున్నారు. రమణ మహర్షి ఒక ఒకమాట చెప్పారు. If words are powerful how much the mother of all words is powerful! చెప్పినవారు ఇంకాఎక్కువ బాధ పడుతున్నారు అన్నారు. రెండు ఓపినియన్స్ లేవు. వారికి మిత్రులు అనే వారు ఎంతమంది వున్నారు? మిత్రులైతే ఈ పని చేయడం తప్పు, ఫలానకు చెస్తున్నావు, దీనివల్ల లాభము కంటె నష్టము ఎక్కువ అని చెప్పి వుండేవారు. మిత్రులు తీసుకువెళ్ళి తులాభారాలు చేశారు, మాపార్టి నుంచి అటువైపు వెళ్ళినవారు వారు కూడ తులాభారం చేస్తున్నారు. మధ్యన ఆపగానే కాన్సిల్ చేసుకుని రావలసి వచ్చింది. అర్చన్ మీద గోపాలుడు నంద గోపాలుడు బాల గోపాలుడు, ఏమిటో, ఏమిటో ప్రార్థన రజి విన్నాను. కృష్ణ దేవరాయలు నాటకము వేశారటా. ఆ జన్మలోకృష్ణ దేవరాయలే పలానా చోటనుగా పుట్టినట్లు చెబుతున్నటు వెళారు, కృష్ణదేవరాయలు అయితే హంపిలో వుండాలి, హైదరాబాదుల్లో ఎందుకు? హంపికి పంపిస్తారేమొ చెప్పండి

మనది ప్రజాస్వామ్య పరిపాలన. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొంటారు ఈ మధ్య మన రాష్ట్రములో 3 బై ఎలక్షన్స్ జరిగాయి. దానిల్లో ఏమి జరిగింది? ఆ నాటకము అందరికీ తెలుసు. ప్రజలు గిలగిలలాడుతున్నారు మా ఓట్లు ఏమి అయిపోయ్యాయని. 20 సంవత్సరాలుగా ఓటర్సుగావుండి అదే ఇళ్లలో వున్నామము. మా ఓట్లు డిలీట్ చేశారు, ఎక్కడకు పోయాయి అని బాధపడినారు. 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో లక్షకు పైగా ఓట్లు మటు మాయమై పోయాయి. వారు ఆంతకుము దు అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు, రేపు మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు బై ఎలక్షనులో లక్ష పైన పేర్లు తీసివేయములో అంతర్యార్థమ్ము ఏమిటో? తర్వాత దాని అంతరార్థము తెలుస్తుంది.

అందరూ ఒప్పుకుంటున్నారు, చీప్ ఎలక్షన్ కమీషనరుని అడిగితే చనిపోతే తీసివేస్తారు ట్రాన్స్‌ఫర్ అయితే తీసివేస్తారు. ఇది ఎట్లా జరిగిందని ఆయనకి ఆశ్చర్యముగా వుంది ఎన్నిక ముందు వారి నోటీసుకు తెచ్చివుంటే ఏదైనా చేయగలిగి వుండేవారమని చెప్పారు బూత్‌కి 1.0 ఓట్లు, 20 ఓట్లు పోతాయి కాని 200 ఓట్లు పోతాయా సంజీవరెడ్డినగర్‌లో ఒక్క బూత్‌లోనే 400 ఓట్లు గల్లంతు అయి పోయాయి ఎట్లా పోయాయో? వారు అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లుగా వుంటారు అటుకు పైగా ఓటర్లు ఏమి అయినట్లు? ప్రజల ఓటు హక్కుతో మనము యిక్కడ వున్నాము పెద్ద పెద్దవారు ఓడిగారు, ఆఫీసర్లు తిరిగారు, ఏ బూత్‌కి పోయినా ఓటు లేదనడమే. దీని వెనుక ఏమి భాగోతం వుంది? ఇది నా ప్రివిలేజ్ క్వశ్చన్. సికింద్రాబాదులో ఓడిపోయి వుంటే రాజీనామా చేసివుండేవాణ్ణి అంటే ఎన్నాళ్ళనుంచి ఈ కుట్ర పన్నారో సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. సభ తరపునుంచి ఒక కమిటీని వేసి విచారణ చేయాలి ఇన్ని ఓట్లు ఎట్లా పోయాయో విచారించడానికి కమిటీని వేయాలి ఘోరమైన అకృత్యాలు, మర్డర్స్, హింసలు, కొడవళ్ళు, ముషీరాబాదులో ఒక పిల్లవాడు జెండా ఎగర వేస్తూ వుంటే ఎగురవేయడానికి వీలులేదంటే జండా నా ప్రాణము, కాపాడకొంటాను అన్నాడు ఆ పిల్లవాణ్ణి రాడ్స్‌తో కొట్టి చంపారు. ఇటువంటివి అనేకము జరిగాయి. అందు వల్ల హౌస్ కమిటీచేత ప్రోబ్ చేయించాలని కోరుతున్నాను.

అలంపూర్ దేవాలయాన్ని కాపాడే విషయం. మన దేశములో 18 శక్తి పీఠాలు వున్నాయి. వాటిల్లో మన రాష్ట్రములో రెండు వున్నాయి. శ్రీశైలం భ్రమరాంబ అలంపూర్‌లోని జోగులాంబ, అలంపురం, మునిపోవడాన్ని ఆపాలి. స్కంద పురాణములో దీని చరిత్ర వుంది. ఏదో గోడ కట్టి రక్షిస్తామని చెప్పారు ఈ దేవాలయములో శిల్ప ఖండాలు వున్నాయి అని పోకుండా కాపాడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతులచ్చన్న —పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ సర్. గవర్నరుగారి ప్రసంగం పైన జరిగిన చర్చలలో చాలామంది మిత్రులు గౌతులచ్చన్న షష్టి పూర్తి చేసుకొన లేదా అనేది వచ్చింది షష్టిపూర్తి చేసుకొన పద్ధు అని ఈ సభలో ఎవ్వరూ చెపినట్లుగా నేను భావించడం లేదు. షష్టి పూర్తి అనేది ఒక సాంఘికమైన ఆచారము. కార్యక్రమము గౌతులచ్చన్న తన అధికారాన్ని ఉపయోగించుకొని ఏదో రథ గజ తురగ, పదాతి దళాలను ఉపయోగించుకొని దేశముమీద పడి షష్టిపూర్తి ఉత్సవము చేసుకున్నది లేదు ఆటువంటిది వుంటే ఎవరైనా కాని ఖండించ వలసినదే. ముఖ్యమంత్రిగారు షష్టి పూర్తి చేసుకొన్నారు. కాకిట్టి ఎవరో ఆక్రోశముతో వున్నారు అని అనుకుంటే పొరపాటు నేను స్వయముగా వెళ్ళి అభినందించాను నాకు వున్న శక్తినిబట్టి ఒక కండువా, పంచె యిచ్చాను. షష్టి పూర్తి చేసుకొనే టప్పుడు అట్లా యివ్వడం తప్పుకింద, వేళన క్రింద ఎవరైనా భావిస్తే వారికి అటువంటి స్వేచ్ఛ వుందని భావించవచ్చును. ఎంత పరమ శత్రువు అయినా సరే యిష్టపూర్తి చేసుకుంటే దానిని మహాద్భాగ్యంగా భావించి మానవత్వం అంటూనోడు

తప్పక అభినందిస్తారు దానికి తప్పు లేదు షష్టి పూర్తి వేడుకతో సంబరాలు ఉత్సవాలు, దేశము మీద పడి దండయాత్రలు చేసే దౌర్భాగ్య పరిస్థితిని ఖండించ వలసిన పరిస్థితి వచ్చింది. నేను షష్టిపూర్తి చేసుకుని 10 సంవత్సరాలు అయిపోయింది పాలడుగు వెంకటరావుగారు 60 సంవత్సరాలు పూర్తి కామండా షష్టిపూర్తి చేసుకుంటే వారికి కూడా కండువా, పంచె పెడతాను, రేపు చేసుకుంటే పెడతాను. నాకు ఆభ్యంతరం ఏమి లేదు షష్టిపూర్తి అనే సాంఘికాచారాన్ని ప్రతిపక్షము వారు ఒక్కరే వ్యతిరేకిస్తున్నారనే భావము ఎవరికైనా వుంటే అది చాలా పొరపాటు. ప్రతిపక్షము వారు చేసిన విమర్శ కంటె చాలెంజెస్, పోటీగా చెబుదాము అని ఆత్మత పడిన అధికార పక్షము వారు గొప్పగా శ్లాఘించారనే దానిని ప్రజలు గుర్తించారని మనవిచేస్తున్నాను

12-50 p m. శ్రీ పి సుందరయ్య —అధ్యక్షా గవర్నరుగారి ప్రసంగ సందర్భంలో ప్రతిపక్షాలు ప్రజలను ఉద్దేశించి వేరే భాష్యం చేయవలసిన అవసరం వచ్చింది. మొదటగా చెప్పాలంటే గవర్నరు పదవి అవసరం. ఎక్కడో బ్రిటిష్ సాంప్రదాయం ప్రకారం మహారాజులు, మహారాజులు వచ్చి చెప్పుకొంటే కాని బ్రతకలేని దేశంలో వున్న సాంప్రదాయాన్ని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా మనం పాటించవలసివస్తున్నది. ఎంత గౌరవనీయులైనా గవర్నరుకు వున్న అధికారాలు వున్న. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా అవన్నీ ఘన కార్యాలుగా గవర్నరు విధిలేక చెప్పవలసివస్తున్నది చెప్పేది కూడా ఆయన స్వంత అభిప్రాయం కాదు. అందువల్ల రాష్ట్రాలలో గవర్నర్ల ఉపన్యాసాలు తీసేస్తే బాగుంటుంది. వుంచాలనుకుంటే వారిని రాజభవనాలలో వుంచండి. పరిపాలనా విషయాలు పాలించే ముఖ్యమంత్రి ద్వారా, వారు చేసే తప్పొప్పులను చెప్పించే సాంప్రదాయం వుండటం బాగుంటుంది నేను ఇలా చెబుతున్నానని గవర్నరుకు అగౌరవ పరుస్తున్నానని కాదు. వారు చెప్పే మాటలు ప్రభుత్వమే చెప్పి ఆ సేరాలు తమ మీదనే అధికారంలో వున్న పక్షం చేసుకొంటే బాగుంటుంది

గవర్నరుగారి ప్రసంగంలో వున్నదేమి అని చూస్తే పెద్ద పెద్ద వాగ్దానాలు ఆచరణలోమాత్రం అల్పం, వెనుకబడిన తరగతుల వారిని, హరిజన గిరిజనులను ఉద్ధరించటానికి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చి ఏని చేస్తామని చెబుతున్నారు కాని ఆచరణలో అది ఎక్కడా కనబడటం లేదు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. పట్టభద్రులకు వంద రూపాయలు, మిగిలినవారికి 75 రూపాయలు అని వాగ్దానం చేశారు. అలా గత గవర్నరుగారి ఉపన్యాసంలో చెప్పారు అప్పటికాసంగతి ఎత్తుకోకుండా 15 వేల మంది నిరుద్యోగులకు 18 కోట్లు ఖర్చు పెట్టి వారికి ట్రయినింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు మన రాష్ట్రంలో 9 లక్షలు మంది నిరుద్యోగులు వున్నట్లు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్ వారి లెక్కల వల్ల తెలుస్తున్నది. అందులో 15 వేల మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటే అది, ఈ సంవత్సరం చేయబోతున్నామంటే 9 లక్షల మందికి కల్పించాలంటే 750 కోట్లు అవుతుంది రాజారాంగారు ఇప్పుడిక్కడ లేరుకాని వారి నిరుద్యోగుల నిమిత్తం ఎంత కేటాయించ

బోతున్నారో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. వాగ్దానాలు చేసి అమలులో శూన్యం చూపడం జరుగుతున్నది. లక్షల ఇండ్ల స్థలాలు ఇచ్చామన్నారు. ఎంతమంది వేసుకున్నారని చూస్తే మాగాణి ప్రాంతాలలో 80 పర్సంటు మంది వేసుకోలేదు. మెట్ట ప్రాంతాలలో 60 పర్సంటు వేసుకోలేదు. ఇది కలెక్టరు లెక్కల బట్టి చెబుతున్నాను. 11 లక్షల మందిలో 5 లక్షల మంది ఇండ్లు వేసుకోనివారు వున్నారనుకోవాలి. శాసనమండలిలో చేసిన తీర్మానం ప్రకారం గుడిసెలు వేసుకోటానికి 2 వేల రూపాయల చొప్పున ఇవ్వాలన్నారు. 5 లక్షల మందికి 2 వేల రూపాయల చొప్పున ఇవ్వాలంటే 100 కోట్లు కావాలి ఎంత ఇస్తున్నారో చెప్పండి నా నియోజకవర్గంలో సగం గ్రామాలలో ఇంకా, 5 వేల అప్లికేషన్లు అట్లాగే వున్నాయి గవర్నమెంటు ఇచ్చిన లెక్కల ప్రకారం ఇండ్ల స్థలాలకు, గుడిసెలు వేసుకోటానికి 600 కోట్ల రూపాయలు కావాలి. ఇది పెద్ద సమస్య దానిని పరిష్కరించటానికి ఏమి మార్గాలు వున్నాయో చెప్పకుండా ఇండ్ల స్థలాలు అందరకూ ఇస్తామని చెబితే ఏమి ప్రయోజనం ఓట్ల కోసం చెబుతారు కనుక మంత్రిగారు ఆ మాట చెప్పవచ్చు కాని ఓట్లు గవర్నరుగారికి అక్కరలేదు కదా. వారిచేత ఎందుకు చెప్పించాలి?

శ్రీ జి. రాజారాం,— ఒక్క రోజులో ఇస్తామని చేప్పలేదు. పది సంవత్సరాలలో ఇస్తామని చెప్పాము.

శ్రీ సి. సుందరయ్య .—అలా కమిట్ కండి. అంతేకాని పెద్ద పెద్ద మాటలు చెప్పి ప్రజలను మోసం చేయకండి, గుడసెలకే డబ్బు లేదు. ఇండ్లు కడతామని అంటున్నారు ఈ సంవత్సరంలో పట్టణాలలో 50 వేల ఇండ్లు. గ్రామాలలో 50 వేల ఇండ్లు కడతామని చెప్పారు. గ్రామాలలో గుడిసెలు వేసినా పది కోట్లు అవుతుంది పట్టణాలలో గుడిసెలు వేయటానికి వీలులేదు. ఇండ్లు కట్టాలంటే కనీసం ఇంటికి పది వేల రూపాయలైనా కావాలి అందరికి యిళ్లు కట్టివ్వడానికి ఏటేటా వంద కోట్లు కావాలి గ్రామ సీమలలో మంచి నీటికి 250 కోట్లు ఇస్తామన్నారు ప్రతి సంవత్సరం 2500 బావులు కడుతున్నారు. ఎన్ని ఉపయోగంలో వుంటున్నాయని అడుగుతున్నాను. ప్రకాశం, నల్గొండ జిల్లాలలో ఫ్లోరిన్ వచ్చి కాళ్ళు కొంకర్లు పోయే జబ్బు వ్యాపించింది. నాగార్జునసాగర్ మండి కాలువ తీసుకువెళ్ళి ఆ నీరు ఇస్తే తప్ప లాభం లేదని చెప్పాము నెదర్లాండ్‌తో వున్న ఒప్పందం ప్రకారం 8 కోట్లతో కాలువ త్రవ్వుతున్నామని చెబుతున్నారు ఈ లోపు బావుల త్రవ్వకం అంటున్నారు. కాల్వలలోని నీరు త్రాగగాలి కాని గోతులలోని నీళ్ళు త్రాగటానికి పనికిరావు. అవి చేస్తాము, ఇవి చేస్తాము అని పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తున్నారు. భూసంస్కరణల గురించి ఒక్కమాట కూడా చెప్పలేదు గవర్నమెంటు తరపున కాగితాలు మాకు పంచినారు. 18 లక్షల ఎకరాలు మిగులు వుందని డిక్లేర్ చేశారు. కోర్టుల్లో ఈనాడు చాలా వున్నాయి. ప్రభుత్వం తీసుకున్నది మాగాణి 17600 ఎకరాలు అయితే పంచింది 18800 ఎకరాలు, ప్రభుత్వం తీసుకున్న మెట్ట 8 లక్షల ఎకరాలు అయితే పంచిందీ

2 లక్షల ఎకరాలు, ఎవరి స్వాధీనంలో ఎంత వున్నదో వాస్తవంగా తెలియదు భూమిలేని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు చట్టం చెట్టారు. అది అమలు జరగడం లేదు. దాని గురించి గవర్నరుగారు ఒక్క మాట కూడా చెప్పలేదు అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా ఏవో గాలిమాటలుగా చెప్పినట్లుగా కన్పిస్తున్నది. అమలు చేయలేని పనుల గురించి గవర్నరుగారిద్వారా చెప్పించకూడదు. రైతాంగం గురించి చెప్పారు మేము రైతులను ఉద్ధరిస్తామని కాంగ్రెసు సభ్యులోకరు చెప్పారు. న్యాయమైన ధరకు ఎఫ్, సి. ఐ చేత ఎంత ధాన్యం కొనిపించారని నేను అడుగుతున్నాను లక్షా 65 వేల టన్నులు కొనిపించామని చెప్పారు. సివిల్ సప్లయిస్ వారు కొన్నది చూస్తే 8 వేల టన్నులు

1-00 p. m. కేంద్ర ప్రభుత్వం లక్షా 65 వేల టన్నుల ధాన్యంకొంటే సివిల్ సప్లయిస్ 8 వేల టన్నులుకొన్నది, సిగ్గు అయినా వుండాలి. పైగా ఎఫ్ సి ఐ గాని సివిల్ సప్లయిస్ గాని రైతులనుండి కొనేదానికన్నా మిల్లర్సు నుండి ఎక్కువ కొంటున్నారు. ఎఫ్ సి ఐ అనేక యిబ్బందులను పెట్టి నల్లబడిన ముక్కులను ఏరి పారవేసి లక్షా 65 వేలు టన్నులు కొన్నది ఈ ఎఫ్ సి ఐ మిల్లు యజమానులనుండి కొన్న బియ్యం 8 లక్షల 10 వేల టన్నులు సివిల్ సప్లయిస్ వారు మిల్లర్సు నుండికొన్న బియ్యం 14 వేల టన్నులు. కలక్టర్సును అడిగాము, ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. రైతులనుండి ధాన్యం కొనాలి రైతులవద్ద వున్న ధాన్యం కొనకముందే మధ్యదళారీలవద్ద నుండి మిల్లర్ల నుండి కొనడానికి వీలులేదని ఎందుకు ఆర్డర్సు వేయరు? రైతులనుండి కొనడానికి చేయాలి, అది చేయరు. పైగా రైతు ధాన్యానికి యిచ్చే ధర మిల్లర్ల రైస్‌కు ఇచ్చే ధరలో తేడా వుంది ఆ డామాషా ప్రకారం మిల్లర్లకు కల్పించే సౌకర్యం రైతుకు ఎందుకు యివ్వరు? రైతు ధాన్యంగాని బియ్యం గాని యిస్తే కొంటామంటే, రైతు ధాన్యం తెస్తే బియ్యం చేయడానికి నిరాకరించే మిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే ఆర్డరు ఎందుకు వేయరు? అటువంటి చర్య తీసుకోవాలి. అయితే బియ్యం చేసి రైతు అమ్మకోడానికి లేదు, సేల్స్‌టాక్సు యిబ్బంది వుంటుంది రైతులు గ్రామాలలో చెల్లాచెదురుగా వున్నారు ఒక్కొక్కచేస్తే ప్రభుత్వం స్థంభించే స్థితిలో వుండదు అందుచేత రైతులమీద దాడి చేయవచ్చును అనుకుంటున్నది యీ ప్రభుత్వము. నూటికి 90 వంతులు గ్రామాలలో ఉన్న రైతుల మీద వెత్తనం చేసే దానికి వీలులేదు. ఈ ప్రభుత్వం గాని కేంద్ర ప్రభుత్వం గాని ప్రజలకు సంబంధించి పనిచేయాలని ఆర్డర్సు వేస్తే వూరుకునేది లేదు. కేంద్ర ప్రభుత్వం పనిచేయాలని తప్పుడు ఆర్డర్సు వేస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచవలసిన అవసరము లేదన్నప్పుడు నాకు సంతోషం. ప్రజలకు అనుకూలం లేని పనులు ఎవరుచేసినా కాంగ్రెస్ (ఐ) గాని జనతాగాని ప్రజలు వూరుకోరు ఇది మాత్రం గాదు కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందనేది నువ్వాలా? కేంద్ర ప్రభుత్వం శ్మశానం చేస్తుంది, అది కూడ మీరు చేస్తారా? మాట్లాడితే కేంద్ర ప్రభుత్వం అంటే లాభం లేదు పన్నుల సంగతి, రైతులు కోరింది ఏమిటి? ప్రభుత్వం యిచ్చినధరకు నా ధాన్యం తీసుకోవాలి ఏన్ను కొరకు తీసుకో, బ్యాంకు అప్పు కొరకు తీసుకో అంటే ధాన్యం తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? ఏండించిన పంట, ధనియాలు గాని మిర్చి

గాని పొగాకుగాని నీవు ముట్టే ధరకు నేను యిస్తాను అంటే కాదు అని పాడి పశువులమీద నోరులేని గొడ్లను పట్టుకుపోతున్నారు, జప్తులు చేస్తున్నారు. ఒక పూట గడ్డిని సరిగా చూచుకొనకపోతే పాలు పట్టిపోతాయి వాటిని తీసుకువచ్చి బందిలి దొడ్లో పెట్టి రైతులను పీడించేదానికి ప్రయత్నం చేస్తే అన్యాయం. పాడి పశువులను జప్తు చేయకూడదని ఆర్డర్సు యివ్వమంటే తలకొక్కడు రైతులను ఉద్ధరిస్తామని చెబుతున్నారు, స్త్రీల ఆభరణాలను లాక్కొమ్మని, మ్మని, తలుపులు, ద్వారబంధాలు లాక్కోమనీ వంట సామాగ్రి తీసుకోవాలని ఏ చట్టం చెప్పింది? కిస్తుల కిందకావాలంటే ధాన్యం తీసుకో దాని దోపిడి దొంగల్లాగా యింట్లో పడి రేడియోలు వాచీలు ఎత్తుకుపోతే ఎట్లా? నీకు కావలసింది పన్ను, నీవు చెప్పిన ధరకే తీసుకో అంతేగాని బలం వుందని యింటి మీద పడుతావా? రైతుకు ఆర్గనైజేషను లేదు మీరైతు ఏమి చేయగలడు, అమ్ముంటున్నావా? ఈ రోజు అణగి వుండవచ్చు, ఎల్లకాలం అణగి వుండడు, రెవిన్యూ మినిష్టరుగారు కట్టుకథ చెప్పారు దేవరకొండలో రామశర్మగారి గురించి. అన్నీ అబద్దాలు చెప్పినట్లు కనబడలేదా?

రెండున్నర ఎకరాల లోపల వుంటే మెట్ట కిస్తు-డైరీ కాంపోనెంటు-రద్దు చేస్తాం మిగిలిన సెస్సులు అన్ని వసూలు చేస్తామన్నారు. మేము పదేపదే చెబుతున్నాం. 5 ఎకరాల తరి పది ఎకరాల కుప్పిక వున్నా ఆదాయం చాలదు అని. అటువంటి వారి మీద ఎలాంటి పన్ను వేయకండి, పన్నులు కావాలంటే యింకొక రకంగా వేసుకోండి నెలకు 400 రూపాయలు వచ్చే కార్మికుడిలాగా బంట్రోతులాగా ప్రభుకాలన్నా 5 ఎకరాల తరి రైతుకు పన్ను వేయకూడదని ఎంత చెప్పినా వినిపించుకోవడంలేదు పన్నులు వేస్తున్నారు. జాయింటు పట్టాలు విడగొట్టుమంటే విడగొట్టడం లేదు పాస్ బుక్కులు యివ్వడంలేదు. కరణాలు మునసబులు యిష్టం వచ్చినట్లు రైతు మీద దోపిడి చేయడానికి చూస్తున్నారు. ఇప్పటికైనా బిల్లు తెచ్చి నవరించకపోతే రైతులు వూరుకోరు అఖిల పక్ష రైతు మహాసభ ఏమి చేస్తుంది అన్నారు. ఏమి చేస్తుందో? ఈ రోజు విద్యార్థులు ఏమి చేశారు? కన్పించింది విద్యార్థులు చాలా తక్కువ జనాభాలో. రైతుల మీద దౌర్జన్యాలు చేస్తూ వుంటే రైతులు అసెంబ్లీకి రారు. ఏ వూరుకు ఆ ఆ వూరులోనే యీ ప్రభుత్వాన్ని ఏమి చేస్తారో చెప్పలేము. ఏమి చేస్తారు చేసి చూపించండి కేకలు వేయడం కాదు అంటే అటువంటి పరిస్థితులు వస్తే చూడండి. అఖిల పక్ష రైతు మహాసభ ప్రతిపక్షాలదే కాదు, కాంగ్రెస్ (ఐ) కి ఓట్లు వేసిన రైతాంగంకూడ అందులో వున్నారు.

డ్రైనేజ్ విషయం, ఏమి చేశారు? ఇరిగేషనులో ఆరు కొత్త ప్రాజక్టులు అన్నారు ఏ స్కీము తీసుకుంటారో దేని గురించి యితమిద్ధంగా చెప్పలేదు. గతర్నరుగారికి తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదు, ఆయన మర్యాదకర గౌరవ విగ్రహం. ఆరు యిరిగేషను ప్రాజక్టులన్నారు పోలవరం తరువాత గాయలసీమకు కుడి కాలవ వాగ్దానం చేశారు. దాని సంగతి ఏమైంది? ముఖ్య మంత్రిగారు పదేపదే వాగ్దానం చేశారు, కేంద్ర ప్రభుత్వం డబ్బు యిచ్చినా ఇవ్వకపోయినా మిట్టగండ్ల కటింగ్ను ప్రారంభిస్తామని రాయలసీమకు కుడి కాలవ

ఎడమ కాలవ నీరు రానిదే మదరాసుకు నీరు తీసుకుపోయే సమాచారం లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక డిల్లీ ప్రభుత్వాలు సాంక్షన్ చేయలేకపోతే వూరుకోము అన్నారు. అది ఏ దశలో వుంది? పోలవరంకు ముందుగా యిస్తామన్నారు. అదే రకంగా ప్రకాశం జిల్లాకు యిస్తామన్నారు. నాగార్జున కుడి కాలవను, మహబూబ్‌నగర్‌లో జూరాల యిస్తామన్నారు ఏమిటీ జరిగింది? ఏ ప్రాజక్టు రాబోతున్నది? చెప్పలేదు. దాదాపు రెండు వందల కోట్లు యిరిగేషను మీది రెవిన్యూ పెట్టుబడి ఖాతాలో కర్చు పెడుతామంటున్నారు డ్రైనేజ్ గురించి కర్చు పెడుతున్నారా? గోదావరి కృష్ణా డెల్టాయేగాదు, నిజామాబాదు, నల్లగొండలలో నాగార్జున కాలవకు సంబంధించి డ్రైనేజ్ ఎప్పుడు కడుతారు? నాగార్జున సాగరు డ్రయినేజి కాక 100 కోట్ల రూపాయలైనా పెట్టకపోతే
1-10 p.m సర్వనాశనం అవుతామని ఇంజనీర్లు చెప్పారు. దానికేమైనా ప్రయత్నాలు ఉన్నాయా, దానికి ప్రయారిటీ ఏమిటి, ఏమి నిర్ణయం చేస్తున్నారు. అదేమీ లేదు విద్యుచ్ఛక్తి హిమాచల్ ప్రదేశ్‌లో 10 పైసలు,మనకి 21 పైసలు వారికి హైడిల్ ప్రోజక్టు వచ్చింది కనుక వారికి అలాగ వచ్చిందని నిన్న మంత్రిగారు చెప్పారు. మన రాష్ట్రంలో హైడిల్ ప్రోజక్టులో నూటికి 40 పాళ్లు అని మీరే ఒప్పుకుంటున్నారు. ఆ 40 పాళ్ల వరకు తక్కువ ధరకు మీకు గిట్టుబాటు అవుతుంది. రైతులకు ఆ తక్కువ గిట్టుబాటు అయిన ధరకు ఇవ్వండి మీరు ధర్మల్ స్టేషనులో ఎక్కువ ఖర్చు పెడితే అది ఇచ్చుకోగలిగినవారి మీద ఎక్కువ వేయండి. రైతులకు ఎందుకు తక్కువకు ఇవ్వకూడదని అంటే సమాధానం లేదు 8 మాసాలకు ఒకసారి విద్యుచ్ఛక్తి బిల్లులు వసూలు చేస్తామని అంటున్నారు. అది కూడా ఈ గవర్నమెంటుకు ఎన్నిసార్లు చెప్పినా ఆలోచించకపోతే ఎట్లాగ? ఎంతసేపు మోడల్ స్కీమ్సు, పైలట్ సీమ్సు అంటారు. మొత్తం 8 జిల్లాలలో పైలట్ స్కీమ్స్ తీసుకున్నారు అది కూడా ఒక్కొక్క జిల్లాలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే. చిత్తురు కరీంనగర్, తూర్పుగోదావరి జిల్లాలలో ఆ పైలట్ స్కీమ్సు తీసుకున్నారు ఏమి తపసు చేస్తే వారికి వచ్చింది, ఏమి పాపం చేసుకుంటే మిగిలిన వారికి రాలేదు, న్యాయం అనుకుంటే అందరికి ఎందుకు చేయరు. ఏ డిపార్టుమెంటు అయినా ఈ పైలట్ స్కీమ్స్ పెడితే కొంతమందికి ఇచ్చి మిగిలినవారు అంతా తిట్టిపోసుకొనడానికి కారణం అయ్యే పద్ధతులలో చేస్తున్నారు. ఇక పంచాయతీ సమితుల ఎన్నికల గురించి ఈ రోజున అద్భుతమైన వాదనలు చేస్తున్నారు ముందు సమితి అధ్యక్షులను ఎన్నుకుంటారట అ తరువాత నెల రోజులకో, నెల పది హేను రోజులకో సమితి మెంబర్సును, పంచాయతీ మెంబర్సును, పంచాయతీ అధ్యక్షులను ఎన్నుకుంటారట ఒక్కొక్క ఎన్నికకు 8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి. రెండుసార్లు ఎన్నికలు జరుపడంవల్ల అదనంగా మరొక 4 కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. అందుచేత అన్ని ఎలక్షనులు ఒకేసారి పెట్టండి, 8 కోట్లు మిగులుతుంది ఇప్పుడు ఆ 8 కోట్ల తగలేస్తున్నారు మీరు రాజకీయాలను గ్రామాలలోకి తీసుకొని పోకూడదు పార్టీ టికెట్ ఇవ్వలేదు సమితికి కూడాపార్టీ టిక్కెట్లను మాని వేయండి అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరపండి. సమితి, సమితి మెంబర్సుకు ఒకేసా

ఎన్నికలు జరపాలని అంటే బ్యాలెట్ బాక్సులు తయారు కావు అంటున్నారు మొత్తం 824 మంది సమితి అధ్యక్షులు, మెంబర్లకోసం అయితే 6 వేల మంది వుంటారు ఒక్కొక్క దానిలో అయిదుగురు ఉంటే 30 వేలమంది ఓటు చేయడానికి బ్యాలెట్ బాక్సులు తయారు చేయనివాళ్ళు 23వేల గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలో 10 మంది సభ్యులు ఉన్నప్పుడు వారికి బ్యాలెట్ బాక్సులు ఎట్లాగ తయారు చేస్తారు. ఉన్న వాస్తవం చెబితే చిక్కు లేదు. సమితి అధ్యక్షులను, మా చేతులలో పెట్టుకుంటే సమితులు, జిల్లా పరిషత్తులు మా చేతులలో ఉంటాయి సమితి అధ్యక్షులకు సర్వాధికారాలు ఉన్నాయి కనుక గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎవరు ఉన్నా, గ్రామ సభ్యులు ఎవరు ఉన్నా, వారు డబ్బు కావాలన్నా, ఏమి ఇబ్బంది ఉన్నా సమితీ అధ్యక్షుని దగ్గరకు పోవాలి. కనుక ఎవరు ఉన్నా మా దగ్గరకు వస్తారు అనే ఉద్దేశంతో ఉన్నారు అందుచేత గ్రామం మొదలు రాష్ట్ర లెవెల్ వరకు మా అధికారాన్ని శాశ్వతంగా చేసుకునేదానికి ఈ పంచాయతీలను మా చేతులలో పెట్టుకోవడానికి చేస్తున్నామని మీరు అంటే మేము అర్థం చేసుకో గలుగుతాము కాంగ్రెస్-ఐ రాజకీయాలతో ప్రతి గ్రామంలో, ప్రతి సమితిని ఆక్రమించుకొని వారిని ఉపయోగించుకొని మేము శాశ్వతంగా పరిపాలన చేస్తాము అని చెబితే మాకు అర్థం అవుతుంది. అది చేస్తూ ప్రజాతంత్రం అనకండి. మాకేమీ భయం లేదు. మన దేశం గందరగోళంగా పోవాలనేదే మీ ఉద్దేశమా? రెండుసార్లు ఎలక్షన్సు పెట్టి 6 కోట్లు ఖర్చుపెట్టే కంటే నామినేట్ చేసివేయండి.

శ్రీ జి రాజారాం —ఎలక్షన్ అయి వస్తేనే ప్రజా ప్రతినిధులం కాము అంటారే, నామినేషను అయితే ఇక ఎలాగ ఒప్పుకుంటారు?

శ్రీ పి సుందరయ్య:—అంటే మాత్రం మీకు ఏమి భయం. అశోక్ మెహతా కమిటి రిపోర్టు ఉంది. మీకు అవసరమైతే అశోక్ మెహతా కమిటి రిపోర్టు కావాలి, అవసరం లేకపోతే దానిబోలికి పోరు. మీకు శాసన సభలో 250 మంది కన్నా ఎక్కువ మంది ఉంటే ఇంకా అధికారం పోతుందని మీకు భయం ఎందుకు? కొన్ని సమితులు, కొన్ని జిల్లా పరిషత్‌లు పోతే ప్రతిపక్షాలకు పోవచ్చు అలాగే గ్రామసీమలు పోవచ్చు అందుచేత భయపడి ఎన్నికలు తారుమారుచేసి ప్రజాతంత్రం భగ్నంచేసుకొని, మీ పార్టీ ప్రతిష్టను ధ్వంసం చేసుకొంటున్నారు. నెల రోజులలో మరల ఎన్నికలు పెట్టి ఏరకంగా సమర్థించుకుంటారు. ఏ సూత్రం ప్రకారం సమర్థించుకుంటారు? అందుచేత మీరు తిరిగి ఆలోచించుకోవాలి. మాకు మెజారిటి ఉంది చేస్తాము అంటే మాత్రం ప్రతిపక్షాలు తమకు ఉన్న బలాన్నిబట్టి ఏమి చేయాలో అది చేస్తాయి ఎన్నికలు జరగనీయడమా, లా అండ్ ఆర్డర్ సిట్యుయేషను పరిస్థితి కలుగ చేయడమా ఏమి చేయాలనేది ప్రతిపక్షాలు ఆలోచించుకుంటాయి, మన దేశంలో ప్రజాతంత్రం అవసరం లేదు, ఎన్నికలు అవసరం లేదు, మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాము, మాకు మెజారిటి ఉంది అని అనుకుంటే మనం చర్చించుకోవలసింది శాసనసభా వేదికకాదు, బయట చర్చించుకోవలసి ఉంటుంది మీకు బలం ఉండి గట్టిగా మాట్లాడుతారు ఒప్పుకున్నాము దురదృష్టవశాత్తు

బయట మిమ్ములను లొంగదీసే బలం ఇంకా మాకు రాలేదు కాబట్టి మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాము అంటున్నారు గవర్నరు గారి ప్రసంగంలో అసలు కార్మికుల గురించి ఏమైనా ఉందా? ప్రభుత్వోద్యోగులు, టీచర్సు, ఇండస్ట్రీయల్ లేబరు యొక్క సమస్యలను గురించి ఎందుకు వాయిదా వేస్తున్నారు? కమిషను తరువాత కమిషనులు వేస్తున్నారు. ఆ కమిషనులకు వాయిదాలు ఇస్తున్నారు. ఫైనాన్సు మినిష్టరుగారు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిమిత్తం నియమించిన పే రివిజను కమిషను మార్చి నెలాఖరుకు రిపోర్టు ఇవ్వకపోతే అప్పటినుంచి ఇంటీరియం రిలీఫ్ ఇవ్వడం గురించి ఆలోచిస్తాము అని అన్నారు, ఇప్పుడే ఆలోచించవచ్చు కదా.

శ్రీ జి రాజారాం — ఇప్పుడు కూడా మాటలు జరుగుతున్నాయని చెప్పాను.

శ్రీ పి సుందరయ్య — మాటలు చాలా జరుగుతున్నాయి మాటలు కోటలు దాటాయి పనులు మాత్రం జరగవు.

శ్రీ జి. రాజారాం — ఎన్ జి.ఒల ప్రతినిధు తో మాట్లాడుతున్నాము.

శ్రీ పి సుందరయ్య — మిమ్ములను తోసి వేసే శక్తి లేదు కనుక మీ చుట్టు తిరుగుతున్నారు.

శ్రీ జి. రాజారాం —వారు ధర్నాలు చేస్తున్నారు.

శ్రీ పి. సుందరయ్య —ధర్నాలు చేస్తే ఏమి వస్తుంది. మీరు ఇవ్వదలచుకున్న ఇంటీరియం రిలీఫ్ ఇవ్వండి. అది కూడా జనవరి నుంచి ఎందుకు ఇవ్వకూడదు? కమిషను ఏర్పడినప్పటినుంచి ఎందుకు ఇవ్వడం లేదు. మూడవ వంతు అడిగితే మీరు ఏవ వంతు, ఠివ వంతు ఇస్తారా? మేము ఇంత ఇస్తామని ఎందుకు చెప్పరు? అదేవిధంగా కార్మికులు, వర్కు-ఛార్జిడు కార్మికులు, రోజుకు 8 రూపాయలు పెడితే కార్మికులు వస్తూ ఉంటే ఈ వర్కు ఛార్జిడు కార్మికులను పర్మనెంటు చేసి ఎందుకు నెలకు 300, 400 రూపాయలు ఇవ్వడం అని మా మంత్రులు అంటున్నారు అదేనా గవర్నమెంటుకి ఉండవలసిన దృక్పథం. ప్రతి సంవత్సరం వాయిదా వేస్తున్నారు

1-20 p. m. ఇక పోలీసు దౌర్జన్యాల గురించి భార్గవా కమిషన్‌కి తాళము వేసి మూత పెట్టి వేశారు. ఎందుకంటే పోలీసుల ప్రతిష్ట దెబ్బ తింటోంది అని. ఈ రోజు వారి ప్రతిష్ట ఖాగుందా? ఎన్ని పర్యాయాలు రేపులలో స్త్రీలను బలాత్కారాలు ఎన్ని పర్యాయాలు పోలీసు కాల్పులు? ఒక్క పోలీసు ఆఫీసరుకి అయినా తగిన శిక్ష పడిందా? పోలీసు మొరేలు అంటే ప్రజల మీద అత్యాచారాలు చేసినా లాకప్‌లో ఉన్న స్త్రీల మీద ఎన్నో దౌర్జన్యాలు చేసినా వారి మీద ఏమీ మాట పడకుండా కాపాడడమేనా పోలీసు మొరేలు కాపాడడం కొంత మంది నక్సలైట్లు ఉన్నారు, తీవ్రవాదులు ఉన్నారు. వారిని రెచ్చ

గొడ తున్నారు అంటున్నారు. వాళ్ళని ప్రజలను రెచ్చకొట్టడానికి అధికారంలో ఉన్న మీ ప్రభుత్వమే ప్రధాన కారణం జగిత్యాల, సిరిసిల్లలలో భూస్వాములను ప్రజలు హింసించారు నక్సలైట్లు వారిని రెచ్చగొట్టారు అంటున్నాడు మీరు నక్సలైట్లు రెచ్చగొట్టారు అనే ముందు ఆ భూస్వాములు ప్రజలకు అన్యాయాలు చేయకుండా మీరు ఎందుకు చర్యలు తీసుకోరు? గవర్నమెంటుకు కళ్లు లేవా ? మీ పోలీసులకు కళ్లు లేవా? మీ డిపార్టుమెంటుకి కళ్లు లేవా? కొన్ని ఘటనలలో నక్సలైట్లు ఉండవచ్చు కాదనను, అయితే మీరు అటువంటి ఘటనలకు అవకాశం లేకుండా ప్రజలకు న్యాయం కలగజేస్తే నక్సలైట్లు ఎట్లా రెచ్చగొడుతారు ? పోని నక్సలైట్లు కొన్ని తప్పుడు సిద్ధాంతాలతో రెచ్చగొట్టవచ్చు కాని పక్షాలు ఎందుకు రెచ్చిపోతారు? మాట్లాడితే నక్సలైట్లు రెచ్చగొడుతున్నారు అంటున్నారు గాని నేను ఈ శాసన సభా వేదిక నుంచి డెఫినిట్‌గా గవర్నమెంటుమీద చేసే నేరారోపణ ఎమిటంటే వరంగల్లు ఖమ్మం నల్గొండ జిల్లాలలో కాంగ్రెస్ (ఐ) నాయకులు ఈ నక్సలైట్లను ఉపయోగించుకొని పోలీసుల కన్నైవెన్సుతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టి మీద వారి నాయకుల మీద దాడి చేస్తూ ఉన్నారు చంపే దానికి కుట్ర చేస్తూ ఉన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఆగయ్య మీద, రాష్ట్ర శాసనసభా సభ్యులు ఠంకార్ మీద అదేరకంగా అక్కడ ఉన్న నలుగురు కార్యకర్తల మీద పదేపదే గత సంవత్సరం నుంచి కుట్ర చేస్తూ ఉన్నారు అని నేను నక్సలైట్లకు చెప్పాను మీరు ప్రభుత్వము తోను భూస్వాములతోను దెబ్బలాడుకోండి కాని మార్క్సిస్టుల పైన మీరు అగాయిత్యాలు చేస్తే మేము ఎల్లకాలం ఊరుకుంటాము అనుకోకండి పోలీసులు కానివ్వండి గవర్నమెంటు కానివ్వండి మీకు వద్దతుగా వస్తే, బెంగాలులో వచ్చినట్లుగా వస్తే అక్కడ మేము ఏరకంగా ఎదుర్కొన్నామో అదేరకంగా ఎదుర్కొంటాము, చని పోవడం ఎప్పుడైనా తప్పదు ఒకవేళ అదే రకంగా చావ వలసి వస్తే మేము ఆత్మరక్షణ చేసుకుంటూ చస్తాము.మీరు ఈ తప్పుడు పనులు చేయకండి, ఒక పక్షాన్ని మేము ప్రభుత్వానికి వ్యతిరేకులమని భూస్వాములకు వ్యతిరేకమని అంటూ ఆ భూస్వాములకు అమ్ముకు పోయి వాళ్ళ దగ్గర డబ్బు తీసుకొని ప్రభుత్వంతో లాలూచి అయి మా మీద దాడి చేస్తాముఅంటే కుదరదు. ఘటనల తరువాత ఘటనలు చెప్పవచ్చు, మేము చీప్ మినిష్టరుకి ఇచ్చాము ఐ.జి.కి. ఇచ్చాము. ఇటువంటివి జరుగుతూ ఉన్నాయి మీ పోలీసులు రూలింగు పార్టీ నాయకులతో కుమ్మక్కయి చేస్తున్నారు మీరు న్యాయంఉంటే సరే లేదూ మీరు కాంగ్రెస్ (ఐ) ని అక్కడఉన్న భూస్వాములు కాంగ్రెస్ (ఐ) ని అందరినీ నేను అనను ఎక్కడెక్కడ కాంగ్రెస్ (ఐ) అని పేరు చెప్పుకొనిభూస్వాములు, వాళ్ళు మీరు కలిసి నక్సలైట్లు అతివాదులు కదా, తీవ్రవాదులు కదా అని అమ్ముడు పోయిన తీవ్రవాదులను తీవ్రవాదులని ఎవరు అంటారు? మేము అనము వాళ్ళని మామీద మీరందరు రెచ్చకొడితే అఖరికి మేము గొర్రెలలాగ దెబ్బలు తిని మేము చావాలని అనుకోవడంలేదు. చావ దలచుకొన్నప్పుడు పోరాడే చస్తాముగాని గొర్రెలాగ మాత్రం చావము. నక్సలైట్లు కానివ్వండి, ఎవరైనా కానివ్వండి.

(శ్రీ జి. రాజారామ్.—మేము కొట్టనే కొట్టము.

శ్రీ పి.సుందరయ్య.— మీరు కొట్టనే కొట్టరుగాని నక్సలైట్లకు డబ్బు ఇచ్చి. నేను చాల సీరియస్ చార్జి చేస్తున్నాను. విచారించండి. దీనిని నేను ముజువు చేస్తాను లా అండ్ ఆర్డరు లేదు అయితే ముఖ్య మంత్రిగారు అనవచ్చు ఇంకొకరు అనవచ్చు మీరు నక్సలైట్లకి పౌర హక్కులు ఇవ్వాలని అన్నారుకదా వాళ్ళుమీ పోలీసుల అత్యాచారాలు చేస్తున్నారని కేకలు వేస్తున్నారు కదా అని. ఈ రోజు కూడా కేకలు వెస్తాము నక్సలైట్లు మేము దెబ్బలాడతాను. కాని నక్సలైట్లు రెచ్చగొడుతున్నారు, తప్పుడు మార్గాన పోతున్నారు లేకపోతే మీ వాళ్లు కూసీలు దేశారు అని దొరికిన మనుషులను చిత్రహింసలు చేసి కనబడినవారినందరిని కాల్చి చంపేదానికి నక్సలైట్లనైనా కూడా, మమ్ములను చంపిన మనిషిని కూడా అట్లా చిత్రహింసలు చేసేదానికి మేము ఒప్పుకోము ఆ రకంగా అయితే దేశంలో రాజకీయాలు ఉండవు అందుచేత అది కారణంగా నక్సలైట్ల మీద మీరు చేసే దౌర్జన్యాలను ఆ రకంగా సమర్థించుకోలేరు, తప్పించుకోలేరు అంటే నక్సలైట్లకు అవకాశం లేకండా ప్రజల సమస్యలు తీసుకొని పూర్తిచేయండి. కాని నక్సలైట్లను ఉపయోగించి, చేయకండి. మిరియాలగూడెంలో కాంగ్రెస్ (ఐ) లో ఉన్న ఫేక్షన్స్‌లో తగిన కారణం చెప్పకుండా మధ్యన మామీద దాడిచేశారు. మేము దొరికామా మీరు దాడిచేసేదానికి. మాధవరెడ్డిగారిని ఎవరు చంపారు. వరంగల్లులో వీరపల్లి లక్ష్మారెడ్డిని ఎవరు చంపారు? నక్సలైట్లు అని మీరు అంటున్నారు. ఈయన జనతా. మాధవరెడ్డిగారు కాంగ్రెసు. ఈ నక్సలైట్ల వెనకాల కాంగ్రెస్ (ఐ) ఉందా లేదా అని నేను సవాలు చేస్తున్నాను. అందు చేత లా అండ్ ఆర్డరు తీసించింది. పోలీసులను మీరు సమర్థించడమే పనిగా పెట్టుకుంటున్నారు తప్ప న్యాయంగా పోవడంలేదు. స్త్రీలను బలాత్కారము చేసినా (రేపు చేసినా) దిక్కులేదు. విద్యార్థులను కాల్చివేసినా దిక్కులేదు మదనపల్లిలో సినిమాచూసి జీపులో పోతూ ఉంటే రాళ్లు విసిరారట, అప్పుడు ఆ పెద్దమనిషి జీపు దిగి గాలిలోనికి తుపాకి కాలిస్తే ప్రజలు పారిపోయారట. అతడు మళ్లి జీపు ఎక్కి పోతూ ఉంటే మళ్లి రాళ్లు వేశారట. మళ్ళీ జీపు దిగి పైకి కాల్చాడట కాని ఎవరికీ తగలలేదట. మేడమీదనుంచి రాళ్లు వేస్తూ ఉంటే వాళ్లమీద కాల్చారట. ఎవరు కాల్చారు? కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. సోదరుడు కాలిస్తే అతనిమీద చర్య తీసుకోకుండా విద్యార్థులను రెచ్చగొడితే వారు రెచ్చిపోతే, విద్యార్థుల వెనకాల నక్సలైట్లు ఉన్నారని ప్రచారం చేయడమా? యువతరం ఉత్సాహంతో దేశంలో జరిగే అన్యాయాలను చూసి భగ్గున మండుతున్నవారిని అన్యాయం తగ్గించేదానికి ఉపయోగిస్తే మంచిదిగాని వారిని రెచ్చగొట్టే కార్యక్రమం తీసుకుంటే అది క్రమక్రమంగా పెరిగిపోతుందిగాని మీ చేతులలోనూ, మా చేతులలోనూ ఎవరి చేతులలోనూ కూడా ఉండదు. తరువాత ఏ పనికి వచ్చినా, ఎక్కడికి వెళ్ళినా చూడండి. గ్రామ గ్రామానికి రోడ్డులు అన్నారు. మా దగ్గర డబ్బులేదు కాబట్టి ప్రయివేటు బస్సులు అన్నారు ఏం. ఆ ప్రయివేటు బస్సులను మీరు వేలముపేసి ఎండ్ని అమ్మరు. పనికిమాలిన బస్సులు కొనదలచుకోకపోతే ఆ రూటులు వేలము వేశారనుకుంటే అదీ లేదు.

మీ ఇష్టము వచ్చినవాళ్లకు ఇస్తున్నారు. మీరు నమ్మండి నమ్మకపోండి, నాకు రుజువుచేసే శక్తి ఉంటే నేను మీ మీద కేసే పెట్టేవాడిని కాని ప్రజలందరు అనుకుంటున్నారు. బస్సురూట్లు అమ్ముకొని మంత్రులు కూడా డబ్బు సంపాదించుకుంటున్నారు అని ఇది అంతా ఏదో బజారు కబుర్లు తీసుకువచ్చి చెబుతున్నారని అంటారు. అయితే త్రోసిపేయవచ్చు. కాని అందరూ బజారు కబుర్లు చెబుతారా. అని గవర్నమెంటు ఆలోచించుకోవాలి. ఇది రోడ్ల విషయం నిన్న హోటల్స్‌మీద వచ్చింది 1.90 పైసలకు కూరా సాంబారు, పెరుగు రసము ఇవి అన్నీ ఇస్తాము అని అన్నారు అటువంటి ఆర్డరు ఎందుకు ఇస్తామన్నారో తెలియదు ఆర్డరు వేసిన తరువాత అమలు జరపాలి గాని దానివి అమలు జరపకుండా వాయిదా వేశారు. రెండు లక్షలు ఒక వాయిదా 5 లక్షలు ఇంకో వాయిదాకు తీసుకున్నారు అని ప్రజలంతా అనుకుంటున్నారు ఇచ్చినటువంటి యజమానులతో మీకు ఖద్దరేదా ఎందుకు ఇచ్చాపు అంటే ఏమి చేయమంటారు మా వ్యాపారం సాగాలి కాబట్టి ఇచ్చుకంటాము అన్నారు ఏమి చేయమంటారు అదే రీతిగా ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలి అన్నా, ఇరిగేషను గాని రోడ్డు గాని ముందు డబ్బు ఎంత ఇస్తారో చెప్పమని మంత్రుల దగ్గర నుంచి. ఉద్యోగస్తుల దగ్గరనుంచి నా వాటా నాకు ఇస్తేనే ఈ రోడ్డు శాంక్షన్ చేస్తాము అనడం. ఇది సర్వ సామాన్యమైనది కాదా అని నేను మంత్రులను అడుగుతున్నాను ఇక్కడ శాసన సభలో చెప్పవచ్చు ఇది అంతా అబద్ధమని, రుజువు లేదు కాబట్టి నేను నోరు మూసుకొని కూర్చోవచ్చు కాని ఇది ప్రతి డిపార్టుమెంట్‌లో ఏ పని కావాలి అన్నా డబ్బు ఇస్తే జరగవచ్చు లేకుంటే జరగదు అనే ప్రజలే అనుకుంటున్నారు. ఇప్పుడు రిటైర్‌మెంటు వయస్సు 58 ఏళ్లు కావాలని ఎన్. జి. ఓలు ఉద్యోగస్తులు అడుగుతున్నారు. యువకులు ప్రమోషన్స్ రావని వద్దంటారు అనుకోండి. కాని మిగిలిన అన్ని రాష్ట్రాలలోనూ 58 ఏళ్లు ఉంది సెంట్రల్‌లో 58 ఏళ్లు ఉంది. కాని ఎందుకోగాని మన ఆంధ్రప్రదేశ్‌లోను, కర్నాటకలోనూ మాత్రం లేదు. ఈ రోజు మేము మంచి పని చేయదలచుకున్నాము, అన్ని రాష్ట్రాలు చేశాయి మనము చేద్దాము అని అన్నా మీమీద రాళ్లేయేది అందరూ అనుకుంటున్నది ఏమిటంటే నాకు ఒక కోటి రూపాయలు ఇస్తే తప్పకుండా 58 ఏళ్లు మేము చేస్తాము అని అన్నారని ఏమంత్రి చెప్పారు? ఎవరికి ఇవ్వాలి? తెలియదు. సర్వ సాధారణంగా ఆఫీసర్లు అందరూ చెబుతున్నారు. మరి మీ పేరు చెప్పుకొని ఇతరులు వసూలు చేసుకుంటున్నారని కాదు. ముఖ్యంగా ఇంజనీర్లు నుండి తీసుకుంటున్నారని చెబుతున్నారు వారు బాగా డబ్బు సంపాదించుకోడానికి వీలుంటుంది కాబట్టి.

దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారికి ఎవరు సలహా ఇచ్చారో ముఖ్యంగా వారిని స్తోత్రం చేసేదానికి ఇచ్చారో గాని ఇది చాలా చెడ్డ సాంప్రదాయము 60 ఏళ్లుగాని 70 ఏళ్లుగాని షష్టిపూర్తి ఉత్సవాలు కాదు మనిషి గౌరవానికి కారణాలు. ఆయన చేసిన పనిని బట్టి మనిషియొక్క హుందా తనాన్ని ప్రజలు గుర్తించాలి. చనిపోయిన తరువాత పొగడాలి. బ్రతికి ఉన్నపుడు అందరూ

1-30 p m పొగడవచ్చు అధికారంలో ఉంటే ఇంకా పొగుడుతారు ఇది మహరుషుల సాంప్రదాయం. నేను సిద్ధాంతాలలో నికి పోవడంలేదు అధికారులందరు. ముఖ్యమంత్రిలాంటి అధికారంలో ఉన్నవారు ఎంతమందికావలసిన వారు గానీ ప్రజలు ఎంతో ప్రేమతో వచ్చి గానీ 60 ఏళ్లు పూర్తయినాయి కాబట్టి పండగ చేసుకోమని అన్నా కూడా ముఖ్యమంత్రిగా ఉండి నేనుచేసుకోను సామాన్యంగా బయట ఉండి, అధికారంలో లేకపోతే మీరు చెప్పి నట్లుగా నే చేసుకుంటాను కానీ అధికారంలో ఉన్న సమయంలో చేసుకోను అనాలి అధికారములో ఉన్నప్పుడు మనంతట మనము కొన్ని నిబంధనలు పెట్టుకోవాలి, ప్రజలు చేసుకోమన్నారు కాబట్టి ఆడంబరముగా వ్యక్తిగత జీవితములో గాని షష్టిపూర్తి గానీ మరొకటి గానీ చేసుకోకూడదు, అధికారములో ఉన్నప్పుడు చేసుకోడం మరింత తప్పు మంత్రిగానీ, ముఖ్యమంత్రిగానీ, ఏ ఆఫీసరు గానీ ఒక హోదాలో ఉన్నప్పుడు చేసుకోకూడదు ప్రతి జిల్లాకు వెళ్లారు ప్రభుత్వ యంత్రాంగము ఉపయోగించారు అంటున్నారు, ఉపయోగించలేదని మీరు అంటారు. ఉద్యోగస్తులు మాత్రం ఏమి చేస్తారు? ముఖ్యమంత్రి వస్తుంటే వాళ్ళు ఏమీ డ్యూటీ చేసుకోకుండా షష్టిపూర్తి కాబట్టి ఆయన ఇష్టం వచ్చినట్లు తిరగమంటారా? మంత్రులుగా ఉన్నవారు ముఖ్యమంత్రిగా ఉన్నవారు కావలసిన వారు ఎం చెప్పినా అది తప్పు పద్ధతి అని చెప్పి ఉంటే ఆయన గౌరవము పెరిగి ఉండేది. ఈ రోజు ప్రతివారు ఆయన సవ్యసాచిలాగా తీసుకుంటున్నారు, రెండు చేతులతో తీసుకుంటున్నారు అని అంటూంటే ఏమి బాగుంది, దీనివల్ల ఏ రకంగా మన ఎడ్మినిస్ట్రేషన్‌కు గానీ రాజకీయ పార్టీలకు గానీ మంచిది. చెన్నా రెడ్డిగారు తీసుకున్నారా లేదా అనేది సమస్య ఒకటే కాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతివారు డబ్బు తినడానికి తప్ప ప్రజలకు సేవ చేయాలనే సమ్యా లేదు. ఎవరు డబ్బు ఇస్తే వారికోసం పనిచేసే ప్రభుత్వాలు అయిన తరువాత మన దేశ రాజకీయాలు ఏమి అవుతాయో ఆలోచించండి. ఇప్పటికి కూడా మించిపోయిందిలేదు. జరిగింది ఏమో జరిగింది. తీసుకున్నది ఏమో తీసుకున్నారు ప్రజలలో ఈ వాతావరణం సర్వసాధారణముగా వస్తుంది, లేదని మీరు ఎంత చెప్పినా. ఈ 250 మంది చెబితే మెజారిటీ ఉంది కాబట్టి మేము చేయగలిగింది ఏమీ లేదు ప్రజలు ఏమి అనుకుంటున్నారు జుడిషియల్ కమిటీ మీద నాకు నమ్మకం లేదు ఆ జడ్జీలు మనకన్నా మానవాతీతులు అనుకోవడం లేదు విమర్‌లాల్ మొదటి రిపోర్టు రెండవ రిపోర్టు చూస్తే ఎంత బుద్ధిమంతులో ఈ జడ్జీలు ఎంత మానవాతీతులో తెలుస్తుంది. అఖిలపక్ష కమిటీ వేసి విచారిస్తే ఇతర ప్రతిపక్షాలు కూడా ఉన్నాయి. వాస్తవాలు తెలుసుకోడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. అఖిలపక్ష కమిటీ పెట్టుకని చేసుకోవాలి. అధికారములో ఉన్నవారు ఫైల్సు అన్నీ ముఖ్యమంత్రిగారి దగ్గిర ఉన్నాయి అంటున్నారు. ఫైల్సు రావడంలేదు మమ్మల్ని ఏమి చేయమంటారు అంటున్నారు. మంత్రిని అడిగినా నా ఫైలు ముఖ్యమంత్రి చెప్పకుండా నేను ఎట్లా ఇస్తాను అంటున్నారు. ప్రతిదీ కూడా ముఖ్యమంత్రి దగ్గిరకు వెళ్ళి రావాలంటే పరిపాలన జరుగుతుందా? ఉదయం నుండి సాయింత్రం వరకు ఈ రాజకార్యాలలో ఆయన ఎంతమందినని కలుసుకోగలడు. వీకేంద్రీకరణ చేసి

మంత్రులకు అధికారాలు ఇచ్చి అన్యాయము చేసి ఉంటే నేను చూసుకుంటాను అని చెప్పాలి తప్ప అన్నీ ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లాలంటే ఈ రకంగా పరిపాలన జరగదు. ప్రతి ఆఫీసరు చెబుతున్నాడు మేము పనిచేయలేక పోతున్నామని. ఎందుకని రావాలి అలాంటి పరిస్థితి? ప్రజలందరూ అనుకునేది ఏమంటే డబ్బు ఎవరు ఇస్తే పనులు వారికే జరుగుతున్నాయని ఇది మన దేశానికి గానీ పార్టీకి గానీ మంచిది కాదు అధికారములో ఉన్న పార్టీ మరింత జాగ్రత్తగా తన ప్రవర్తనను తాను కంట్రోలు చేసుకుంటూ పని చేయాలి, లేకపోతే ప్రజలు తప్పకుండా తగు చర్య తీసుకుంటారు గవర్నరు ప్రసంగము అనవసరమైన సాంప్రదాయము. దానిని లేకుండా చేయడానికి ఆలోచించాలి. మేము బెంగాల్‌లో గవర్నరును లోపలకు కూడా రానివ్వలేదు. ఢిల్లీలో ఉన్న జనతా ప్రభుత్వానికి చెప్పండి ఈ గవర్నరు ప్రసంగము అనవసరం. దానివల్ల రోజూ గొడవలు వస్తున్నాయని వీటిన్నిటిని మీరు సీరియస్‌గా ఆలోచించాలి. లేకపోతే ప్రతి పక్షాలు తగిన చర్య తీసుకుంటాయి. మాకు చేసిన వాగ్దానాలు నెరవేర్చేందుకు తగిన చర్య తీసుకుంటారు. మీతో చెప్పాలి గనుక ఏదో మాతో సంప్రదించాము మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాము అంటే బాగుండదు. ఇంతటితో నెలవు తీసుకుంటున్నాను

(Mr Speaker in the Chair)

Matter under Rule 329

re. Students agitation in Tirupathi and other places.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి—విద్యార్థులను రెచ్చగొడితే ఏమవుతుందో ఈ వేళ ఈ నడిరోడ్డు మీద ఏమి జరుగుతుందో ఒకసారి ప్రభుత్వాన్ని చూడమనండి డిసెంబరు 26వ తేదీన పదనపల్లెలో జరిగిన ఘటన మొత్తము 1 40 a m రాయలసీమ జిల్లాలకు పాకిపోయింది. విద్యార్థులు పిల్ల ఖించి ఉన్నారు, రెచ్చిపోతున్నారు. అట్టుడికి నట్లు ఉడుకుతున్నారు. ఇది ప్రభుత్వం గమనించాలని చెప్పి నేను కోరుతున్నాను. ఇంతకీ జరిగినది దేనికి? సమ్మె చేయమని ఒకరు, చేయవద్దని ఇంకొకరు సమ్మె చేయవద్దని కోరుతున్న మనుష్యులకు రక్షణ కావాలా, సమ్మె చేయమని చెప్పిన మనుష్యులకు రక్షణ కావాలా? సమ్మె చేయమని చెప్పిన మనిషి చేతిలో తుపాకి పెడితే, లేకపోతే ఆతని చేతిలో తుపాకి పేలితే దానివల్ల ఒరిగి పెల్ల తగిలితే ప్రభుత్వం వారికి రక్షణ ఇచ్చే పద్ధతి కల్పించినందువల్ల విద్యార్థులు రెచ్చిపోయారు నడిరోడ్డు మీద ఉన్నారు, ఊరూరా రెచ్చిపోయి ఉన్నారు, విజృంభించి ఉన్నారు ఇదీ పరిస్థితి. ఇంతే కాదు పరిష్కరించే నాధుడు లేడు; వినే ప్రభుత్వం లేదు శాసనసభ జరుగుతోంది, కనీసం, శాసనసభకు వచ్చి ప్రభుత్వానికి చెప్పుకుందామనే ఉద్దేశ్యముతో కొన్ని వందలమంది, కొన్ని వేలమంది విద్యార్థులు తిరుపతికి వస్తే లాటీలు, జబర్దస్తీలు చార్జిలాలు చేస్తే ఎమవుతుంది చెప్పండి? రైళ్లు ఆపారు, బస్సులు ఆపారు, లారీ చార్జి చేశారు. పి.డి ఆక్టు క్రింద జైళ్ళలో పెట్టారు విద్యార్థులను ఈ రకంగా

రెచ్చగొడితే ఏమవుతుందో అన్నది ముఖ్యమంత్రిగారికి తెలియని అంశము కాదు ఇందులో విచారకరమైన విషయము ఏమంటే, వారు ఇక్కడికి రావడానికి ప్రయత్నము చేస్తున్నారు. హైదరాబాదు రాపడానికి ప్రయత్నము చేస్తూంటే అధికారులు రైళ్లు ఆపేస్తున్నారు. ఈ వేళ పేపరులో వచ్చిన వార్త చూడండి "The Railway authorities in consultation with Sri A.P. V.N, Sarma Sub-Collector, Chandragiri cancelled the Rayalaseema and Venkatadri Expresses" రైళ్ళు ఆపమని చెపుతారా; లా అండ్ ఆర్డరు మెయిన్‌టెయిన్ చేయడం ప్రభుత్వానికి చేతకాదన్న సంగతి నాకు తెలుసు. నిమిష నిమిషానికి విషమమయిందని నాకు తెలుసు కాని ప్రజలను ఇంత ఇబ్బంది పెడతారా, ఇంత హింస పెడతారా? ఎవరో విద్యార్థులు కొంతమంది రైళ్ళలో ప్రయాణం చేయడానికి ప్రయత్నించారని అసలు మొత్తము రైళ్ళనే కేన్సిల్ చేస్తారా? కేన్సిల్ చేస్తే ఎంత ఇబ్బంది, ఎంత డిస్ లొకేషను? టిక్కెట్టు లేకుండా ప్రయాణము చేయడానికి ప్రయత్నించారన్నారు టిక్కెట్టు లేకుండా ఎన్ని సందర్భాలలో ప్రయాణము చేశారో లెక్కలు వేయమనండి, తిరగేసి చూడమనండి. ప్రయత్నము చేస్తున్నప్పుడు చర్య తీసుకోమనండి ఈ రకంగా చేసి, రైళ్ళు లేకుండా చేసే పద్ధతి మంచిది కాదని నేను ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఆరోజు ఎవరయితే తుపాకి పేల్చారో, ఆ తుపాకిని కనీసం మీరు స్వాధీనం చేసుకున్నారా, ఆయన లైసెన్సు కేన్సిల్ చేశారా? కోర్టునుండి ఆయనకు ఏంటిన్ పేటరీ బెయిల్ వచ్చే వరకు ఆ మనిషిని ముట్టుకోకుండా కూర్చున్నారు అతని మీద చర్య తీసుకొని జైల్లో పెడితే మీరు ఏదో చర్య తీసుకుంటున్నారన్న నమ్మకం విద్యార్థులకు కలిగేది. వారిని మీరు రెచ్చగొడుతున్నారు విద్యార్థుల మీద మీరు పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకొని, జైళ్లలో పెట్టిన వారిని వెంటనే విడుదల చేయండి. ఈ సంఘటన మీద జుడీషియల్ ఎంక్వయిరీ వేయడం న్యాయం. మీరు ఎంక్వయిరీ చేయించండి. తప్పు చేసిన వారిని, తుపాకి కాల్చిన మనిషిని పోలీసులు ఉన్నా కూడా సాహసించి ఈ దుష్కృత్యము నడిపించిన మనిషి మీద చర్య తీసుకోండి. విద్యార్థులను రెచ్చగొట్టకండి వారు ఇప్పటికే నడి బజారులో ఉన్నారు, తిండి లేకుండా ఉన్నారు, వారు రెచ్చిపోతున్నారు. మనిషి మనిషి తిరుగుబాటు చేస్తారు ఇంతటితో వారు వదలిపెట్టరు. ఈ పోరాటము తెచ్చుకోవద్దని మనవి చేస్తున్నాను వారిని కూడా శాంతపరచడానికే మా ప్రయత్నం మా చేతుల నుంచి దాటిపోకుండా ఈ పరిస్థితి అదుపులో పెట్టవలసినదిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ యం. వెంకయ్యనాయుడు — అధ్యక్షా, ఇంతకు ముందు మనము ఈ విషయాన్ని గురించి కొంత చర్చించాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. తరువాత విద్యార్థులు ముఖ్యమంత్రిగారిని కలుసుకొనేదానికి ఇక్కడికి వచ్చారు. శాసనసభలో చెప్పిన దాని ప్రకారం శాంతిభద్రతలు పునరుద్ధరించబడితే కాని నేను కేసులు విత్‌డ్రా చేసుకోవడం గురించి ఆలోచించనని భావము తలంపు కలిగినందువల్ల విద్యార్థులు రాయలసీమ ప్రాంతము నుంచి, నెల్లూరు జిల్లా నుంచి హైదరాబాదు చేరుకున్నారు. తిరుపతిలో విద్యార్థులు టిక్కెట్ల

లేకుండా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లోను, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోను ఎక్కడానికి స్టేషన్‌కు వచ్చారనే నెపము మీద వారి మీద లాఠీఛార్జి చేయడం జరిగింది. లాఠీ ఛార్జి వల్ల ప్రయోజనం లేకపోవడం మూలాన బాష్పవాయువు ప్రయోగించారనే వార్తలు వచ్చాయి నాకు రాత్రి తిరుపతి నుంచి విద్యార్థి నాయకులు చెప్పిన దాని ప్రకారం–విద్యార్థులు హైదరాబాదుకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నారని కనీసం రైల్వే స్టేషన్ ఆవరణ దగ్గరకు కూడా మమ్ములను రానివ్వలేదని చెప్పడం జరిగింది నేను ముఖ్యమంత్రిగారికి ఒక చీటీ మనవి చేస్తున్నాను. ఇది ఏదో ఒక రాజకీయ విషయముగా తీసుకోవడానికి దీని వెనుక ఎవరో కొంతమంది ఉండి నడిపిస్తున్నారు అనే భావానికి దయచేసి పోవద్దని చెపుతున్నారు. ఆ విధంగా రాజకీయమైన దృష్టితో మన ప్రభుత్వం, క్రింద ఉన్న అధికారులు ఆలోచిస్తే ఈ ఆగ్రహావేశాలకు చేతులు దాటిపోయే ప్రమాదం ఉంది మొదట విద్యార్థుల యొక్క భావాన్ని, ఈ శాసనసభ సభ్యుల యొక్క భావాన్ని అర్థము చేసుకోవాలి. అసలు మొదట కళాశాలలోకి బయటవారు ప్రవేశించడం జరిగింది. అన్నది మనము గుర్తుపెట్టుకోవాలి అది గుర్తు పెట్టుకుంటే మనకు విద్యార్థుల పైన తప్పకుండా సానుభూతి కలుగుతుందనే విషయాన్ని మీ ద్వారా సభ వారికి దృష్టికి తెస్తున్నాను అందుకని ఇప్పటికైనా మిగతా విషయాల గురించి ఆలోచించకుండా డిశంబరు 20 నుంచి పెట్టిన మొత్తము కేసులను బేషరతుగా రద్దు చేస్తూ, ఎవరయితే విద్యార్థులపైన అన్యాయముగా, అక్రమంగా, స్వంతముగా కాల్పులు జరిపారో దాని మీద విచారణ జరిపించి కాల్పులు జరిపిన వారి మీద చర్య తీసుకుంటూ అరెస్టు చేసిన విద్యార్థులందరిని బేషరతుగా విడుదల చేస్తామనే హామీని ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభ ద్వారా విద్యార్థులకు ఇస్తే రాయలసీమ ప్రాంతము నుంచి మిగతా ప్రాంతాలకు ఈ ప్రమాదము సోకకుండా ఉంటుంది. ఇందాక చర్చలు జరుగుతూ ఉన్నప్పుడు అధికారులు దీనివెనుక ఎవరో రాజకీయ నాయకులు ఉన్నారన్న భావముతో ఉన్నారు ఇది కేవలం విద్యార్థులు తమకు అన్యాయం జరిగిందని ఫీలవుతున్నారు. ఇందాక లచ్చన్నగారు, భాట్టం శ్రీరామమూర్తిగారు విద్యార్థులను కలుసుకున్నప్పుడు ఈ సంఘటన జరిగిన 45 రోజులు అయితే శాసనసభలో కనీసం చర్చించకుండా చూస్తూ ఊరుకున్నారని వారు మమ్ములను నిలదీసి అడిగితే మేము సిగ్గుతో ఏమీ చెప్పలేని పరిస్థితి ఏర్పడింది ఇది కేవలం బయట వ్యక్తులు జరిపిన దౌర్జన్యముగా భావించి, సంయమనముగా ఆలోచించి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని దీనిపైన వచ్చిన కేసులను విత్‌డ్రా చేయించి, ఎవరయితే విద్యార్థుల పైన కాల్పులు జరిపారో వారిపైన చర్య తీసుకొని రాష్ట్ర వ్యాప్తముగా ఈ ఉద్యమం పోకుండా ఉండే పరిస్థితి కల్పించవలసిదిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— ఇప్పుడు విద్యార్థులతోటి సంప్రదింపులు ఇంకా కొనసాగుతున్నాయి. సమస్య మాత్రం చాలా ఎక్స్‌ప్లోజివ్‌గా ఉంది. దీనికి ముఖ్యమంత్రిగారు ఒక రాజకీయ పరిష్కారం చూడాలే తప్ప పోలీసు అధికారుల సలహా మీద ఆధారపడి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి మరింత

విషమిస్తుంటే పెచ్చరికను నేను చేస్తున్నాను. పైగా మదనపల్లెలో జరిగిన సంఘటనకు పూర్వ విషయం కొత్తగా ఇపుడు మా దృష్టికి వచ్చింది. ఏ డియస్పీ అయితే మొత్తం ఈ కాల్పులకు, ఈ దౌర్జన్యానికి కారకుడని భావించబడుతున్నాడో ఆ డీయస్పీ ఎదే కాలేజీలో ఒక అమ్మాయిని తరచడానికి ప్రయత్నించగా విద్యార్థులు బహిరంగముగా కాలేజీ ఆవరణలో తమాపణ ఆయాచేత చెప్పించడం జరిగింది. ఆ తరువాత ఆయన విద్యార్థులపై కక్ష తీర్చుకొనే దానికి చేసిన ప్రయత్నములే ఇవన్నీ అని వారు చెప్పారు. ఒక్కొక్క ఇన్సిడెంటు తీసుకొని అందులో ఎవరు ఉన్నారు, ఎవరు లేరు అన్నది విచారణ చేసి వాస్తవ విషయాలు తెలుసుకోవాలి మాట పోలీసు వాళ్ళతో చాలా అనుభవాలు ఉన్నాయి. లేని వారిని కూడా పోలీసులు వీటిలో చెల్లగలరు అందుకని ముఖ్యమంత్రిగారు ఒక్కడు పోలీసు వారి తలలో మీద, రిపోర్టు మీద పోవద్దని మనవి చేశాను. ఇది ఒక రాజకీయ సమస్యగా చూసేటప్పుడు విద్యార్థుల మీద ఉన్న కేసులు అన్నీ ఉపసంహరించుకోండి. ఎవరి మీదయితే కాల్పులు జరిపారని 307 మీద కేసు పెట్టారో అటని మీద కేసు నడిపించండి. అయితే ఏమయినా అన్‌సోషల్ ఎలిమెంట్సును విషయం వేరే చూడండి, విద్యార్థులను అన్‌సోషల్ ఎలిమెంట్సును కలుపవద్దని చెపుతున్నాను. పోలీసు రిపోర్టు మీద ఆధారపడకు డా ఉండాలి. వారి అభిప్రాయం ప్రకారంగా పోతే ఈ పరిస్థితి ఇంకా విషమిస్తుంది అది ఎరగనివ్వకుండా, ఉద్రిక్తతను రెచ్చగొట్టకుండా, శాంతిభద్రతలు నెలకొల్పడానికి ఒక రాజకీయ దృక్పథ తోటి విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోండి కాల్పులు జరిపిన వారి మీద విచారణ జరిపించి అవసరం అనుకుంటే జుడీషియల్ ఎంక్వయిరీ జరిపించమని కోరుతున్నాను.

1-50 p.m. శ్రీ సి పెంచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారితో విద్యార్థులు మాట్లాడిన సందర్భంలో నేను అక్కడ ఉన్నాను. ఇదివరకు మిత్రులు చెప్పినట్లే పోలీసువారు చెపుకున్న కథనాన్ని—ప్రభుత్వం కాబట్టి అధికారులము కాబట్టి దాన్నిపైననే పోయి చర్య తీసుకుంటాము అనే పద్ధతి ఏమాత్రము ఈ సందర్భములో పనికిరాదు. ముఖ్యమంత్రిగారు కూడ అదేవిధంగా గ్రహిస్తారు. పోలీసువారి విషయం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఒక సివిలియన్ తుపాకి పట్టుకొని వెళ్ళేకించి కారులో వచ్చి కాల్పులు కాల్చాడు. విద్యార్థులు చెప్పిన దానికి పోలీసు రిపోర్టుకు తేడా లేదు. అతను కాలేజీ దగ్గర కాల్చాడు. బస్ స్టాండు దగ్గర కాల్చాడు. అలా ఉద్దేశపూర్వకంగా తుపాకి తీసుకొని కాల్పులు కాల్చడానికి వచ్చారు. అతనిపైన పెట్టిన కేసు, విద్యార్థుల పైన పెట్టిన కేసులు సమానంగా తెక్కకట్టి రెండు కేసులు సిత్రాడా చేసుకుంటే కోర్టు ఆఫ్ లా లో న్యాయంగా ఉంటుంది. పొలిటికల్‌గా గవర్నమెంట్ సర్వే చేసినట్లు ఉంటుందని భావించేవారు పోలీసులు. అంతకంటె పోలీసు వాళ్ళు తెలివితేటలలో పోలీసు వారు ఆలోచిస్తారని నేను ఎన్నడూ అనుకోలేదు. అనుకోవడంలేదు. విద్యార్థులు ఉద్దేశపూర్వకంగా ఒకరిని కొడదామని గాని ఒకరిని చంపుదామని గాని

పోరు. విద్యార్థులుగా ఉండి యూజిసిపెన్‌లో పాల్గొని అనేక కేసులలో గురి అయిన మన అందరికి తెలుసు తాత్కాలిక ఆవేశంతో పోట్లాటలు జరిగినాయి. అలాగే నిన్న తిరుపతిలో జరిగి ఉండవచ్చు విద్యార్థుల పట్ల తీసుకోవలసిన వైఖరికి, ఒక విద్యార్థిపైన ఉద్దేశపూర్వకంగా కాల్పులు కాల్పిన మనిషిపైన తీసుకోవలసిన వైఖరికి తప్పకుండా తేడా ఉంటుంది. ఈ విషయంలో యంత్రాంగం పోలీసు కథనంమీద ఆధారపడకుండా పార్టి విషయంగా కాకుండా, రాజకీయంగా కాకుండా శాంతి భద్రతలు రక్షించడానికి సరైన వాతావరణాన్ని సృష్టించడానికి, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మ నిగ్రహం వచ్చేటానికి తోడ్పడి, ఈనాడు ప్రత్యేకించి విద్యార్థులలో చైతన్యం కలిగించి ఎలాంటి తొందరపాటు చర్యలకు యికముందు పోకుండా చేయడానికి వారిలో శాంతిభద్రతల పట్ల సకర్మమైన అవగాహన రావడానికి తోడ్పడాలంటే వారికి ఏ గాయం తగిలిందో, ఏ అన్యాయమైన కేసులు పెట్టారో, ఏ విధంగా తుపాకితో కాల్చి చంపడానికి పూనుకొన్నారో అవన్నీ ఖండించి విద్యార్థులపైన ఉన్న కేసులు అన్నీ ఉపసంహరించుకోవాలి మదనపల్లి నుంచి తిరుపతివరకు, తిరుపతిలో నిన్న రాత్రి లైట్ వ్హేస్టేషన్ తగల బెట్టడంలో కూడ ఆన్‌సోషల్ ఎలిమెంట్స్ చాలమంది వచ్చారు. శాంతిని పునరుద్ధరించాలి అంటే విద్యార్థులపైన నెల్లూరు మొదలుకొని, మదనపల్లి మొదలుకొని తిరుపతివరకు అన్ని కేసులు విద్యార్థులకు సంబంధించినవి విత్‌డ్రాచేసుకోవడం, ఎవరైతే ఉద్దేశ్య పూర్వకంగా అక్రమంగా వచ్చి కాల్పులు కాల్పినారో అతనిపైన కేసు కొనసాగించడం, నిర్దాక్షిణ్యంగా కోర్టు ఆఫ్ లా లో వాదించడం జరగాలి కేసులు విత్‌డ్రా చేయడం వల్ల కోర్టు ఆఫ్ లా లో జుడిషియల్ ప్రొసీడింగ్సులో ఎలాంటి యింపాక్టు పడుతుందో దానిలో లోతుకు వెళ్ళి చర్చించకుండా మనవి చేసున్నాను. అవసరమైన విధంగా పోలీసువారు డిఫెండు చేస్తారు. ప్రాసిక్యూట్ చేస్తారు. ఏ విధంగా న్యాయం జరుగుతుందో అప్పుడు చూసుకుంటారు. కాబట్టి ఈ పద్ధతిలో పరిష్కారం చేసి విద్యార్థులను సంతృప్తి పరచాలని మరల ఒకసారి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను దానిపైన చారి యిష్టం.

డా. ఎమ్. చెన్నారెడ్డి — అధ్యక్షా, ఫార్మల్ స్టేట్‌మెంటు నిన్న రాత్రి జరిగిన ఘటనపై మొదలు చదివి తరువాత మిగతా విషయాలు గౌరవ సభ్యులు చెప్పిన వాటి మీద క్లుప్తంగా చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

In connection with the incidents relating to the B-T College, Madanapally, a Students Action Committee was formed at Tirupati on 12 February The Action Committee gave a call for a programme of "CHALO HYDERABAD" as per which a large number of students from Tirupati, Madanapalli' Anantapur' Cuddapah and Nellore were to proceed to Hyderabad on 13th February by various trains and stage a rally in front of the State Legislature at Hyderabad, demanding among other thing Withdrawal of all cases against the students, the ordering of judicial enquiry in to

the various incidents that occurred in Madanapally on 20th December The students proceeding to Hyderabad for the rally were mostly to travel without tickets- The Action Committee was insisting on going to hold the rally in spite of the assurances of the Chief Minister in the State Legislature that the withdrawal of cases against the students in Madanapally would be considered if normalcy were to be restored.

In Pursuauce of the decision of the Action Committee, about 15,000 students of various colleges of Tirupati and neighbouring places like Puttur' Srikalahasti assembled at Tirupati East Railway station and tried toget into Venkatadri express without tickets at about 3 p m on 13th Feburary Only about 50 of them purchased tickets and that too for a short destination like Pakala R S The police and railway protection force prevented them from entering into the train without tickets, Whereupon a section of the students rushed to the Tirupati East Railway station, squated across the track and held up the Venkatadri express on the way They pelted stones on the Tirupati west R S and damaged the furniture and records' besides setting fire to some of the property, The driver of the Venkatadri express was injured in the stone pelting, The train was taken to Tirupati East R-S-where again the students assembled and attempted to board the Rayalaseema express scheduled to leave Tirupati for Hyderabad at 5 p m when the Police intervened they once again indulged in heavy stone pelting at Tirupati East R.S and the two trains, necessitating the use of teargas and resort to lathi charge to disperse the voilent students Six students leaders were also taken into obstody, While retreating in to the town the students damaged two RTC buses and set fire to one of th m near the Balaji colony Once again the police intervened and cleared the crowd and extinguished the fire

In view of the situation created by the students section 144 Cr P C. was promulgated in Tirupati town The Venkatadri and Rayalaseema expresses were cancelled The police registered 3 cases relating to the incidents and in all made 15 preventive arrests including the six leaders. They were released later in the evening. The police constables also received simple injuries in the incidents In all 9 teargas shells were used in and around Tirupati East R S. Police patrolling has been organised in the town to prevent any futher violent incidents.

About 700 students from Tirupati and Nellore have arrived in Hyderabad city this morning (14-2-79) by Bangalore portion of the

Venkatadri express and Madras express respectively for participating in the rally before the State Legislature, ఈ రోజు ఉదయం ఐ జి పి. అయిదారు వందలమంది సూడెంట్సు వచ్చినారని చెప్పి నారు. అసెంబ్లీకి వస్తారు అంటే నేను ఈ రోజు రిప్లయి చేయవలసి వున్నది. మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు సమావేశం అవుతుంది అప్పుడు రమ్మనమనండి మాట్లాడుతాము అని చెప్పాను. అక్కడ ఆ విధంగా సమావేశంలో ఉండే యిక్కడ ఈ విధంగా రావడానికి ఆలస్యం అయిన కారణం. వారితో మాట్లా డాము. ప్రతిపక్ష సభ్యులు చాలమంది చర్చలలో పాల్గొన్నారు. అన్ని విష యాలు వివరంగా మాట్లాడాము ఆ విషయాలన్నీ చెప్పి మీ సమయం తీసుకో దలచుకో లేదు అక్కడ సమావేశంలో కొన్ని మాటలు మాట్లాడిన తరువాత ఒక విషయం మాటిమాటికి సంబంధం లేని విషయాలలో జోక్యం తీసుకోకూడదు అనే మాటతో విద్యార్థులు అంగీకరించారు. ఏమైనా వారిని ఏదో బాధ పెడ తాము. వెంబడి పడి చేస్తాము అనే భావన వారికి కూడ లేకుండా చేయవలసిన అవసరం మేము కూడ గుర్తిస్తున్నాము, మనకు మంచి వాతావరణం కలుగ జేయాలనే ప్రయత్నం కేసులన్నీ విత్‌డ్రా చేయాలన్నప్పుడు రైల్వే ప్రాపర్టి ధ్వంసం కావడం నిన్న తిరుపతిలో జరిగింది విద్యార్థులు ఆపినారు ఆన్ సోషల్ ఎలిమెంటు ఫలానావారు అని కాదు. ప్రాపర్టీ ఎవరో నష్టం చేసినారు. వారిపైన చర్య తీసుకోవాలి గదా? తుపాకి కల్చిన వారి పైన కేసు అల్లాగే ఉంచాలి. విద్యార్థుల కేసులు విత్‌డ్రా కావాలని చాల చర్చించాము. ఈ రోజు ఉదయం ప్రభుత్వ ఆదేశాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టరు ఎస్. పి. తిరుపతిలో విద్యార్థు లతో మాటాడినారు వారు చాల మంచి సుముఖమైన వాతావరణం తయారైంది అని చెప్పారు మదనపల్లి వెళ్ళారు తిరుపతికి విద్యార్థులను తీసుకు పోయి అక్కడ కూర్చుని మాట్లాడుతున్నారు వారి మాటలు పూర్తి అయిపోతే మెంబడే రిపోర్టు వస్తుంది గదా? అవసరం అయితే ఆ విద్యార్థులను పిలిపించి రేపు మన మందరము కూర్చుని ఒక సమన్వయమైన పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము అని చెప్పారు. ఆ మాటను గౌరవసభ్యులు గమనించారు ఓంకార్ గారు చెప్పినట్లు చర్చలు ఈ విధంగా యికముందుకు సాగుతున్నాయనే మాట నేనుకూడ ధృవ పరుస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — విద్యార్థులపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవడానికి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందా? ఆ విషయం తెలియ జేస్తారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — చర్చలు జరిగినవని చెప్పాను. అన్ని సమ స్యలను దృష్టిలోకి తీసుకొని చర్చించడం జరుగుతున్నది మధుసూదనరెడ్డి గారి కేసు ఏమిచెయ్యాలి; యీ తిరుపతి రైల్వే సంఘటన గురించి ఏమి చెయ్యాలి? అనే విషయాలున్నాయి విద్యార్థులపై కేసెస్ విత్‌డ్రా చేసుకునే విషయంలో నావరకు నాకు భేదాభిప్రాయం లేదు. కాని మొత్తం అన్నీ ఎట్లా చేసుకో వాలనే మాటపై మేము చర్చించాము, అక్కడ వారు చర్చిస్తున్నారు. స్థాని

కంగా వున్నవారు మాట్లాడడం, అవసరమైతే వారిని పిలిపించుకోవాలనే మాటతో మేము డిస్పగ్స్ అయినాము.

మిస్టర్ స్పీకర్ — ఇంక మీరు డిబేట్‌కు రిప్లయ్ యివ్వవచ్చు.

DISCUSSION ON MOTION ON ADDRESS BY THE GOVERNOR—(Contd)

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — అధ్యక్షా, ఈసారి గవర్నరు గారి ప్రసంగంపై చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది, అనేకమైన విషయాలు చర్చలో వచ్చాయి. ఈ విషయాలన్నింటికి ఒకేసారి సమాధానం చెప్పడం సాధ్యం కాకపోవచ్చు, అయినప్పటికి, వీలయినంతవరకు, క్లుప్తంగా కొన్ని ముఖ్యమైన విషయాలపై మనవిచేయడానికి నేను ప్రయత్నం చేస్తాను.

ప్రధానంగా—చాలామంది సభ్యులు, ప్రతిపక్షం నుంచి మాట్లాడిన వారిలో నా పట్టిపూర్తి గురించి చాలా తీవ్రంగా చెప్పారు వారికి కృతజ్ఞతలు చెప్పాలో, లేక వారికి బాధ కలిగించినందుకు నా బాధను ప్రకటించాలో నాకు తెలియదు గాని, ప్రజల ఉత్సాహాన్ని బట్టి యిటువంటి కార్యక్రమాలు వుంటాయనే మాటను వారు ఒప్పుకుంటూ, యిది కొంత అతిగా పోయిందని మాత్రం బాధ పడ్డారు. ఇది మొదలు పెట్టినప్పుడు నాతో అందరూ సంప్రదించారు. బాధ్యత గలిగిన వారు, అన్ని రాజకీయ పార్టీల పెద్దలు వుంటేనే నేను అటువంటిదానికి ఒప్పుకుంటానన్నాను. గొట్టిపాటి బ్రహ్మయ్యగారి వంటి పెద్దలు — యీనాడు రాజీనామా చేసినా లచ్చన్నగారి వంటి పెద్దలు చాలామంది రెండు మూడు వందల మంది వుండిన కమిటీలో అనుకున్నది, నేను యీనాడు వారిని—ఎందుకు రాజీనామా యిచ్చారని అడగను. ఆనాడు అయ్యపురెడ్డి గారు చాలా ఔదార్యంతో నాకు అభినందనలు తెలిపారు, డిస్ట్రిక్టుకు వెళ్ళినప్పుడు ఇతర రాజకీయ పార్టీల పెద్దలు — సిద్దయ్యగారు కూడా ఎంతో అభిమానంగా చెప్పారు కాబట్టి దీనిని నేను దూషణగా తీసుకోవడం లేదు. ఇదంతా చాలా స్పాన్‌టేనియస్‌గా జెన్యుయిన్‌గా జరిగిందని మాత్రం మనవిజేస్తున్నాను. ప్రత్యేకంగా జిల్లాలకు నేను యీ కార్యక్రమం కొరకు వెళ్ళలేదు. ఇతర కార్యక్రమాలకు సంబంధించి వెళ్ళినప్పుడు మాత్రమే యిది జరిగింది. స్పాన్‌టేనియస్‌గా జరిగినదని మనవి జేస్తున్నాను. నేను ఇంతకంటే యీ విషయంలో ముందుకు పోదలచుకోవడం లేదు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కూడా నేనీ విషయం చెప్పాను. మద్రాసు నుంచి శ్రీ సదాశివన్ గారు నవంబరు 27,78 న నాకు వ్రాసిన ఉత్తరంలోని రెలవెంట్ పోర్షన్ మాత్రం మీకు చదివి వినిపిస్తాను.

"Subbalakshmi and I may not wait for an invitation from you but would find overselves in Hyderabad on 11th January. It is possible we reach the place a day earlier because the train arrives around 8-30 in the morning and even if the train runs in time, by the time we go to our lodging for our bath to get ready, we may just miss the Muhurtham Shall we have some music by Subbalakhsmi on this happy and auspecious occasion. It would be for about 1 1/2 hours in the evening... ...."

సుబ్బలక్ష్మిగారు, మీకందరికి తెలుసు, ఇంటర్నేషనల్ ఫిగర్. వీటికన్నింటికి అతీతమైన వ్యక్తి. నాతో ఏదో సాధించుకోవాలని అనుకోవడానికి యిందులో ఏమి అవకాశం వుందో ఒకసారి ఆలోచించవలసిందిగా నువి జేస్తున్నాను This was spontaneous and genuine I felt so and I still continue to feel so There may be some instances Some people for their own personal thing might have done something to please me. It happens in the society So also it happens with anybody else. So this kind of controversy which has been raised it, I conside it my misfortune. I got many blessings from many friends People are very enthusiastic There are reasons, It may be my providential escape from the plane accident Many things are there to add to this situation అదేగాకుండా, యీ మధ్య వచ్చిన బై ఎలక్షన్‌లో గెలిచినందుకు అమితోత్సాహం కనబడింది. దానిని వారు అపార్థం చేసుకోవచ్చు, కాని నేను వారిని ఇంజూర్ చేయడానికి ప్రయత్నించను. 40 సంవత్సరాల ప్రజా జీవితములో ఎదురైన, గమనించిన అనేక విషయాలను, అనుభవాలను అర్థం చేసుకుని ముందుకువెడతానని, వారి విమర్శను సద్దుద్దేశంతో స్వీకరిస్తానని మనవిజేస్తున్నాను చెన్నారెడ్డిగారు మంచివారే, ఉన్నతికి పోయినారు. కాని యిది చేయకపోతే బాగుండేది అనే సలహా కూడా చెప్పారు. నేనా సలహాను దృష్టిలో పెట్టుకుంటానని మనవిజేస్తున్నాను. అయితే, యీ కార్యక్రమం అంతా హెన్యూయిన్‌గా, స్పాన్‌షేనియస్‌గా జరిగిందని మనవిజేస్తూ, యీ విషయాన్ని యింతటితో ముగిస్తున్నాను. వారు కూడా దీనిని యింతటితో ముగించాలి పత్రికలలో కూడా వారు రోజూ ఎంతో స్పేస్ దీనికొరకు ఖర్చు పెట్టవలసిన అవస్థ కనబడుతున్నది. వారి అవస్థ చూస్తే నాకు బాధకలుగుతున్నది. వారికి కూడా యీ అవస్థ తప్పిపోతే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

తరువాత, లా అండ్ ఆర్డర్ గురించి నేను మనవిజేస్తాను. లా లేదు, అర్డర్ లేదు రాజ్యమే లేదు ప్రభుత్వమే లేదు అని చాలా పెద్ద పెద్ద మాటలలో చాలా విషయాలు చెప్పారు. నేను వారికి అంత పెద్ద మాటలతో జవాబు చెప్పదలచుకోలేదు నేను ఫాక్టును మాత్రం చెప్పి యీ విషయం ముగిస్తాను. అంతకు మించి నేనేమి చెప్పను ఇందిరాగాంధిగారి అరెస్టు గురించి చెప్పినప్పుడు నిజమే, ఇందిరాగాంధీగారు మా రూలింగ్ పార్టీ నాయకురాలు, మా సభ్యులందరికీ ఇందిరాగాంధీగారంటే అభిమానం. వారిని ఎక్స్‌నేర్ చేశారన్నప్పుడు, అరెస్టు చేశారన్నప్పుడు, యింక ఏది జరిగినా మా సభ్యులకు, మా అభిమానులకు, ఎంతో బాధకలుగుతుందనే విషయాన్ని సహజమైన విషయంగా చూడమని నేను ప్రార్థిస్తున్నాను. ఒక ఉన్నతం ప్రభుత్వం నడిపించిందన్నారు. ఆ విధంగా అనడం న్యాయం కాదనీ నేను మనవిజేసున్నాను. ఉదాహరణకు ఇంత విశాలమైన ప్రదేశంలో బంద్ జరిగితే చాలా స్ట్రై జరిగినవితప్ప అంతకంటే మరేమీ లేదని చెబుతున్నాను 15 వేల పోస్టాఫీసులు వుంటే కేవలం 20 పోస్టాఫీసులలో మాత్రం స్ట్రై జరిగినవి అదేవిధంగా యింత పొడవైన రైలు మార్గంలో అయిదారు చోట్ల మాత్రం కొన్ని జరిగినవి. ఇందిరాగాంధీగారిలో

మాకు వున్న విశ్వాసం, ఆమె నాయకత్వంలో మాకు వున్న విశ్వాసం గురించి మాత్రం లర్థం చేసుకోమని చెబుతున్నాను. జనతా వారికి భిన్నాభిప్రాయం వుండ వచ్చు, కాని ఆమె పేద ప్రజలకు సేవజేసే నాయకురాలుగా మేము భావిస్తున్నాం. ఆమెవల్లనే మేమంతా గెలుపొందామని నేను మనవిజేస్తున్నాను ఆ విషయాన్ని ఆ విధంగా అర్థం చేసుకోమని ప్రతిపక్ష నాయకులకు నేను మనవిజేస్తున్నాను, అంతే గాని ఆగ్రహించవద్దని, అనుగ్రహించ మని నేను కోరుతున్నాను ఇప్పటికి గౌరవనీయులైన జనార్దన రెడ్డిగారికి బాధకలిగితే వారి ఋణార్పణకోరుతున్నాను.

2 10 p.m

Crimes - There has been an increase in the crime rate in the year 1977-1978 compared to the year 1976 As Members are all aware, the year 1976 was the year of emergency The increase in the crime rate in year 1977 compared to 1976 was 19% and from 1977 to 1978 it is 21%, i,e, 2% increase Thus the net increase in crime rate in 1978 compared to 1977 is only 2% The increase in crime rate is not particular in our state only for example, crime rate in the year 1977 compared to 1976 was 48 1% in Hariyana, 29 2% in Karnataka, 28 5% in Kerala The All India figures for the year 1978 are available only for first quarter of 1978 The crime rate in Andhra Pradesh for the first quarter is increased to 18 9% as aganist 107 2% in Hariyana 31 7% in Karnataka, 55 2% in Kerala, 43 2% in M P 36 7% in Utter Pradesh and all India average is 22.3% The Volume of crimes which is expressed in terms of number of crimes in papulation in Andhra Pradesh during 1977 was 90.5% compared to All India average 189.9% The volume of crime A.P is the lowest in India. The comparative figure in some of the States viz, M P 295.9% as aganist our 90 5% J and K-283 6% M P 253 4%, Gujarat-105% The volume of crime in Andhra Pradesh for the year 1978 is 91 8% which continues to the lowest in India ఇవన్నీ చెప్పి మనకు ఏమీ పరవా లేదని చెప్పడానికి నేను పూనుకోడం లేదు. ఇప్పటికి ఇంకా బాగు చేసుకోవాలనే కోరిక నాకు ఉంది ప్రతిపక్ష నాయకుల సహకారం, ఇప్పుడే చెప్పినట్లుగా విద్యార్థుల సహకారం తీసుకుని మన రాష్ట్రానికి అత్యున్నతమైనస్థానం భారతదేశంలో రావాలిలనేది నా ప్రయత్నం రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యముగా బలహీన వర్గాలకొసమై అభివృద్ధి కార్యక్రమాల యెడల మాకుండే పట్టింపు, ఇన్ వాల్వ్‌మెంట్ పూర్తిచేసుకోగలుగుతామనితెలిసినదే ఆవిధంగా పూర్తిచేసుకోవా లనే ప్రగాఢమైనవాంఛఉంది. ఈ ఫిగర్స్ ఎందుకు చెప్పానంటే ఇర్క్యుడ్ ఏమీలేదు, అంతా ఐపోయింది, దివాలా తీసిందనే మాట అనుకుంటున్నందువల్ల చెప్పవలసి వచ్చింది. రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలలో శాంతిభద్రతలు ఇతోధికంగా బాగు చేయడానికి తోడ్పడాలని కోరుతూ లా అండ్ ఆర్డరకు సంబంధించి ఇంతకంటె మించి చెప్పడానికి ప్రయత్నం చేయనని మనవిచేస్తున్నాను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం గురించి చెప్పారు. దీనిపై నిన్న ఒక ప్రశ్న కూడా గౌరవనీయులైన జయపాల్ రెడ్డిగారు అడిగారు నేను చెప్పాను—మనకు ఇదివరకే ఉండె,

కొత్తగా పెట్టింది కాదని. శ్రీ చరణ్ సింగ్ గారు హోం మంత్రిగా ఉన్నప్పుడు అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న వెంగళరావు గారికి వ్రాసిన ఉత్తరంలో ఒకటి రెండు భాగాలు చదివి వినిపిస్తాను—

"We would however suggest tl at preventive action should conform to the state of provincial criminal procedure Code amendment Bill. This would mean specifically that the ground on which the person is sought to be detained should fall squa ely on the security of the state or public order as defined in the amendment Bill Secondly such detention should be referred to an advisory Board constituted on the recommendations of the Chief Justice of the State High Court Lastly, we would also like to advise that the advise of the advisory Board be obtained within a period of 2 months from the date of detention and the family of the detenue sl ould be given reasonable maintenence allowance All reasonable people will fully support preventive aetion for the maintenance of securitv, public peace and order It would be, however for the State Government to consider carefully in each case whether preventive detention is called for by way of inter actio$_n$. వేరే పార్టీ ప్రభుత్వమైనప్పటికి ఇదే ధోరణిలో భారత ప్రభుత్వం ఉంది. ప్రధాన మంత్రిగారు జరిపిన ముఖ్య మంత్రుల సమావేశంలో శాంతి భద్రతల విషయం చర్చకు వచ్చినప్పుడు వారు ప్రత్యేకంగా చెప్పారు — అవసరమైనప్పుడు డిటెన్షెంట్ యాక్షన్ తీసుకోకపోతే డెమాక్రసీ బిల్డు అప్ కాకుండా అసాంఘిక శక్తులు ముందుకు వస్తాయని. ఎడ్వైజరీ బోర్డు విషయం చెప్పారు. 1971 చట్టంలో 15 రోజుల టైం ఉంది. ముగ్గురు హైకోర్టు జడ్జిల కమిటీ ఉంది. వారు చెప్పిన దానిపై అంతకు పూర్వమే ఉండే మాటను మాట వరుసకు మనవిచేయడం అవసరంగా భావిస్తున్నాను. సిరిసిల్ల, జగిత్యాల తాలూకాలను డిస్టర్బ్‌డ్ ఏరియాలుగా పెట్టడం జరిగింది. అక్కడి నక్సలైట్ ఉద్యమం తీవ్రంగా ఉండి పట్టపగలే వ్యవసాయం చేసుకునే వారికి అందరికి భయోత్పాతం, బెదురు కలిగేట్లు భయంకరమైన వాతావరణం తయారైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావలసి వచ్చింది. అందువల్ల డిస్టర్బ్‌డ్ ఏరియాలుగా సవ్రెషన్ ఆఫ్ డిస్టర్బెన్స్ నెస్ చట్టం కింద చేయవలసి వచ్చింది, ఇదే పద్ధతిలో నడవాలని కాదు. ఈ మధ్యనే శ్రీకాకుళం జిల్లాలో పర్యటన చేసినప్పుడు అక్కడి అధికారులతోను అనధికారులతోను శాసన సభ్యులతోను మాట్లాడడం జరిగింది. స్పెషల్ ఏరియాలను తిరిగి చూసాను. అక్కడి పరిస్థితులు చాలా ప్రశాంతంగా ఉన్నందువల్ల వాటిని డిస్టర్బ్‌డ్ ఏరియాలుగా విత్‌డ్రా చేసిన సంగతి మనవిచేస్తున్నాను ఇదే అవకాశంగా తీసుకుని ఏదో చేయాలని కాదు అందరం ప్రయత్నం చేసిన తరువాత పరిస్థితులు బాగుపడితే, ఆ విధంగానే చేయవచ్చును. శాంతి భద్రతల విషయమై పక్ష నాయకులతో నేను మాట్లాడినప్పుడు ఎక్కువ భేదాభిప్రాయం కనపడలేదు. వివరాలలో కొంత తేడా రావచ్చును. అది వేరు మాట ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఈ ధోరణిలో మేము చేయవలసి ఉంటుంది.

మేము బాధ్యత తీసుకోవలసి ఉంటుంది. డిస్టర్బ్‌డ్ ఏరియాలుగానే పెట్టి ముందుకు సాగాలనే అభిప్రాయం లేదు. ప్రభుత్వం మొదటినుంచి మైనార్టీల గురించి ఒక దృక్పథం తీసుకుంటున్న సంగతి తెలిసినదే మైనార్టీలకు ఒక సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ అండ్ ఈక్వాలిటీ వచ్చేట్లా ప్రయత్నం కావాలి. ఇదివరకే మైనార్టీ కమిషను పెట్టాలని అనుకుంటూ వచ్చాం. టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇతర వివరాలు లెప్పించడంలో కొంత ఆలస్యమైనది. ఈ నాడు మైనార్టీ కమిషను ఏర్పాటు చేసినట్లు తమ అనుమతితో ప్రకటిస్తున్నాను. మిగతా వివరాలు, టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ చదివే సమయం లేదు కనుక అందులోని సభ్యుల పేర్లు చదువుతాను — జస్టిస్ మహమ్మద్ అన్సారీ, ఆయన సుప్రసిద్ధమైన న్యాయమూర్తి అందరికి ఇష్టులైన వారు. పార్సీ రిప్రెజెంటిటివ్ ఉండాలనే ఉద్దేశంతో, ఒక లేడీగా మంచిదనే ఉద్దేశంతో శ్రీమతి కుర్షిదా ఛినాయ్. క్రిస్టియన్ల తరపున శ్రీ జి. ఎల్. బెని. బాగ్‌డిపేట, గుంటూరు, సిక్కులకు కూడా ఒక రిప్రెజెంటిటివ్ ఉండాలని సర్దార్ కె. ఎమ్. సింగ్, అమీరుపేట వీరు కాక శ్రీ తహీర్ అలీ, ఇబ్రహీం ముఖాసిర్ — ఈ విధంగా ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, పార్సీలతో చేర్చి మైనార్టీ కమిషను ఏర్పాటు చేశాము. ఓల్డు సిటీ గురించి చాలా సమస్యలున్నాయి వివరంగా మాట్లాడుకుని చర్చించుకోవలసిన విషయం. మునిసిపల్ కార్పొరేషనులో ఓల్డు సిటీ డెవలప్‌మెంట్‌కు ఫండ్స్ కేటాయించి అభివృద్ధి చేయాలనే ప్రయత్నం చేస్తున్నాను. సిటీ శాసనసభ్యులతో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారాలు సమీక్ష చేసే సందర్భంలో తెలిసింది ఏమి అంటే కిర్తం సంవత్సరం ఖర్చు చేయవలసిన 40 లక్షలు ఖర్చు కాకుండా ఉండి పోయింది. ఓల్డు సిటీ శాసనసభ్యులు ఏమన్నారంటే యీ సంవత్సరం 40 లక్షలు అయినా ఖర్చు చేయండి అన్నారు. నేను పోయిన సంవత్సరం 40 లక్షలు. ఈ సంవత్సరం 40 లక్షలు మొత్తం 80 లక్షలు ఈ సంవత్సరం ఖర్చు చేయాలని అన్నాను. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకుందాం అనుకునేటప్పుడు కేటాయించిన మొత్తంకూడా ఖర్చు కాకుండా ఉండడం అన్యాయం అనుకున్నాం, ఓల్డు సిటీకి హుడా పెట్టి అభివృద్ధి చేయాలనే ఆలోచన వచ్చింది వేరే సంస్థ పెట్టడమా అన్నప్పుడు నాకున్న సమాచారంబట్టి హుడా వారు ఓల్డు సిటీ అభివృద్ధికయి ప్రత్యేకమయిన కార్యక్రమం తయారు చేశారు అది 88 కోట్ల కార్యక్రమం. అందుకు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సునుండి డబ్బు రావాలంటే సీడ్ కాపిటల్ రెండు కోట్లు కావలసి వుంటుంది దానిని ఒకటి రెండు సంవత్సరాలలో తగువిధంగా ఏర్పాటు చేసి 88 కోట్ల కార్యక్రమం ఓల్డు సిటీలో జరిగేటట్లు చేయబడుతుందని మీద్వారా మనవి చేస్తున్నాను. పరిశ్రమలకు సంబంధించి చాలా పర్యాయాలుగా చర్చకు వస్తున్న విషయం ఒకటుంది. మన పరిశ్రమలను ఎవరికో కొందరికి అప్పగించే ఆలోచనలు చేస్తున్నామనే మాట ఉంది. ఏ ప్రత్యేకించి ఇండో-నిప్పన్ సంస్థకు సంబంధించి అనేక పర్యాయాలు పత్రికా ప్రకటనలతోను ఇక్కడ చర్చలలోను వస్తున్నది. స్మాల్ స్కేలు ఇండస్ట్రీలను గురించి లార్జ్ స్కేలు ఇండస్ట్రీలను గురించి అనేక మైన కార్పొరేషన్లద్వారాను ఎకనమిక్ కాబినెటు సబ్ కమిటీలో మూడు నాలుగు పర్యాయాలు కూర్చుని చర్చించి దానికి సంబంధించిన నిర్ణయం ఏమి తీసుకున్నామో మీముం చదివి వినిపిస్తాను—

'The issue was considered in detail by the cabinet Sub-Committee on Economic Affairs in three or four sittings which made the following recommendations. A.P I D C would consider the Possibility of inducting the Co-promoter of INPBLtd as has been done by the APIDC in other such cases so that the expansion or diversifacation schemes of INPB would be takenup with the financial assistance of the co-promoter. In the event of the inability to identify the Co-Promoter for this purpose, the possibility of improving the performance of the company through marginal investments by Government may be examined In view of the losses being incurred by this company, an urgent decision is needed to be taken by the APIDC on the future of this company. The above recommendation has been accepted by the Cabinet and the Industrial Development Corporation has been asked to take necessary action and see that the allegation that Government are sellin-gout the units-reverting the policy of the Government on industries isnot right.

అధ్యక్షా, అభ్యుదయ ప్రాథమిక పాఠశాలల గురించి ఏమీ జరగలేదు. 2-20 p.m
పేరుకు మాత్రమే వుందని అన్నారు. ఇది ఏదో అల్లావుద్దీన్ మాజిక్ లాంప్‌తో వచ్చేది కాదు కావలసిన హంగామా, హంగులు, సామానులు, అన్ని వసతులు యేర్పాటు చేసుకొంటూ విస్తృతము చేసుకోవాలి ఈ స్కూల్స్‌ని ఆ సంస్థకు అప్పగించాం దీనికి ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఉన్న బడ్జెటును వారికి అప్పగించాము. తిరుపతి దేవస్థానము మాకు యిచ్చిన డబ్బునుకూడ దీనికి అప్పగించాము దానిలో పనిచేసే టీచర్లకు ట్రైయినింగు ఇప్పించాము. సామాన్యముగా స్కూల్స్‌లో చదువుకొనే పిల్లలగురించి ఒకమాట వింటూవుంటాం. Boys are forced to carry donkey-load of books. చెప్పే మాట సామాన్యముగా బయట చూస్తున్నాం. దానిని తగ్గించాలని చెప్పాము. ప్రైమరీ స్కూలులో ఫస్ట్ స్టాండర్డుకి ఆ పుస్తకాలు వున్నాయి. దానిని తగ్గించాలని పార్థ్ ప్రణాళిక కమిటీని యేర్పాటు చేశాము. రెండు పుస్తకాలు తయారు చేయాలని చెప్పాము. పెద్ద బాలశిక్ష లాగ అన్ని విషయాలను చెప్పేదిగా వుంటుంది. అంటే పెద్దబాలశిక్షను తీసుకువచ్చి పెడుతున్నామని అనుకోవద్దు. ఆ ధోరణిలో మొత్తము సమగ్రమయిన విజ్ఞానమును కలుగచేసే విధంగా రెండు పుస్తకాలలో కుదించి వ్రాయిస్తున్నారు. ఆది వచ్చే అకడెమిక్ ఇయర్ నుంచి అమలు చేయాలని చూస్తున్నాం. ఇదివరకు యిస్తున్నట్లుగానే హరిజనులకు, యితర వెనుకబడిన వర్గాలవారి పిల్లలకు ఫ్రీగా యివ్వడంతోబాటు మిగతావారికికూడ ఫ్రీగా ఇచ్చే ఆలోచన చేస్తున్నాం. ఆ యా గ్రామాలలో వున్న ధనవంతులు, దానికి డబ్బు యిస్తే ఎంతో తోడ్పడుతుంది. కారెక్టర్ యెట్లా డెవలప్ అవుతుందనేదానికి ఎక్స్‌పెరిమెంట్‌గా తయారు చేస్తున్నాం. స్కూల్ బిల్డింగ్స్ కట్టించడానికి 6 కోట్లు అంచనా వేయబడింది. పనికి ఆహారం స్కీముక్రింద 50 శాతము డబ్బు యిచ్చి పని చేయిస్తున్నాము. మిగతా 50 శాతం కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు, ఫోర్డు ఫౌండేషన్ వంటి సంస్థలు సహాయము చేస్తున్నవి. ఫోర్డు ఫౌండేషన్ రిప్రజెంటేటివ్ ఈరోజు హైదరాబాదుకువచ్చారు. స్టడీచేయడానికి మాఅధికారులుపోయి చర్చించినతర్వాత

this Ford Foundation and other International voluntary organisations are very much interested to extend their assistance Thisincludes kitchen equipment also for increased participation of the Mid-day-meals scheme కేర్ ఆధ్వర్యము క్రింద కేంద్ర ప్రభుత్వం మొదటి స్టేజిలో 300 గ్రామాలలో కిచెన్ అండ్ స్టోరేజి కట్టడానికి తయారై చానికి డబ్బు యిస్తున్నారు. వచ్చే రెండు సంవత్సరాలలో మిగతావి పూర్తి చేయాలని చూస్తున్నాం వేరే ఇంటర్ నేషనల్ ఆర్గనైజేషన్స్ గాని కేంద్ర ప్రభుత్వం కాని ఇటువంటి నూతనమైన ఉత్సాహకరమైన మంచి వాతావరణము కలిగేధోరణి వున్నపుడు సహాయము, చేస్తున్నది. అది అందరి దృష్టిని ఆకర్షించినది. ప్రధాన మంత్రిగారు, మిగతా వారు తృప్తి పడినారు. సహాయం తీసుకొనడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాం. దీని స్వరూపం పూర్తిగా రాలేదని ఎవరికైనా అభిప్రాయము వుంటే ఈ దృష్టిలో గమనించాలని మనవిచేస్తున్నాను.

లాండ్ సీలింగ్ కేసుల గూర్చి క్లుప్తముగా మనవిచేస్తాను. 31-12-78 నాడు 4,42,450 కేసులకు ట్రిబ్యునల్స్‌లో 4,450 కేసులు యిప్పుడు వున్నవి. దీనిని తగ్గించడానికి, తొందరలో పరిష్కారము చేయాలనే అభిప్రాయముతో 8 అదనపు ట్రిబ్యునల్స్‌ని పెట్టాం. అని ఇదివరకు ఒక సందర్భములో ఈ హౌస్‌లో చెప్పాను. హైకోర్టులో వున్న కేసుల వివరాలలోకి పోదలచుకొనలేదు. చాల వున్నాయి. డిస్ట్రిక్టు అపిలెట్ ట్రిబ్యునల్స్‌ని రీ కాన్‌స్టిట్యూట్ చేశాము. డిస్ట్రిక్టు రీజినల్ ఆఫీసర్లను అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి డిలే అవుతున్నదనే అభిప్రాయాన్ని చీఫ్ జస్టిస్ వెలిబుచ్చడంవల్ల డిస్ట్రిక్ట్ ఆఫీసర్లను విత్‌డ్రా చేశాము. డిస్ట్రిక్టు జడ్జిలతో ట్రిబ్యునల్స్ కాన్‌స్టిట్యూట్ అయి తొందరగా కేసులను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. హైకోర్టు లెవెల్‌లో అదనపు జడ్జిలను ఇద్దరిని యిచ్చాము. వచ్చిన భూమితో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను చేసే కార్యక్రమం తీసుకొనబడుతుంది.

పంచాయతీరాజ్ ఎన్నికలు, సమితుల ఎన్నికలు, సహజముగా ప్రజా నాయకులకు, ప్రజా ప్రతినిధులకు అన్ని రాజకీయ పార్టీలకు ప్రత్యేకమైన ఆలోచన వుండడం సహజము గౌరవ ప్రతిపక్ష నాయకులతో అన్ని విషయాలను మాట్లాడాము కొన్ని విషయాలలో ఏకాభిప్రాయం వుంది. కొన్ని విషయాలలో భేదాభిప్రాయము వుండవచ్చు. మా పార్టీలో మేము కూడ ఆలోచన చేశాము. ఇప్పుడున్న పరిస్థితులలో ఎన్నికలు 19 ఏప్రిల్ నాడు జరపాలంటే కాదని, ఇంకా పొడిగించాలనే కోరిక రావడము వల్ల 8 మే వరకు పొడిగించినట్లుగా ప్రకటిస్తున్నాను. ఇక్కడ అసెంబ్లీ సమావేశము జరుగుతున్నది. అందరు సభ్యులు యిక్కడ వుండి అక్కడ పార్టిసిపేట్ చేయాలంటే కష్టము అని చెప్పి నపుడు మార్చాము స్కూల్ బిల్డింగ్స్ అవసరం. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ఆ తేదీని నిర్ణయించాం. ఇంకా ఎక్కువ పొడిగిస్తే అలస్యమయి అనిశ్చిత పరిస్థితి ఏర్పడి అసలు ఎన్నికలు జరుగుతాయా అనే మాట ప్రచారానికి ఆస్కారము యిస్తుంది. అందువల్ల ఈ మార్పు చేశాము.

పంచాయతీలను వేరు ఎందుకు చేశారనే సమస్య. 2 కోట్లు, 3 కోట్లు అన్నారు.. గ్రామాలలో పార్టీ వేరుతో తగాదాలు తీసుకురాకూడదు పంచాయతీలో 500 మంది వుండవచ్చు, 300 మంది వుండవచ్చు. 5, 6 మంది నిలబడుతారు. వ్యక్తిగతమైన ఆలోచనలు కావచ్చు గ్రామ పరిస్థితులను బట్టి కావచ్చు, జనతాపార్టివారు ముగ్గురు పోటీ చేయవచ్చు. కాంగ్రెసు వారు ముగ్గురు పోటీ చేయవచ్చు. గ్రామాలను ఆ స్థాయికి తీసుకుపోతే బాగుండదని, గ్రామ ప్రజలలో రాజకీయ వైషమ్యాలకు తావులేకుండా వుండాలని ఈ విధంగా పెట్టాము. పంచాయతీ సమితులకు సంబంధించి నేను ఇక్కడకు వచ్చేటపుడు ఆఫీసర్లతో మాట్లాడినాను. సమితి అధ్యక్షులు, సభ్యుల ఎన్నిక ఒకేసారి జరిగితే బాగుంటుందనే ఆలోచన వుంది. ప్రయత్నం చేస్తున్నాము. కో ఆపరేటివ్ ప్రెస్‌లు అన్నీ ఈ పనికి అప్పగించాలని సహకార శాఖామంత్రి అమరనాథ రెడ్డిగారికి చెప్పాను. సమితుల అధ్యక్షులు, సమితుల సభ్యులు రెండూ కలిపి ఎన్నికలు జరిగే విధంగాను, పంచాయతీల ఎన్నికలు, సర్పంచ్‌ల ఎన్నిక వేరుగా జరిపించే విధంగాను ఏర్పాటు చేయబడింది. ఓటు చేసే హక్కు 18 సంవత్సరాలు పెట్టాము. గౌరవ ప్రతిపక్ష నాయకులతో సంప్రదించాను. కొన్ని అంగీకరించాము. అంగీకరించినవాటి విషయములో సంతోషపడితే అంగీకారం లేని వాటిమీద వచ్చే కోపము తగ్గుతుంది. Give and take and compromise—Democracy is a matter which we have to be dealt with in that manner. కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు రాలేదని చాలసార్లు చెప్పారు. 3 సంవత్సరాలనాడు జాయింట్ సెలక్టు కమిటీ పరిశీలించి పూర్తి చేసినది కాని ఇప్పుడు మారిన పరిస్థితులలో యథాతథముగా పెడితే బాగుండదు. ఇప్పటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా మార్పులు చేయాలనే పరిశీలన చేయడములో కొంత ఆలస్యము అయింది దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. కాంకరెంట్ లిస్టులో విద్య వుంది. కేంద్రమునుంచి రాగానే ఇక్కడ ప్రవేశపెట్టడానికి మెంటల్ రిజర్వేషన్స్ ఏమీ లేవు. ఆలస్యము చేయవలసిన అవసరము మాకులేదు. పాత గవర్నమెంటే మంచిది అనడం సహజము. అది మానవ సహజము. హ్యూమన్ నేచరులో వున్న సహజ గుణము అది. ఆ ప్రభుత్వము బాగుంది. అప్పుడు డబ్బు చాల వుంది, అప్పటి డబ్బు 55 కోట్లు ఈ ప్రభుత్వం దివాలా తీయించినది అని భాధ్యతా రహితమైన స్టేటుమెంటు చేయడం చూస్తే కొంచెము బాధగా ఉంది మేము ఓవర్ డ్రాఫ్ట్ చేయలేదు. క్రిందటి సంవత్సరం ప్రణాళిక 449 కోట్లు. 2—30 p. m.
దానిలో 29 కోట్లు కమిటెడ్ ఎక్స్‌పెన్డిచర్ ది రియల్ ప్లాన్ ఉజ్ 420 కోర్స్, 420 అంటే బాగుండదు అని 421 అని అన్నాము. ఔట్ ఆఫ్ 55 క్రోర్స్ ఆఫ్ క్యామ్ బాలెన్స్ 40 క్రోర్స్ పర్ చేజన్ యాజ్ రిసోర్సెస్ ఆఫ్ ది స్టేట్. రిసోర్సెస్‌లో మైనర్ 40 వారు అప్పటికే చేశారు. మేము వచ్చిన తరువాత మైనన్ చేయలేదు. వున్నది వున్నట్లుగా వుంది. ఈవాడు కొత్తగా అంకెలు చెప్పడం సాధ్యం కావడం లేదు. నేషనల్ డెవలప్‌మెంట్

కాన్సిల్ మీటింగు 24.25 తేదీలలో వుంది. 2 వేల కోట్ల రూపాయలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఏ నిష్పత్తిలో, ఏ విధంగా పంచాలనే వివాదం వుంది. ప్లాను రిసోర్సెస్‌లో 421 కోట కన్నా ఎక్కువ తెస్తున్నాము. 15 కోట్లు అదనంగా తెచ్చి రిసోర్సెస్ పెంచాము. టాక్సెస్ లేకుండా అదనంగా తేవడానికి ప్రయత్నిస్తున్నాము. ఇందులో ఎడ్మినిస్ట్రేషన్‌లో లోపం లేదు. దివాళాకోరుతనం లేదు. ఎడ్మినిస్ట్రేషన్ ఎఫిషియంట్‌గా పని చేస్తున్నది. ఏదో పక్షపాతంతో చెపితే లాభం లేదు. మేము ఏదో కొంప ముంచామని కాదు. నాకు 30 సంవత్సరాల అనుభవం వుంది. ఫైనాన్స్ మినిష్టరుగా వున్నాను. ఎన్నో రకాలైన వ్యవహారాలు చూశాను. ఎక్కడ అడ్డగోలుగా ఖర్చు అయినా ఆపగల్గేది నేనే. అది నా మంత్రులకు కూడా తెలుసు. ముఖ్యమంత్రిగా నాకా ఉత్సాహం, ఆదుర్దా వుంది. అనేకమైన ఆలోచనలు కూడా వున్నాయి. ఈ కొత్త కార్యక్రమాల్లో పని చేయటానికి అధికారులు తయారవుతున్నారు. ఎడ్మినిస్ట్రేషన్ ఎఫిషియంట్‌గా పని చేస్తున్నదని చెప్పటానికి నాకు గర్వంగా వుంది. ఐ కంగ్రాట్యులేట్ దెమ్ అండ్ అవర్ రిసోర్సెస్ ఆర్ ఇన్ గుడ్ కండిషన్. ఇక, ఓల్డు ఏజ్ పెన్షన్స్ గురించి చెప్పారు. అప్పటి బడ్జెటులో వారు పెట్టింది 70 లక్షలు. ఇప్పుడు మేము ఇచ్చింది 151 లక్షలు, మేము 81 లక్షలు ఎడిషనల్‌గా రిలీజ్ చేశాము. ఇందులో మూడు నాలుగు నెలలు ఆలస్యం అయింది. అందుకు బాధ పడిన వారిని క్షమించవలసిందిగా కోరుతున్నాను. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో బడ్జెటు చూసుకోకుండా చేసిన పని వల్ల జరిగింది. మేము వచ్చిన తరువాత పెంచాము అధ్యక్షా, యిప్పుడు నేను యింకా చాలా విషయాలు చెప్పటానికి పూనుకోవటంలేదు. భోజనం చేసి తిరిగి కాన్సిల్‌లో సమాధానం ఇవ్వవలసి వుంది కనుక విషయాలను క్లుప్తంగా మనవిచేశాను. గౌరవ సభ్యులు ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—సమితి అధ్యక్షుల ఎన్నికతోపాటు కాన్సిల్ ఎన్నికలు కూడ జరపటానికి తాము సిద్ధంగా వున్నట్లు ముఖ్యమంత్రిగారు తెలిపారు. పంచాయితిరాజ్‌కు ప్రాథమికమైన, ప్రధానమైన పునాది గ్రామ పంచాయితీ. గ్రామ పంచాయితీ ఎన్నికలు ముందు జరిపితే రాజకీయాలు వస్తాయి, తరువాత జరిపితే రాజకీయాలు రావు అన్న ధోరణిలో వారు వున్నట్లు తెలుస్తున్నది. రాజకీయాలు లేకుండా ఎన్నికలు జరపడం బ్రతికివున్న వారికి ఎంతవరకూ సాధ్యమో నాకు తెలియదు. బండి ముందు పెట్టి వెనుక గుర్రాన్ని కట్టే పద్ధతి మానుకొని అన్నిటికీ ఒకేసారి ఎన్నికలు జరిపించటానికి పునరాలోచిస్తారా ?

శ్రీ ఘట్టం శ్రీరామమూర్తి:—ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ పట్టి పూర్తిగురించి ఇంతటితో చర్చ ముగిస్తే బాగుంటుందనే పద్ధతిలో చెప్పారు, చాల సంతోషం. దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని ఏ సోర్సెస్ నుండి ఎంత పనులు అయినది, ఏవిధముగా ఫసూలు అయినది, ఎటువంటి గ్రీవెన్సెస్

వచ్చాయి, ఎక్కడనుండి వచ్చాయి మొదలైనవాటిని ప్రకటించటానికి ముఖ్య మంత్రిగారు సిద్ధంగా వున్నారా ?

(శ్రీ పి. సుబ్బయ్య :—ఒకప్రక్క రైతాంగం నానా బాధలూ పడుతుంటే మరోప్రక్క వారిపై విచక్షణా రహితంగా జప్తులు జరుగుతున్నాయి, వారు ఉత్పత్తి చేసిన వస్తువులకు ధరలు లేక నానా అవస్థలూ పడుతున్నారు. ఇటువంటి సమయంలో ఏప్రిల్ వరకూ వసూళ్ళు వాయిదా వేస్తారా ?

(శ్రీ పి జనార్ధనరెడ్డి (కమలాపూర్) —ఇందిరా గాంధీని అరెస్టు చేసిన సందర్భములో రైల్వే ప్రాపర్టికి, పోస్టల్ ప్రాపర్టికి నష్టం జరిగిందన్నారు. ఆ వివరాలు తెలియజేస్తారా ? దానికి కారకులయిన వారందరిమీదా కేసులు పెట్టారా ?

(శ్రీ సిహెచ్ విరల్ రెడ్డి :—కౌన్సిల్ ఎన్నికల సందర్భంలో ఏరియాలను డివైడ్ చేసేటప్పుడు ఉద్యోగులు శాసన సభ్యులను సంప్రదించాలని ఆదేశాలిస్తారా?

(శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) —రైతుల నుండి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వంతోబాటు రాష్ట్ర ప్రభుత్వ సివిల్ సప్లయిస్ వారు, మార్కెటింగ్ ఫెడరేషనువారు, డి.పి ఎం.ఎస్. వారు కొనటానికి ముందుకు రావడంలేదు రైతులవద్ద వున్న ధాన్యాన్ని క్లియరాఫ్ చేయటానికి ప్రభుత్వం నిర్దిష్టమైన పథకం ద్వారా ముందుకు వస్తుందా ?

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —శాంతి భద్రతల గురించి ముఖ్యమంత్రి గారు చెప్పినదానిబట్టి వారి అవగాహన అట్లా వుండవచ్చు జగిత్యాల, సిరిసిల్లలకు సంబంధించి డిస్టర్బెన్సెస్‌కు సంబంధించి 1948 యాక్టును ఉపయోగించవలసిన అవసరం లేదు. హుజూరాబాద్, మెట్‌పల్లి తాలూకాలలోకూడా అటువంటి సంఘటనలు జరిగాయి. అలా యాక్టును ఎక్స్‌టెండ్ చేస్తే లాభం లేదు లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే పోలీసులద్వారా చర్య తీసుకోవచ్చు. ప్రత్యేకమైన చట్టాన్ని ప్రవేశపెట్టి ప్రత్యేక పరిస్థితిని సృష్టిస్తున్నారు. అది లా అండ్ ఆర్డర్‌కు తోడ్పడటం లేదుకాని దానిని వ్యతిరేకించేవారికి తోడ్పడుతున్నది.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—తాలూకాలను పునర్‌వ్యవస్థీకరిస్తామన్నారు. తరువాత తీసేశామని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 50 తాలూకాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పత్రికల్లో వచ్చింది దానిగురించి ఏమి చెబుతారు ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—నేను అక్కడకు వెళ్ళినప్పుడు చెప్పాను. అప్పుడున్న పరిస్థితులలో కోటర్మినస్ చేయాలనుకున్నాను అదే విషయం అనేక సార్లు సభలో బయటాకూడా చెప్పాను. దానిని ప్రయత్నించాముకూడా. కాని చిన్నచిన్న విషయాలపై కాంట్రవర్శి వస్తూ లాకిలమీద చాలామంది రావడం ఎందుకు అని ప్రస్తుతం ప్రభుత్వం దానిని ఆపేసింది. అది తప్ప మరేమీ లేదు.

జనరల్‌గా తాలూకాలు ఎక్కువ చేయడం సంతోషమే. కాని పంచాయితీ సమితులు తగ్గిపోకూడదనే ఫీలింగు వుండినది. అందుకని ఎందుకు చేయాలని ఆపుజేశాము. పంచాయితీ ఎన్నికలలో రాజకీయాలు తరువాత చేస్తే యీ పంచాయితి సమితులవారు తరువాత ఎన్నికలు పెట్టుకొని ఏ పంచాయితీ, ఏ మెంబరు, ఏ సర్పంచును ఎన్నిక చేయాలనే పార్టీ తగదాలు పడే ఆస్కారం వుంటుందని, మొదటే పంచాయితీ సమితి చేసిన తరువాత చేస్తే బాగుంటుందనే ఆలోచన యిదివరకే లచ్చన్నగారికి చెప్పడం జరిగింది. భేదాభిప్రాయంగానే అంగీకారానికి ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక ల్యాండు రిమిషను గురించి అడిగారు.

2-40 p. m. శ్రీ పి. సుబ్బయ్య :—రైతు వుత్పత్తి చేసిన పంటను సివిల్ సప్లయిస్ కార్పోరేషనుద్వారా కొనుగోలు జరగాలి. శిస్తులు జప్తులు లేకుండా చూడాలి. ఏప్రిల్ వరకు వాయిదా వేస్తున్నామని చెప్పారు.

డాక్టరు యం. చెన్నా రెడ్డి :—ఏప్రిల్ వరకు వాయిదా వేయలేదు. ఏప్రిల్ వరకు పొడిగించాము. ఇంగ్లీషు వర్షన్ చూడండి. It is mentioned as follows: "the list season should be suitable extended upto 13041976 పొడిగించాము. తెలుగు అనువాదములో తప్పు అయింది. ఎవరో చేశారని కాదు. నేను క్షమాపణ కోరుతున్నాను. ఇంగ్లీషుతోపాటు దీనిని చదివితే స్పష్టంగా వుంది. వెంటనే చేస్తే, ధాన్యం యింకా రాలేదు, బొగాకు రాలేదు, పంట రాలేదు. అన్నప్పుడు మీరు ఏప్రిల్ వరకు పొడిగించండి అని చెప్పాము. లెజిస్లేటర్సును కన్సల్ట్ చేయమని చెప్పాము.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, భీమవరంలో వారు చేసిన స్టేటుమెంటు అన్ని పత్రికలలో వచ్చింది. అప్పుడు హాజరైన వారి మంత్రులు కూడ వాయిదా వేసినట్లుగా చెప్పారు భీమవరం స్టేటుమెంటు మాత్రం వాయిదా వేసినట్లుగా వుంది.

డాక్టరు యం. చెన్నా రెడ్డి :—తెలుగు పదములో యింగ్లీషు పదములో తేడా వచ్చింది. ఏప్రిల్ వరకు చేయండి అని అంటే అంతవరకు వాయిదా అనే అర్థం యింటర్‌ప్రిట్ అయితే ఇంకా స్పష్టంగా చెప్పవలసి వుండెను. వేపరులో ఏమి వచ్చిందో చూడలేదు గాబట్టి కరక్టు చేయలేదు. గవర్నరుగారి అడ్రసులో ఈ విషయం క్లియరుగా వుంది. దానిని చూస్తే తెలుస్తుంది. ఇక ఖాట్టంగారు లెక్కలు కావాలన్నారు. ఏ ఏ సంస్థల వారు చేశారో వారుబాధ్యత గలవారు వారు లెక్కలు ఇచ్చుకుంటారు. వాకు ఏదైతే క్యామ్ యిచ్చారో ఛారిటబుల్ ట్రస్ట్ అని యిదివరకే పెట్టాము అందులోకి పోతుంది. మొత్తం అయిన తరువాత ఖాట్టంగారు అప్పుడప్పుడు కలుస్తారు, వారికి చూపిస్తాం, బ్రేక్‌కు కూడ చెబుతాం.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :—కౌన్సిల్ మెంబర్సు వుంటారు.....

మిస్టర్ స్పీకర్ :—పంచాయతీ సమితికి కౌన్సిల్ మెంబర్సు వుంటారుగదా. వారిలో రిజర్వేషను పెట్టేప్పుడు శాసన సభ్యులను కూడ కన్సల్టు చేసి పెడితే బాగుంటుంది; ఉద్యోగులు ఆర్బిట్రరీగా చేస్తున్నారు అని అంటున్నారు.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఎగ్జిగియబుల్ అధ్యక్షా, బేసిస్ రెండు చేశాము. ఒకటి పంచాయతి ఏరియాలో హరిజన పాపులేషను కాన్సెంట్రేషను రెండు రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గము అయితే దానిలో మాత్రము పంచాయతీ సమితికి పెట్టకూడదు. అనేక మంది హరిజన నాయకులు చెప్పారు—రెండు హరిజనులకే యిచ్చారనే ఫీలింగు వస్తుందని ఒక హరిజన ఎం. ఎల్. ఎ. వుంటాడు. నెక్స్ట్ హయ్యెస్ట్ చోట పెట్టం.

మిస్టరు స్పీకరు :—అది కాదు పంచాయతీలో కౌన్సిలర్సు వుంటారు గదా.

డాక్టరు యం చెన్నారెడ్డి :—నేను అట్లా అర్థం చేసుకున్నాను.

శ్రీ గొతు లచ్చన్న :—ఒక విషయం మరచి చేస్తాను. పంచాయతీ సమితులలో కొన్ని రిజర్వేషన్సు అప్పుడే జరిగిపోయాయని తెలుస్తున్నది. జరిగిన సందర్భములో కన్సల్టేషను జరుగ లేదు జరిగి వుంటే యిప్పుడు సభ్యులు అడుతున్నది కూడ సమితితో కౌన్సిల్ ఎన్నిక పెడుతామంటున్నారు, ప్రతి కౌన్సిల్ నియోజకవర్గము ఏర్పాటు చేసేప్పుడు సభ్యులతో సంప్రదిస్తారా, సంప్రదించే ఏర్పాటు చేస్తారా ? అని

డాక్టరు యం. చెన్నారెడ్డి :—చేస్తాం. రిజర్వు అనేది ఎక్కడా కాలేదు బహుళ: వారు మీరు అనుకుంటున్నారు డిస్ట్రిక్టు ఎం. ఎల్. ఎ.లను డిస్టిక్టు కలక్టరు కన్సల్టు చేయాలని చెబుతాం.

మిస్టరు స్పీకరు :—లచ్చన్నగారు, మీరు ఆమెండుమెంట్సును క్రైవ్ చేస్తున్నారా ?

శ్రీ గొతు లచ్చన్న :—కాను, వాటి మీద మాట్లాడాలి. అధ్యక్షా తమకు తెలిసిన విషయమే, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా అయిన వెంటనే మొట్టమొదట రైతాంగం గురించి యిచ్చిన ప్రకటనలో అయిదు ఎకరాల మెట్ట, రెండున్నర ఎకరాల మాగాణి వరకు శిస్తు రద్దు చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు వాదిస్తున్న దేమంటే నేను శాసన సభలో క్లారిఫై చేశాను, 5 ఎకరాల మెట్ట వారికి మెట్ట శిస్తు పోతున్నది, రెండున్నర ఎకరాల మాగాణి వారికి కూడ మెట్ట భాగం రద్దు చేస్తామని క్లారిఫై చేయలేదా అంటున్నారు. ఒకసారి తమరు ఆర్డినెన్సును చూడండి. దాని ద్వారా జిల్లా అధికారులకు అధికారం ఏమి యిచ్చారంటే రెండున్నర ఎకరాల మాగాణిలో 20 శాతం మెట్ట భాగం సరిపోతుంది అ 20 శాతం రద్దు చేయండి అని 5 ఎకరాల మెట్ట రెండున్నర ఎకరాల మాగాణి అని చెప్పడం లేదు. వారు యీ క్వేషను తెచ్చారు. 5 ఎకరాల మెట్ట వున్నవారి ఆర్థిక స్తోమత రెండున్నర ఎకరాల మాగాణి వున్నవారి ఆర్థిక స్తోమత ఒకే మాదిరిగా వుంటుందనే యీ క్వేషను ప్రిన్సిపుల్ తీసుకొని వచ్చి

పత్రికలో ప్రకటన చేసి 5 ఎకరాల మెట్ట వారికి రెండున్నర ఎకరాల మాగాణి వారికి శిస్తు రద్దు చేస్తున్నామన్నారు. ఇప్పుడు కొత్త వాదన తెచ్చి ట్విస్ట్ చేశారు. ఇందులో జస్టిఫికేషను లేదు. చెన్నారెడ్డిగారికి రెండున్నర ఎకరాల మాగాణి వుంటుంది, పొరపాటునో ప్రమాదవశాత్తునో లచ్చన్న గారికి 5 ఎకరాల మెట్ట వుండవచ్చు. 5 ఎకరాల మెట్ట వున్న పైతు అదృష్టవంతుడు చెన్నారెడ్డి గారి రాజ్యంలో. చెన్నారెడ్డిగారికి రెండున్నర ఎకరాల మాగాణి వుండి రెండున్నర ఎకరాల మెట్ట వుంటే, మెట్ట శిస్తు రద్దుకు అర్హుడు అవుతారు ఈక్వేషను ఏ విధంగా వస్తుంది. ఇందులో అసహజం వుందా లేదా ?

ఇక శిస్తు వసూళ్లకు సంబంధించి యుక్తిగా సమాధానం చెబుతున్నారు. భీమవరంలో వారు చేసింది తెలుగు ఉపన్యాసం. తెలుగులో చెప్పింది యింగ్లీషులో వేస్తే తప్పుగా వేశారు అనుకోవచ్చు, తెలుగులో చెప్పారు. తమకు జ్ఞాపకం వుండవచ్చు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల పర్యటన చేసేప్పుడు, స్పీకరుగారు చెప్పారు గాబట్టి ఏప్రిల్ వరకు వాయిదా వేయబడింది అని చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది. పత్రికలలో వాయిదా, వాయిదా అని స్పష్టంగా వస్తూ వుంటే అది కరక్టు చేయకుండా ప్రజలు ఎలా అనుకుంటే మాకేమిటి, మా యిష్టం వచ్చినట్లు వసూలు చేస్తాం అని యీ రోజు వరకు జబర్దస్తీగా జప్తులు చేస్తున్నారు. వాయిదా వేశాం, పొడిగించాము అన్నప్పుడు ఫలానా తేదీలోగా చెల్లించడానికి అవకాశం యిచ్చారా ? పాడి పశువులను, తలుపులు, చెంబులు, కంచాలు జబర్దస్తీగా జప్తు చేస్తున్నారు. రెవిన్యూ మినిస్టరుగారు వైర్‌లెస్ మేసేజ్ ఎప్పుడు యిచ్చారంటే జ్ఞాపకం లేదు అన్నారు. ఇవాళ 12వ తేదిన యిచ్చా మంటున్నారు 12వ తేది యిచ్చిన వైర్‌లెస్ మెసేజ్ 13వ తేదిన జ్ఞాపకం లేని రెవిన్యూ మినిస్టరు గారికి యివి అన్ని ఎక్కడ జ్ఞాపకం వుంటాయి.

మిస్టరు స్పీకరు :—సైము అయిపోతున్నది.

(శ్రీ) గౌతు లచ్చన్న :—సైము అయిపోతున్నదంటే మా పాపమో కాలం పోడించండి. ఇది చాలా సీరియస్ మేటర్, ఈ అమెండుమెంటును ప్రెస్ చేస్తున్నాను

డాక్టరు ఎమ్ చెన్నారెడ్డి —5 ఎకరాలు డ్రయి లాండు ఉన్నతనికి మేము పూర్తిగా ఇచ్చి 2 1/2 ఎకరాల వెట్ లాండు ఉన్నవారికి ఇంత ఇవ్వడంలో అతనికి తక్కువ లాభం దొరుకుతుందని లచ్చన్నగారి బాధ. అది లేదండి, అతనికి ఇరిగేషను అడ్వాంటేజి కూడా దొరుకుతుంది. ఈ ఇద్దరిని మనం కంపేర్ చేసినప్పుడు ఈ 5 ఎకరాల డ్రయి లాండుకున్నా 2 /12 ఎకరాల వెట్ లాండుకు గవర్నమెంటు ఇచ్చినటువంటి ఇరిగేషను అడ్వాన్టేజి ఏదైతే దొరుకుతుందో—అది కంపారిటీవ్‌లీ కొంతవరకే పర్సంటిని మేము ఇచ్చాము అది మేము క్లియర్‌గా ఆలోచనచేసి చెప్పాము నేను ట్విస్టు ఏమీ చేయలేదు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అయితే డిలిబరేటుగా చేసారన్న మాట.

Mr Speaker:—Now I am Putting the amendments to vote.

The question is·

"Add the follwing at the end--

"But regreat for violation of the Chief Minister's open statement assuring the abolation of Land Revenue to be collected from small 11-50 a.m farmers haivng 2 acres wet land and also for having collection drive by all coercive methods from the month of November, 1978 against the assurance"

Sri Gowthu Laychanna:—pressed for division and the House divided thus.

Ayes: 34

Noes 93

Neutrals Nil

The Amendment was negatived

Mr Speaker .—The question is

"శాంతి భద్రతలు మృగ్యమై, అంచగొండితనం విశృంఖల విహారం చేస్తూ, నిరుద్యోగ రాహుసి విలయ తాండవం చేయగా, ధరవరలు లేక, బ్రతుకుతెరువుకాక రైతాంగం, నిరుపేద ప్రజానీకం తల్లడిల్లు తరుణంలో ఈ సభవారు తీవ్ర అసంతృప్తిని, ఆందోళనను ప్రకటిస్తున్నారు"

Sri Bharattam Sreerama Murthy pressed for division and the House divided thus

Ayes . 34

Noes 93

Neutrals : Nil

The Amendment was negatived.

Mr Speaker.—The question is·

Add the following at the end

"But to regret to note that the address is silent on the following burning problems of the people and the tate·

(1) Distress sales of Paddy and non availability of remunerative prices for agricultural production,

(2) Coercive collections of all taxes, assessments loans and arrears at a time by resorting to illegal attachment of all articles and properties;

(3) Complete failure in the implement Land Ceiling Act.

(4) Not providiug House sites and finances to construction of house for homeless poor in general and Harijans, Girijans in particular·

(5) Failure in the assignment of Government lands and eviction of rich and landlords there from; and failu e in implementation of the minimum wages Act.

(6) Rapid deterioration of law and order situation

(7) Failure in solving the unemployment; and the problems of workcharged, contingency and N.M R· Workers and non adoption of proper wage scales to N G.O's and Teachers.

(8) Postponement of pay commission report.

(9) Failure in making the primary education universal.

(10) Undue facilities to the private Bus owners

(11) Failure in the field of irrigation

(12) Rapid expansion of corruption from top to bottom.

(13) Handing over the Barite ans Lime Stone Mines to Private Contractors

(14) Portection of T U Rights and payment of need based minimum wages bonus and D.A to compensate the price increase.

(15) Holding of separate elections to Samithi President, Municipal Chairman and not holding the elections to Gram Panchayats and Municipalities etc , simultaneously and also refusing party tickets o Gram Panchayats

(16) Not holding elections to Co-operatives; and

(17) The Celbrations of Sashtipurthi and Thulabharms."

Sri M. Omkar pressed for divisisn and the House divided thus:

Ayes 34

Noes: 93

Neutrals Nil

The Amendment was negatived.

Mr. Speaker:—The question is·

"Add the following at the end--

Mr. Speaker —The question is :

"Add the following at the end—

"Regrets to note that the address did not mention the wholesale misuse of official machinery for the Chief Minister's, Shastipurthi Celebrations."

Add the following at the end—

"Regrets to note that the address did not mention about extending Nagarjuna Sagar Right Canal upto Udayagiri in Nellore as per the Khosla Committee Report".

Add the following at the end:—

"Rgrets to note that the address did not mention about the Integrated Somasila Project in Nellore District"

Add the following at the end

"Regrets to note that the address failed to mention the break of Law and Order in the State '.

Add the following at the end

"Regrets to note that the address failed to mention about giving representation to students in various varsity bodies by conducting elections to the University bodies in the State".

Add the following at the end:

"Regrets to not that the address did not mention about the introduction of Comprehensive Education Bill.

Add the following at the end:

"Regrets to note that no meation is made about the exemption of Land Revenue upto 5 acres of wet land and 10 acres of dry land.

Sri M. Venkaiah Naidu pressed for division and the House divided thus

Ayes 33, Noes· 93, Neutrals Nil

The Amendments were negatived.

Mr. Speaker;—The question is

"Add the following at the end—

(1) Nothing has been mentioned about the preventive steps for control of floods and drought etc ,

(2) No mention is made about sick units in small scale and medium scale set up started by the young enterprenuers.

(3) No mention is made about the civil rights and early removal of untouchability to protect the atrocity commited on Harijans.

The Amendment was negatived.

(Pause)

Mr· Speaker —I am now putting the motion to vote.

The question is:

"That the Menmbers of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature on 7th February, 1979.

The opposition Members demanded for division and the House divided thus,

Ayes: 94; Noes: 33, Neutrals: Nil.

The motion was adopted.

Mr. Speaker;—The House now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House, then adjourned to meet again at 8-30 a m. on Thursday the 15th February, 1979.)